అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 26-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 265 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

ఆధార్‌పై ఆధారపడడం అవసరమా?

- సమస్యలు ఎదురవుతున్నాయి
- సేవల నిరాకరణ జరుగుతోంది
- లోపాలను ఎత్తిచూపిన మూడీస్



న్యూఢిల్లీ : ఇప్పుడు దేశంలో ఏ సంస్థలో చూసినా బయోమెట్రిక్ సాంకేతికత ఆధారంగానే హాజరు నమోదు చేస్తున్నారు. అటెండెన్స్ రిజిస్టర్లకు ఎప్పుడో కాలం చెల్లిపోయింది. అది విద్యా సంస్థ అయినా, ప్రభుత్వ-ప్రైవేటు కార్యాలయమైనా, ప్రభుత్వ పథకమైనా... అన్నింటిలోనూ హాజరు నమోదుకు వేలిముద్రలు లేదా కనుపాప గుర్తింపే ఆధారం అవుతోంది. అయితే ఈ పద్ధతిపై ...13లో

ప్రపంచ రికార్డు బద్దలు కొట్టి.. పసిడి పట్టారు



- షూటింగ్‌లో భారత్‌కు తొలి స్వర్ణం
- మహిళల క్రికెట్ జట్టూ బంగారం

ఆసియా క్రీడల్లో టీమ్ ఇండియా దుమ్మురేపుతోంది. తొలి రోజు ఐదు పతకాలు సాధించిన భారత్.. రెండో రోజు సిక్సర్ కొట్టింది. షూటింగ్‌లో ప్రపంచ రికార్డు బద్దలు కొట్టి మరీ మెన్స్ జట్టు పసిడి పతకం పట్టగా.. అమ్మాయిలు క్రికెట్‌లో చారిత్రక బంగారు పతకం అందించారు. షూటింగ్, రోయింగ్‌లో మరో నాలుగు కాంస్య పతాలు సొంతమయ్యాయి. రెండు పసిడి, మూడు రజత, ఆరు కాంస్య పతకాలు సహా 11 మెడల్స్‌తో భారత్ పతకాల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతుంది. వివరాలు ఆటలులో..



అధికారంలోకి వస్తే కులగణన

అప్పుడే అందరికీ భాగస్వామ్యం : రాహుల్

- మేము బటన్ నొక్కితే పేదలకు ప్రయోజనం, బీజేపీ నొక్కితే అదానీకి లాభమని వ్యాఖ్య



బిలాస్‌పూర్ : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఓబీసీలు, దళితులు, గిరిజనులు, మహిళల భాగస్వా మ్యాన్ని ఇది మరింత పెంచుతుం దని ఆయన చెప్పారు. ఛత్తీస్‌ఘర్ లోని బిలాస్‌పూర్ జిల్లా పర్సాడా గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆవాస్ న్యాయ్ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ రిమోట్ నొక్కితే పేదలు ప్రయోజనం పొందుతారని అన్నారు. అదే పని బీజేపీ చేస్తే అదానీకి ఓడరేవులు, విమానాశ్రయాలు, రైల్వే కాంట్రాక్టులు దక్కుతాయని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేసిందని, అది దేశంలోని ప్రతి కులంలో ఎంత జనాభా ఉన్నదో నమోదు చేసిందని తెలిపారు. ఆ నివేదిక మోడీ వద్ద ఉన్నప్పటికీ దానిని బయటపెట్టడం ఆయనకు ఇష్టం లేదని విమర్శించారు.

'ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మహిళలకు భాగస్వామ్యం కల్పించాలంటే కులగణన జరపాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు ఆ పని మోడీ చేయకపోతే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చేసే మొట్టమొదటి పని అదే' అని రాహుల్ చెప్పారు. ప్రభుత్వాన్ని ఎంపీలు, ఎమ్మెల్యేలు కాకుండా కార్యదర్శులు, క్యాబినెట్ కార్యదర్శులే నడుపుతున్నారని ఆయన వ్యంగ్యోక్తులు విసిరారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ మంత్రిత్వ శాఖలలో 90 మంది కార్యదర్శులు పని చేస్తుంటే వారిలో కేవలం ముగ్గురు మాత్రమే ఓబీసీలని గుర్తు చేశారు. ఈ ముగ్గురు వ్యక్తులు దేశ బడ్జెట్‌లో కేవలం ఐదు శాతాన్ని మాత్రమే నియంత్రిస్తున్నారని అంటూ దేశ జనాభాలో ఓబీల సంఖ్య ఐదు శాతమేనా అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రశ్నలన్నింటికీ కులగణనే సమాధానం చెబుతుందని అన్నారు. అయితే ఈ ప్రక్రియ చేపట్టడానికి మోడీ భయపడుతున్నారని చెప్పారు.

తాను ఈ రోజు రిమోట్ నొక్కి ఛత్తీస్‌ఘర్ ప్రజల చేతుల్లోకి వేలాది కోట్ల రూపాయలు చేర్చానని రాహుల్ చెప్పుకొచ్చారు. 'మేము ప్రజల సమక్షంలో రిమోట్ నొక్కాము. అదే పని బీజేపీ రహస్యంగా చేసింది. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి ముంబయి విమానాశ్రయం, రైల్వే కాంట్రాక్టులు కట్టబెట్టింది' అని విమర్శించారు. అదానీతో మోడీ సంబంధాన్ని ప్రశ్నించినందుకే తన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేశారని రాహుల్ ఆరోపించారు.

రైల్లో రాహుల్

బిలాస్‌పూర్ నుంచి రాయ్‌పూర్‌కు

- స్లీపర్ కోచ్‌లో ప్రయాణీకులతో మాటామంతి

వివరాలు 5లో..

పొలిటికల్ గ్యాప్!

కమలం, గులాబీ ఒక్కటి కాదని చెప్పే యత్నం

- 'నామినేటెడ్' ఎమ్మెల్సీల పేర్ల సిఫారసును తిరస్కరించిన గవర్నర్ తమిళి సై
- భగ్గుమన్న మంత్రులు
- దాసోజు శ్రవణ్, కుర్ర సత్యానారాయణకు నిరాశ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'నువ్వు కొట్టినట్టు చెయ్.. నేను ఏడ్చినట్టు నటిస్తా...' అనే సూత్రాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌లు పక్కాగా పాటిస్తున్నాయా..? అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. కొద్ది రోజుల కిందటి నుంచి ఆ రెండు పార్టీల మధ్య కొనసాగుతున్న దోస్తీ, తాజాగా గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ తీసుకున్న నిర్ణయం... బీజేపీ, బీఆర్ఎస్ సంయుక్త రాజకీయ వ్యూహాలకు ప్రతిబింబాలుగా నిలుస్తున్నాయి. ఎమ్మెల్సీ పదవుల కోసం నామినేటెడ్ కోటాలో రాష్ట్ర మంత్రివర్గం సిఫారసు చేసిన దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను తిరస్కరిస్తున్నట్టు గవర్నర్ సోమవారం ప్రకటించారు. వారిద్దరికీ తగిన అర్హతల్లేవని ఆమె పేర్కొన్నారు. ఆర్టికల్ 171 (5) ప్రకారం వారి అర్హతలు సరిపోవని ఆమె స్పష్టం చేశారు.

గవర్నర్ నిర్ణయం దరిమిలా ఇటు తమిళిసై, అటు సీఎం కేసీఆర్ వ్యవహారశైలిపై చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య గ్యాప్ కొనసాగుతూ వచ్చింది. గతేడాది సంభవించిన వరదల సందర్భంగా గవర్నర్... వివిధ జిల్లాల్లో పర్యటించటం, ఆమెకు హెలికాఫ్టర్ ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించటం, ఆ తర్వాత రాజ్‌భవన్‌లో ఆమె మహిళా దర్బార్, ప్రజా దర్బార్ అంటూ హడావుడి చేయటం, గిరిజనుల సాధికారిత కోసం ఆదివాసీ ప్రాంతాల్లో రకరకాల కార్యక్రమాలు నిర్వహించటమనేది ప్రభుత్వానికి నచ్చలేదు. గత బడ్జెట్ సమావేశాలకు సీఎం కేసీఆర్... తమిళిసైని ఆహ్వానించలేదు. దీంతో తెలంగాణ చరిత్రలో తొలిసారిగా గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా వాతావరణం కనబడింది. అయితే కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. మంత్రిగా పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకార సమయంలో సీఎం కేసీఆర్... తన మంత్రివర్గ సహచరలందరితో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లారు. అక్కడ గవర్నర్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇది జరిగిన కొద్ది రోజులకే నూతన సచివాలయంలోని గుడి, మసీదు, చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించింది. సకల మర్యాదలు, సన్మానాలు చేసి గౌరవించి పంపింది.

ఈ పరిణామాలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టేందుకు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయనీ, అందులో భాగంగా రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య గ్యాప్ తగ్గిందనే సంకేతాలు జనంలోకి వెళ్లాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ ఊపు పెరగటం, విజయభేరి సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనంటూ ఘాటుగా విమర్శించటం కమలం, గులాబీ పార్టీలను ఇరకాటంలో పెట్టాయి. ఇది మైనారిటీల్లో తీవ్ర ...13లో

ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారమే : గవర్నర్ తమిళి సై

దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవులకు తిరస్కరిస్తూ గవర్నర్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'తగిన అర్హతలు లేకుండా వారిని నామినేట్ చేయడం తగదు. అర్హతలు ఉన్న ఎంతో మంది ప్రముఖులు రాష్ట్రంలో ఉన్నారు. అర్హులను పరిగణనలోకి తీసుకోకుండా రాజకీయాలతో సంబంధం ఉన్న వారి పేర్లు సిఫార్సు చేయడం సరైంది కాదు. ఎమ్మెల్సీలుగా ఎవరిని నామినేట్ చేయకూడదో ప్రజా ప్రాతినిధ్య చట్టంలో స్పష్టంగా ఉంది. మంత్రివర్గ సిఫార్సులో అన్ని అంశాలను జత చేయలేదు...' అని గవర్నర్ పేర్కొన్నారు. రాజకీయాలతో సంబంధం ఉన్న వారి పేర్లను తిరస్కరించాలని ఈ సందర్భం గా సీఎంకు సూచించినట్టు తెలిపారు.

ఇదేం పద్ధతి..?

మంత్రులు హరీశ్‌రావు, ఇంద్రకరణ్, ప్రశాంత్‌రెడ్డి

దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణ పేర్లను గవర్నర్ తిరస్కరించటంపై పలువురు మంత్రులు, బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గవర్నర్ గారూ.. ఇదేం పద్ధతి...' అంటూ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. శ్రావణ్, ...13లో

గ్రూప్-1 తీర్పును రద్దు చేయండి

డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేసిన టీఎస్‌పీఎస్సీ

- నేడు హైకోర్టులో విచారణ
- అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి వెలువరించిన తీర్పును రద్దు చేయాలని కోరుతూ టీఎస్‌పీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ పిటిషన్‌ను సోమవారం దాఖలు చేసింది. ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ ఈనెల 23న సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరింది. మంగళవారం విచారణ చేపడతామని ధర్మాసనం ప్రకటించింది. మంగళవారం జరిగే విచారణకు ఇరుపక్షాలు వాదనలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించింది. అత్యవసర విచారణ చేపట్టాలని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ ఈనెల 23న హైకోర్టు ...13లో



వివస్త్రను చేసి... మూత్రం పోసి...

- అదనపు వడ్డీ కోసం దళిత మహిళపై దాడి
- బీహార్‌లో దారుణ ఘటన

వివరాలు 13లో..

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- మరింత ఉత్సాహంగా పని చేస్తాం
- పదేండ్ల వైద్యారోగ్య ప్రగతి నివేదిక విడుదల చేసిన మంత్రి హరీశ్

వివరాలు 13లో..

అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలపై

చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

- గద్దె దింపేందుకు సిద్ధం కావాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ప్రారంభమైన ఆశాల సమ్మె
- కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షలు

వివరాలు 3లో..

ఎన్డీయేకు అన్నాడీఎంకే గుడ్‌బై



చెన్నై : బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) నుంచి వైదొలుగుతున్నట్టు ఏఐఏడీఎంకే సోమవారం ప్రకటించింది. అలాగే బీజేపీతో బంధాన్ని తెంచుకుంటున్నట్టు కూడా ప్రకటించింది. చెన్నైలో జరిగిన పార్టీ జిల్లా కార్యదర్శులు, ప్రధాన కార్యాలయ కార్యదర్శులు, ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశం ముగింపులో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి ఇకె పళినిస్వామి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ముగింపు తరువాత పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెపి మునుసామి విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది కాలం నుంచి బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఉద్దేశపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా అన్నాదురై, జయలలిత, పార్టీ విధానాలపై విమర్శలకు దిగుతుందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు తమ పార్టీ సంకీర్ణాన్ని ఏర్పాటు చేస్తుందని మునుసామి ప్రకటించారు.



కదం తొక్కిన కష్టజీవులు

- ఉపాధి, భూమి, ఇల్లు, ఆహార భద్రత కోసం డిమాండ్
- కార్పొరేట్, మతోన్మాద ఆటవిక విధానాలను ఓడించాలి : ఐఏడబ్ల్యూయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ రాఘవన్, బి. వెంకట్

వివరాలు 13లో...

నా టిక్కెట్ రద్దుచేసే

ధైర్యముందా..?

- వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా: డబ్ల్యూఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్
- బీజేపీ ఎంపీ ప్రకటనపై డీసీడబ్ల్యూ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ ఆగ్రహం



న్యూఢిల్లీ : లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ చీఫ్ బ్రిజ్ భూషన్ సింగ్ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి తీరుతానని అన్నారు. యూపీలోని బారబంకిలో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ మాట్లాడుతూ.. 'నా టిక్కెట్‌ను ఎవరు రద్దు చేస్తారు? మీరు చేస్తారా? చేస్తారా?... మీకు ధైర్యముంటే... ...13లో

సీట్లే కాదు... పవరూ కావాలి

మహిళా సాధికారతకు అదే రాచబాట

- కోటలు దాటిన మాటలు...గడప దాటని చేతలు
- ఇప్పుడైనా మహిళల కల సాకారమయ్యేనా?

గత వారం రాజ్యాంగంలో 128వ సవరణను కేవలం 24 గంటల కంటే తక్కువ వ్యవధిలోనే ఆమోదించి పార్లమెంట్ చరిత్ర సృష్టించింది. అదే మహిళా రిజర్వేషన్ బిల్లు. గత నాలుగు దశాబ్దాలుగా దేశంలోని రాజకీయ నాయకులందరూ చట్టసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇస్తూనే ఉన్నారు. సంఖ్యాపరంగా చూస్తే ఇది మహిళలకు బలం చేకూర్చే విషయమే. అయితే మహిళల బలం కేవలం సంఖ్య పైనే ఆధారపడి ఉంటుందా అనేదే ఇక్కడ ప్రశ్న

న్యూఢిల్లీ : ప్రస్తుతం పరిపాలనలో మహిళల భాగస్వామ్యం చాలా తక్కువగా ఉంది. రాజకీయాల నుండి కార్పొరేట్ స్థాయి వరకూ మహిళల భాగస్వామ్యం పురుషులతో పోలిస్తే తక్కువేనని చెప్పాలి. 2021లో మహిళలలో అక్షరాస్యత రేటు 91.95% ఉంది. అయినప్పటికీ వివిధ రంగాలలో వారి భాగస్వామ్యం చాలా స్వల్పంగానే ఉంటోంది. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన న్యాయ వ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలలో పురుషుల ఆధిపత్యమే ఎక్కువగా కన్పిస్తోంది. మహిళలకు తాము కోరుకున్న రంగాలలో ప్రవేశం లభించడం లేదు. 1947లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ఇదే పరిస్థితి. ఇప్పటి వరకూ దేశాన్ని పరిపాలించిన 14 మంది ప్రధానులు మహిళా సాధికారతపై ఉపన్యాసాలు ఇచ్చిన వారే. అయితే వీరిలో ఏ ఒక్కరూ తమ మహిళా సహచర సభ్యులకు ముఖ్యమైన రాజకీయ, పాలనా సంబంధమైన బాధ్యతలు అప్పగించలేదు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సైతం తన క్యాబినెట్‌లో మహిళలకు సముచిత స్థానం కల్పించలేదు. వాజ్‌పేయి మంత్రిమండలిలో 34 మంది సభ్యులుండగా వారిలో మహిళలు ఇద్దరంటే ఇద్దరే. స్వాతంత్ర్యానంతరం కొలువుదీరిన మంత్రివర్గాలలో మహిళల సంఖ్య ఎన్నడూ 20శాతం దాటలేదు.

కీలక పదవుల్లో మొండిచేయి

ఇక రాష్ట్రాల విషయానికి వస్తే 1947 తర్వాత వివిధ రాష్ట్రాలలో 350 మంది పురుష ముఖ్యమంత్రులు పనిచేయగా, కేవలం 14 మంది మహిళలు ...13లో



ఇప్పుడు ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశపెట్టింది. అయితే చట్టసభలలో మహిళల సంఖ్యను పెంచినంత మాత్రాన వారికి అధికారాలు లభించవు. ఇప్పటికీ రాజకీయాలలో పురుషుల పెత్తనమే కొనసాగుతోంది. మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్నప్పటికీ వారి భర్తలో, ఇతర కుటుంబ సభ్యులో ఆధిపత్యం చెలాయిస్తున్నారు. కాబట్టి కేవలం మహిళల ప్రాతినిధ్యం పెంచి చేతులు దులుపుకుంటే సరిపోదు. మహిళా సాధికారత స్ఫూర్తిని కొనసాగిస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయి. విధాన నిర్ణయాలలో మహిళలకు పురుషుల నుంచి సంస్థాగతమైన, నిర్మాణపరమైన అధికారాలు బదిలీ కావాలి. అప్పుడే మహిళా సాధికారతకు సార్థకత చేకూరుతుంది.

హైదరాబాద్ అభివృద్ధితో రాష్ట్రాభివృద్ధి

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్

- మూసీ నదిపై వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.545 కోట్లతో పలు చోట్ల 15 వంతెనలు



నవతెలంగాణ- నాగోల్/అంబర్‌పేట్/ ఉప్పల్

అత్యధిక ఆదాయ వనరులున్న హైదరాబాద్ మహా నగరాన్ని అభివృద్ధి పరుచుకుంటే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని మూసీ నదిపై వివిధ ప్రాంతాల్లో వంతెనల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో రూ.52 కోట్ల అంచనాతో నిర్మించనున్న ముసారాంబాగ్ బ్రిడ్జిని మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, బలాల శంకుస్థాపన చేశారు. నాగోల్‌లో ఫతుల్లా గూడ- పీర్జాదిగూడ మధ్య మూసీ నదిపై నాలుగు లేన్ల హైలెవల్ వంతెన నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. హెచ్ఎండీఏ లేఅవుట్ ఉప్పల్ భగాయత్ వద్ద మూసీ నదిపై వంతెన నిర్మాణానికి నగర మేయర్ విజయలక్ష్మి, హెచ్ఎండీఏ అధికారులు, బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.545 కోట్లతో మూసీ నదిపై నగరంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 15 వంతెనలను నిర్మిస్తుందన్నారు. వీటిలో ఫతుల్లగూడ నుంచి పీర్జాదిగూడ వరకు రూ.52 కోట్లతో నూతన వంతెన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసుకున్నామన్నారు. ఈ వంతెనలు డిజైన్ అంశాలలో ఒకదానికొకటి భిన్నంగా ఉంటాయని తెలిపారు. నగరంలోని దుర్గం చెరువు తర్వాత సినిమా షూటింగ్‌లకు ఈ వంతెనలు అత్యంత ఇష్టమైన ఎంపికగా నిలుస్తాయన్నారు. హైదరాబాద్‌లో ఒక అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించాలని.. శాశ్వతంగా, దీర్ఘకాలికంగా ఉండేలా బ్రిడ్జీల నిర్మాణం చేపడుతామన్నారు. దుర్గం చెరువు వద్ద 7 ఎంఎల్‌డీ కెపాసిటీ ఎస్టీపీని నిర్మించామని తెలిపారు. ఎస్టీపీలు పూర్తయితే మూసీలోకి పూర్తి స్థాయి శుద్ధి చేసిన నీటిని వదిలే పరిస్థితి ఉంటుందన్నారు.

మంచిరేవుల నుంచి ఘట్‌కేసర్ వరకు మూసీ నదిని అద్భుతంగా సుందరీకరించాలన్న సీఎం కలను నెరవేరుస్తామని తెలిపారు. 160 కిలోమీటర్ల ఓఆర్ఆర్ చుట్టూ తిరగకుండా మధ్యలో మూసీ నది మీదుగా వెళ్లే విధంగా బ్రిడ్జీలు నిర్మిస్తామన్నారు. రూ.5 వేల కోట్లతో రెండో విడత ఎస్ఎన్‌డీపీ తొందరలోనే చేపడుతామని చెప్పారు. జీవో 118లోని చిన్న చిన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తొమ్మిదేండ్లలో ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను పూర్తి చేసిందని చెప్పారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న నాయకులకు, ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, డిప్యూటీ మేయర్ మోత శ్రీలత రెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం, దయానంద్ గుప్తా, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

- 27లోపు కాంగ్రెస్‌లో చేరుతా :ఎమ్మెల్యే మైనంపల్లి

నవతెలంగాణ-మల్కాజిగిరి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం హరించబడుతోందని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఈ నెల 27లోపు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. తనకు, తన కుమారుడికి కూడా అవకాశం ఇస్తారని భావిస్తున్నానన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దూలపల్లిలోని మైనంపల్లి నివాసంలో అల్పాహార విందులో ఆయనతో కాంగ్రెస్ నేతలు మాజి డిప్యూటీ సీఎం దామోదర రాజనరసింహ, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ.. తనకు పదవులు ముఖ్యం కాదని, కార్యకర్తల కోసం ప్రాణం ఇచ్చేందుకు సైతం వెనుకాడనన్నారు. అయితే తమ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్ని అవాంతరాలు సృష్టించినా 27లోపు కాంగ్రెస్‌లో చేరతానని, మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్ సీట్లు ఆశిస్తున్నట్టు తెలిపారు. నమ్ముకున్న నియోజకవర్గ ప్రజల కోసం కష్టపడతానని చెప్పారు. మేడ్చల్ ఎమ్మెల్యే సీటు నక్క ప్రభాకర్ గౌడ్‌కు ఇవ్వాలని, ఆయన తన తమ్ముడితో సమానం అన్నారు. అనంతరం అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం అని, మళ్ళీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. సీనియర్ నాయకులు హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నామన్నారు. దామోదర రాజనరసింహ మాట్లాడుతూ.. అందరం కలిసికట్టుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే డిల్లీ పెద్దలను కలిసి కాంగ్రెస్ అధినేత్రి సమక్షంలో చేరికలు ఉంటాయని తెలిపారు. ఎవరికి సీట్లు ఎక్కడ ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుందని, వారు చెప్పిన మార్గంలోనే ముందుకు సాగుతామని అన్నారు.

గవర్నర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీలు ఫిరాయించిన వారు, కేసీఆర్ కుటుంబానికి మాత్రమే సేవ చేసే వారిని తన కోటాలో ఎమ్మెల్సీలు గా నియమించకుండా అభ్యర్థిత్వాన్ని తిరస్కరించిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి చెప్పా రు. ఈ విషయంలో గవర్నర్‌కు అభి నందనలు, ధన్యవాదాలు తెలిపారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో ఆయన మీడియా సమావే శంలో మాట్లాడారు. గవర్నర్, రాష్ట్రపతి కోటాలు మేధావులకు, విద్యావంతులకు, కవులకు, కళాకారులకు, సామాజిక కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన నామినేటెడ్ పదవులు అని చెప్పారు.

గతంలో కూడా క్రిమినల్ కేసులున్న వ్యక్తులను ఎమ్మెల్సీలుగా నియమించాలని సీఎం కేసీఆర్ గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపితే తిరస్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా, బీజేపీతో సంబంధం లేని వ్యక్తి అయిన సినీ కథా రచయిత విజయేంద్ర ప్రసాద్‌ను, పీటీ ఉష లాంటి అంతర్జాతీయ క్రీడాకారిణిని రాజ్యసభ సభ్యులుగా ప్రధాని మోడీ ప్రతిపాదిస్తే రాష్ట్రపతి ఆమోదం తెలిపారని చెప్పారు. కేసీఆర్ చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే గవర్నర్ నచ్చరా? అని ప్రశ్నించారు. గవర్నర్ స్వతంత్రంగా వ్యవహరిస్తారనీ, ఏ పార్టీతో ఆ పదవికి సంబంధం ఉండదని తెలిపారు.

30లోపు విలీనంపై నిర్ణయం

- వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 30లోపు వైఎస్ఆర్‌టీపీ కాంగ్రెస్‌లో విలీనంపై తగు నిర్ణయం తీసుకుంటామని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ విలీనం, ఎన్నికల వ్యూహంపై ఈ సమావేశంలో ప్రధానమైన చర్చ జరిగినట్టు తెలిపారు.

విలీనంపై కాంగ్రెస్ నుంచి స్పష్టత రాకుంటే రాబోయే సాధారణ ఎన్నికల్లో స్వతంత్రంగానే బరిలోకి దిగుతామని తెలిపారు.

119 నియోజక వర్గాల్లో వైఎస్ఆర్‌టీపీ పోటీ చేస్తుందన్నారు. వచ్చే నెల రెండో వారం నుంచి ప్రజల మధ్య ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, శ్రేణులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

MEENAKSHI


వికారాబాద్‌లో...


సిరిసిల్లలో...


దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలపై

చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

గద్దె దింపేందుకు సిద్ధం కావాలి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

- రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఆశాల సమ్మె
- కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షలు

నవతెలంగాణ-కొత్తగూడెం/విలేకరులు

అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు సమ్మెలోకి దిగారు. తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, 15 రోజులుగా దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలు పలు జిల్లాల్లో వినూత్న నిరసనలకు దిగారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం బస్టాండ్ సెంటర్‌లోని చిల్డ్రన్ పార్క్ వద్ద అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమ్మె శిబిరాన్ని తమ్మినేని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలు, సమ్మె ప్రారంభించిన ఆశాలు.. కనీస వేతనం, పర్మినెంట్, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై పోరాడుతున్నారని, వారివి అత్యంత న్యాయమైన డిమాండ్లని తెలిపారు. ఈ సమస్యలపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పరిష్కరించేలా ప్రభుత్వానికి పార్టీ తరపున లేఖ రాస్తానన్నారు. కార్మిక చట్టాల ప్రకారం చూసినా, అంతర్జాతీయ లేబర్ కాన్ఫరెన్స్ చెప్పిన దాని ప్రకారం ఈ రోజు ఉన్న ధరల్లో కనీస వేతనం కేవలం రూ.26 వేలు మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. అనేక వేల కోట్ల రూపాయలు వృధా ఖర్చులు చేసే ప్రభుత్వానికి అంగన్‌వాడీ, ఆశా కార్మికుల వేతనాలు పెంచడం పెద్ద సమస్యే కాదన్నారు. ఉద్యోగులుగా గుర్తించకుండా పని చేసినంత కాలం గౌరవ వేతనంతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికి వీరి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించినా, తక్షణమే సమ్మెలో ఉన్న యూనియన్‌లను చర్చలకు పిలవకపోయినా అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకులు పద్మ, కళావతి, శైలజ, సరస్వతి, ఆశా యూనియన్ నాయకులు ఝాన్సీ, రాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న ఆశాలు, అంగన్‌వాడీలకు బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సంఘీభావం తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరవధిక సమ్మెలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నిర్మల్ జిల్లాలోని కడెం, లక్ష్మణచాంద మండలాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించారు. ఆమనగల్‌లో చేపట్టిన సమ్మెకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంగన్‌వాడీలు ఆయనకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి.. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కొడంగల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఎదుట ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలిపారు. మోమిన్‌పేటలో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో బిక్షాటన నిర్వహించారు. టేకులపల్లి, మణుగూరులో కండ్లకు నల్ల రిబ్బన్ కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. పాల్వంచలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దీక్షలో పాల్గొని మాట్లాడారు. చంద్రుగొండలో ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలని నిరవదిక దీక్ష చేపట్టారు. అశ్వారావుపేట మూడు రోడ్ల కూడలిలోని మండల పరిషత్ పూర్వ కార్యాలయం ప్రాంగణంలో ఆశాల దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆశా వర్కర్లు దీక్షలు చేపట్టారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయం నుంచి జేజే నగర్ చౌరస్తా, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ సెంటర్ వరకు అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లింగాపూర్ గ్రామాల్లో అంగన్‌వాడీల సమ్మెకు ప్రజల మద్దతు కూడగడుతూ సంతకాల సేకరణ చేపట్టారు. చిన్న పిల్లల తల్లులు, గర్భిణులు సంతకాలు చేసి వారికి బాసటగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ చౌరస్తాలో భారీ మానవహారం నిర్వహించారు.

నల్లగొండ జిల్లాకేంద్రంలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. మిర్యాలగూడలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య పాల్గొని వారికి మద్దతు తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో చౌటుప్పల్, ఆలేరు, రామన్నపేట, భువనగిరి మండలాల్లో అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో సమ్మె కొనసాగింది.

భూములిస్తే.. మోసం చేస్తారా?

- డేంజర్ జోన్‌లో ఇండ్లు, భూముల పరిహారం ఇవ్వకుంటే.. బొగ్గు తవ్వకాలు అడ్డుకుంటాం
- మరో ఉద్యమానికి సిద్ధం : భూ నిర్వాసితులు





నవతెలంగాణ-మల్హర్‌రావు

బంగారు పంటలు పండే సారవంతమైన వ్యవసాయ భూములను బొగ్గు వెలికితీత కోసం ధారాదత్తం చేస్తే ప్రభుత్వం, జెన్కో సంస్థ తమను మోసం చేస్తోందని జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఓసీపీ బ్లాక్-1కి 500 మీటర్ల దూరంలో డేంజర్ జోన్‌లో ఉన్న భూ నిర్వాసితులు ఆరోపించారు. నిత్యం ఓసీపీ బాంబుల దెబ్బలతో ఇంటి గోడలు, ఇండ్లు కూలుతున్నాయని, మరోవైపు దుమ్ము, ధూళి, రసాయనాలతో రోగాల బారిన పడుతూ బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 15 ఏండ్లుగా డేంజర్ జోన్ అభివృద్ధికి నోచుకోక, ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందక నరకయాతన అనుభవిస్తున్నామన్నారు. తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1కు డేంజర్ జోన్ 500 మీటర్ల దూరంలో ఉన్న ఇండ్లు, భూములు సేకరించి పరిహారం, ఆర్‌అండ్‌ఏ ప్యాకేజీ ఇవ్వాలని, లేదంటే బొగ్గు తవ్వకాలు అడ్డుకొని మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నట్టుగా తాడిచెర్ల భూ నిర్వాసితులు హెచ్చరించారు. భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ ఆవరణలో డేంజర్ జోన్‌లో ఉన్న నిర్వాసితులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్వాసితుల కమిటీ అధ్యక్షులు దండు రమేష్‌తోపాటు పలువురు మాట్లాడారు. అక్టోబర్ 20, 2008లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో అప్పటి ఏపీ జెన్కో డైరెక్టర్ మాట్లాడుతూ.. తాడిచెర్ల, కాపురం గ్రామాల్లోని భూముల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, వాటి తవ్వకాలకు వ్యవసాయ భూములు ఇవ్వాలని అడిగారన్నారు. బొగ్గు బావిని ప్రారంభిస్తామని, డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూములను సేకరించి పరిహారం ఆర్‌అండ్‌ఏ ప్యాకేజీ ఇస్తామని చెప్పిన జెన్కో అధికారులు తమను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2010లో ఇండ్లను సేకరిస్తామని 1088 ఇండ్లకు నెంబర్లు వేసి, ఆర్థిక, సామాజిక సర్వేలు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. ఎన్నో పోరాటాలు, ధర్నాలు చేపట్టిన క్రమంలో 2,300 ఎకరాలకు పరిహారం ఒకే విడుతలో ఇవ్వకుండా విడుతల వారీగా 2016లో ఇచ్చి, 2017లో కోల్ మైనింగ్ ప్రారంభించినట్టుగా తెలిపారు. చివరి ప్రయత్నంగా ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూములు తీసుకోవాలని ఆందోళనలు చేపట్టి టీఎస్ జెన్కో సీఎండీ ప్రభాకర్ రావును కలిసి విన్నవిస్తే.. 359.23 ఎకరాల భూములు, 2,652 ఇండ్లు సేకరిస్తామని 2021 ఏప్రిల్ 7వ తేదీన ప్రిలిమినరి నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. అయినా ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని, ప్రభుత్వం, జెన్కో అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిస్తే జెన్కో సంస్థ డబ్బులు డిపాజిట్ చేస్తే ఇస్తామని, మీరు జెన్కో అధికారులను అడగాలని చెప్పారని వాపోయారు. జెన్కో సీఎండీని కలిస్తే తమ వద్ద అంత డబ్బు లేదని, సీఎం కేసీఆర్‌ను కలవండని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, జెన్కో సంస్థ భూ నిర్వాసితులను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఈ ఎన్నికలలోపు పీఎన్ పబ్లికేషన్ ప్రకటించి ఇండ్లు, భూములకు పరిహారం, ప్యాకేజీ ఇవ్వకుంటే రెండు వేల మంది నిర్వాసితులతో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడమే కాక డేంజర్ జోన్‌లో ఉన్న 4 వేల ఓట్లను సైతం బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. నిర్వాసితుల ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాసితులు ఇందారపు చెంద్రయ్య, కేశారపు చెంద్రయ్య, బండి స్వామి,ఆర్ని సత్తయ్య,అజ్మత్ అలీ,కేశారపు నరేశ్, శివ, సారయ్య 200 మంది నిర్వాసితులు పాల్గొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించండి..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి
- మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట నిరసన



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల రోజులుగా విషజ్వరాలు, డెంగ్యూతో ప్రజలు అల్లాడిపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని వ్యవహరిస్తోందని విమర్శించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. ప్రజలు విషజ్వరాలతో ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం సమస్యనే లేదంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు ఎనిమిది మందికిపైగా చనిపోయారని తెలిపారు. గ్రామాలు, వార్డులు జ్వర పీడితులతో అల్లాడుతున్నాయని, ప్రభుత్వ వైద్యం అందక రోగులు అప్పులు చేసి ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా ఆరోగ్యశాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. తక్షణమే మంచిర్యాల జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి అన్ని మండలాలు, పట్టణాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. జిల్లా ఆస్పత్రి నుంచి సబ్‌సెంటర్ వరకు 24గంటలు వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై మంగళవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్య క్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, నాయకులు ప్రేమ్ కుమార్, మహేష్, కుమార స్వామి, మహేందర్, శ్రీకాంత్, ఎల్పుల శంకర్, భూదేవి, రేణుక, రమ్య, సమ్మక్క, శ్రీనివాస్, కుమార్, శివ పాల్గొన్నారు.

ప్రభుత్వం అసమర్థత వల్లే గ్రూప్-1పరీక్ష రద్దు

- టీఎస్పీఎస్సీ చైర్మెన్‌ను తొలగించాలి : డీవైఎఫ్‌ఐ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగి నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డీవైఎఫ్‌ఐ) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అశోక జంక్షన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్‌ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ బోర్డు నిర్లక్ష్యం వల్లే నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, పరీక్ష నిర్వహించే శక్తి లేనివారిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన అభ్యర్థులకు రూ.1 లక్ష చొప్పున పరిహారం అందించాలని కోరారు. ఒకసారి పేపర్ లీకేజీతో మరోసారి పరీక్ష రాయాల్సిన పరిస్థితి దాపురించిందని, అయినా ఆ పరీక్షలోనూ 2,33,248 అభ్యర్థులకు గాను అదనంగా 254 ఓఎంఆర్ షీట్స్ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పరీక్ష నిర్వహణ పట్ల, నిబంధనలు పాటించకపోవడం వల్లే హైకోర్టు పరీక్షను రద్దు చేసిందన్నారు. ప్రతి పరీక్ష హాల్ టికెట్ బయోమెట్రిక్ విధానాన్ని పాటించినప్పుడు, ఇలాంటి లోపాలు ఎందుకు జరిగాయని, మొదటిసారి పేపర్ లీకేజ్ అయినా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని విమర్శించారు. పదేండ్ల తర్వాత నిర్వహించిన గ్రూప్-1 పరీక్షను అనేక అవకతవకలతో పదేపదే నిర్వహించడం వల్ల చాలామంది నిరుద్యోగులు సమయం, డబ్బులు వృధా అయ్యాయని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలని, ప్రస్తుతం కేసులో ఉన్న వారిని తొలగించాలని తెలిపారు. పరీక్ష రద్దుకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, మాదాసి రాజు, అనంతగిరి దేవేందర్, లింగాల ప్రణయ్, నోముల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల్లో అర్హులకే ప్రాధాన్యతివ్వాలి

అనర్హులకిస్తే ఊరుకునేది లేదు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి

- సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

దళితబంధు, బీసీబంధు, పింఛన్లు, మైనార్టీబంధు, గృహలక్ష్మీ, డబుల్ బెడ్ రూమ్ తదితర సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకే ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. పేదలను పక్కనబెట్టి బీఆర్ఎస్ కార్యకర్తలకే పథకాలు అప్పగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సంక్షేమ పథకాలను అధికార పార్టీ కార్యకర్తలకే ఇవ్వడాన్ని నిరసిస్తూ సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా చేశారు. నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్‌లోకి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ గేటు వద్ద పోలీసులకు, సీపీఐ(ఎం) కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట, వాగ్వివాదం చోటుచేసుకుంది. పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం ముఖ్య నాయకులను కలెక్టరేట్‌లోకి అనుమతించగా.. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ వెంకట్రావుకు అందజేశారు.

అంతకుముందు మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలన్నింటినీ బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చే విధానాన్ని ప్రజాప్రతినిధులు మార్చుకోవాలని సూచించారు. అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల పెద్దలు కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి.. వారికి వర్తింపజేసేవారని గుర్తు చేశారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తోందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ ప్రజాసంఘాల జిల్లా నాయకులు ములకలపల్లి రాములు, కాసాని కిషోర్, ఎం.రాంబాబు, కడెం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి జాగా దక్కేవరకు పోరాటం...

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

- జిల్లా కేంద్రంలో గుడిసెవాసుల భారీ ర్యాలీ
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-ములుగు డెస్క్

ములుగు జిల్లా వాజేడు మండలంలో ప్రభుత్వ భూమిలో 2000 మంది నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే, వాటిని తొలగించడంతో.. 15 రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారని, ఇండ్లు తొలగిస్తే ప్రతిఘటిస్తామే కాని చూస్తూ కూర్చోమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టరేట్ వరకు గుడిసెవాసుఉల భారీ ర్యాలీ చేసి నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల కుటుంబాలు ఇరుకు ఇండ్లలో జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే పేదలకు పక్కా ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ విస్మరించారని తెలిపారు. గోదావరి వరదలకు ముంపునకు గురయ్యే గ్రామంలో ప్రజలకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వాలని అనేక మార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విసిగిపోయిన ప్రజలు వాజేడు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 11లోని 70 ఎకరాల్లో గుడిసెలు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. ఆ గుడిసెలకు హక్కు కల్పించకుండా తొలగించాలని చూడటం సరి కాదన్నారు. జాగా వదిలిపోయేది లేదని, ఉంటే గుడిసెలో.. లేకపోతే జైల్లో తప్ప జాగా వదులుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. 2000 మంది పేదలు 15 రోజుల నుంచి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించక పోవటం దుర్మార్గమన్నారు. వాజేడులో మొదలైన పోరాటం ములుగు వరకు వచ్చిందని, గుడిసెలు దక్కకపోతే హైదరాబాద్ వరకు కూడా పోతామని స్పష్టంచేశారు.

అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వాజేడు మండలంలో 40 గ్రామాల నుంచి 1950 మంది పేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని వారికీ హక్కు కల్పించకుండా వెళ్లగొట్టాలని చూస్తున్నారని తెలిపారు. 20 గ్రామాల్లో ప్రజలు ముంపునకు గురవుతున్నా వారిని పాటించుకొనే నాథుడే లేదని, వరదలు వచ్చినప్పుడు పునరావాస కేంద్రాలకు తీసుకెళ్లి వరదలు పోయాక నడిరోడ్డు మీద వదిలి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారికి ఇండ్ల జాగాలు ఇచ్చి, ఇల్లు కట్టించి ఇవ్వాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం ఆర్డీవో సత్యపాల్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, ఎండీ దావుద్, గ్యానం వాసు, వాజేడు మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల కృష్ణబాబు, జెజ్జరీ దామోదర్, బచ్చల సౌమ్య, తోలేం ముత్తయ్య, కారం బులక్ష్మి, పాయం కుమారి తదితరలు పాల్గొన్నారు.

దక్షిణాదిని అణచేస్తే ఊరుకోం

- నియోజకవర్గాల పునర్విభజనపై మంత్రి కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం వినాలనీ, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కే తారక రామారావు హెచ్చరించారు. దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గితే బలమైన ప్రజా ఉద్యమం తప్పదని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారంనాడాయన 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలు భారతీయులుగా, ఉత్తమ పనితీరు కనబరిచే రాష్ట్రాలవాసులుగా గర్వపడుతున్నామన్నారు. పార్లమెంట్ దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అనీ, కేంద్రం అన్ని విషయాలు వింటుందనే ఆశిస్తున్నామని పేర్కొన్నారు. న్యాయం గెలుస్తుందంటూ ఓ జాతీయ పత్రిక ప్రచురించిన నియోజకవర్గాల పునర్విభజనపై కథనాన్ని ట్యాగ్ చేశారు.


వైద్యకళాశాలల్లో సంబురాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఎరియర్లు, ప్రొఫెసర్ల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు విడుదలైన నేపథ్యంలో వైద్యకళాశాలల్లో సంబురాలు జరుపుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబురాల్లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అన్వర్, సెక్రెటరీ జనరల్ డాక్టర్ జలగం తిరుపతిరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల, కోశాధికారి కిరణ్ ప్రకాష్ పాల్గొన్నారు. వైద్యులు, ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్ల సమక్షంలో కేక్ కట్ చేశారు.

ఘనంగా వీఐటీ ఏపీ స్నాతకోత్సవం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) ఏపీ విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ద జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మెన్ డాక్టర్ జస్టిస్ బి శివశంకర్‌రావు మాట్లాడుతూ కష్టపడే తత్వం, అంకితభావం, క్రమశిక్షణ ఉండే విద్యార్థులకు విజయం వరిస్తుందని చెప్పారు. స్నాతకోత్సవం అంటే విద్యార్థుల కలలు ప్రతిఫలించే రోజని అన్నారు. మైక్రోసాఫ్ట్ డైరెక్టర్ ఆశీష్ శర్మ మాట్లాడుతూ కష్టపడే విద్యార్థులు అంకితభావంతో పనిచేసే వారే సవాళ్లను సులువుగా ఎదుర్కొంటారని చెప్పారు. మంచి వ్యక్తిత్వం, నైపుణ్యం ఉంటే అపజయాలు రాబోవని స్పష్టం చేశారు. వీఐటీ ఏపీ చాన్సలర్, వ్యవస్థాపకులు జి విశ్వనాథన్ మాట్లాడుతూ భవిష్యత్తు నాయకులను తయారు చేసేదిశగా ఈ వర్సిటీ పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ ఎస్‌వీ కోటారెడ్డి, రిజిస్ట్రార్ జగదీశ్‌సి ముదిగంటి, డీన్ అకడమిక్స్ ఎన్ మధుసూదన్‌రావు, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖదీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు. స్నాతకోత్సవంలో 16 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందించడంతోపాటు 1,611 మంది పట్టాలను అందజేశారు.

10న కాంగ్రెస్ బీసీ బహిరంగసభ

- కర్నాటక సీఎం సిద్ధరామయ్య రాక : వీహెచ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ బీసీ బహిరంగ సభను అక్టోబర్ 10న షాద్‌నగర్‌లో నిర్వహించనున్నామని, ఈ సభకు కర్నాటక సీఎం సిద్ధరామయ్య హాజరవుతారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ సబ్ ప్లాన్, కులగణన, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలు తదితర రాజకీయ ప్రాధాన్యం తదితర అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు. బీసీలకు ఎక్కువగా సీట్లు ఇవ్వాలనీ, బీసీలు అండగా ఉంటేనే విజయం సాధిస్తామని ఆయన సూచించారు. బీసీలకు సంఖ్యాపరంగా నిధుల కేటాయింపు జరగాల్సి ఉందన్నారు.

అసద్ కేరళలో పోటీ చేస్తారా?

రాహుల్ గాంధీని హైదరాబాద్‌లో పోటీ చేయాలని ఎంఐఎం అదినేత అసదుద్దీన్ ఓవైసీ డ్రామాలాడుతున్నారని వీహెచ్ విమర్శించారు. అసదుద్దీన్ కేరళలో పోటీ చేయాలని సవాల్ చేశారు.

సంపాదకీయం

నిరుద్యోగులకు పరీక్ష

గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష మరోసారి రద్దు కావడం నిరుద్యోగులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నది. కుటుంబాలకు దూరమై... కంటి నిండా నిద్రపోక, కడుపునిండా తినక... కష్టాలను, కన్నీళ్లను భరిస్తూ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల ఆశలకు టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యం, రాష్ట్ర సర్కారు అలసత్వం గండికొడుతున్నాయి.

ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో దర్యాప్తు బృందానికి నివ్వెరపోయే నిజాలు దర్శనమిచ్చాయి. లక్షలాది మంది జీవితాలతో ముడిపెట్టుకుని ఉన్న నియామకాల ప్రక్రియలో టీఎస్పీఎస్సీలో నెట్వర్క్ అత్యంత బలహీనంగా ఉందని వెల్లడైంది. ఐటీ వ్యవస్థ కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు కూడా అంతంతమాత్రంగా ఉంటున్నాయి. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలకు కేటాయింపులు తగ్గించారు. టీఎస్పీఎస్సీ రాష్ట్ర సాంకేతిక సేవల విభాగంలో ఆరుగురి స్థానంలో నలుగురే పనిచేయడం వైచిత్రి.

నీళ్ళు, నిధులు, నియామకాలు అనే నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియామకాల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఇంటికో ఉద్యోగం ఇస్తామని యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన పాలకులు వారిని మోసం చేస్తున్నారు. ఉన్నతస్థాయి నుంచి కిందిస్థాయి వరకు ఉద్యోగ నియామకాలను చేపట్టే బాధ్యతగల రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పారదర్శకత కొరవడింది. రాజ్యాంగ ప్రతిపత్తి ఉన్న సంస్థలోనూ జరుగుతున్న అవినీతి, అక్రమాలు, లోటుపాట్లు చూస్తుంటే నమ్మకమన్న పదానికి అర్థం లేకుండా పోతోంది. తల్లిదండ్రుల రెక్కల కష్టంతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్న తపన, తాపత్రయంతో పరీక్షలు రాస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు సమాధానం కనిపించడం లేదు. ప్రస్తుతం కోర్టు పరీక్షలు రద్దుచేసిన తాజా వ్యవహారంలోనే కాదు... మొన్నటి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలోనే కాదు... గతంలోకి తొంగి చూస్తే అనేక సందర్భాల్లో వైఫల్యాలకు కేంద్ర బిందువుగా టీఎస్పీఎస్సీ నిందలు ఎదుర్కొంది. శాఖాపరమైన నియామకాల్లో రాజకీయ ప్రమేయం ఉంటుందన్న క్రమంలోనే కమిషన్ ద్వారా జరిగే నియామకాలకు ప్రాధాన్యత పెరిగింది. కానీ, అంతర్గతంగా జరుగుతున్న లోపాలు ఒక్కొక్కటీ బయటపడ్డకొద్దీ ఈ సంస్థపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి.



గతంలో స్వల్ప తేడాతో ఉద్యోగం రాక భవిష్యత్తు కోల్పోయిన లక్షలాది మంది అభ్యర్థుల గుండె తరుక్కుపోతోంది. ఉద్యోగ నియామకాల్లో ఎంతపెద్ద సిఫారసులకైనా ఆస్కారం లేకుండా వందశాతం పారదర్శకత ఉండాలన్న లక్ష్యంతో, రాజ్యాంగబద్ధమైన నిబంధనలతో ఏర్పాటైన ఈ సంస్థ క్రమేపీ నియంత్రిత పాలనలోకి వెళ్ళిపోతోంది. టీఎస్పీఎస్సీ పరిపాలనలో అత్యున్నస్థాయి పదవుల్లో నియామకమవుతున్న వ్యక్తులు కూడా అందుకు ఒక కారణంగా విద్యారంగ నిపుణులు, మేధావులు చెబుతున్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెనక పరిపాలన, విధానపరమైన వైఫల్యాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి.

ఇలాంటి సందర్భాల్లో మాత్రమే ఉన్నతస్థాయి పర్యవేక్షణ జరుగుతుందని, అనంతరం కమిషన్ పాలన షరా మామూలేనన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ సంస్థ అంతర్గత వ్యవహారాలను పరిశీలిస్తే చైర్మన్ మొదలుకుని సభ్యుల వరకూ ఏ ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించడం లేదన్నది స్పష్టమవుతోంది. రాజ్యాంగాధిపతి హోదాలో ఉన్న గవర్నర్‌కు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతియేటా క్రమం తప్పకుండా వార్షిక నివేదికలను అందజేయాల్సి ఉంది. ఆ నివేదికలపై గవర్నర్ వార్షికంగా రెండు పర్యాయాలైనా సమీక్ష చేయవలసి ఉంటుంది. కానీ అవేవీ జరగడం లేదన్నదన్నది పచ్చి వాస్తవం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) మార్గదర్శకాలను అనుసరిస్తూ సంస్థాగత పాలన, కొలువుల నియామకాలు అత్యంత గోప్యంగా, పారదర్శకంగా జరగాల్సిన టీఎస్పీఎస్సీలో అక్రమాలే ఎక్కువన్న వాదనకు తాజా ఘటనలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ప్రభుత్వంలో కీలక భూమిక పోషించే ఉన్నతస్థాయి ఉద్యోగాలు నియమించే కమిషన్ కార్యకలాపాల్లో అర్హతలేని వ్యక్తులు, తాత్కాలిక, కాంట్రాక్టు ఉద్యోగుల ప్రమేయం ఏ మేరకు సమంజసమన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగంలోని సంస్థల్లో ఉద్యోగాలివ్వాల్సిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోనే అన్ని ఖాళీ పోస్టులుండడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. పరిమిత సంఖ్యలో సిబ్బంది, బలహీనమైన సాంకేతిక వ్యవస్థ అక్రమార్కులకు అవకాశంగా మారుతోంది. సాంకేతికతలో లోపాలు, రక్షణ లేమిని ఆసరాగా చేసుకుని కమిషన్‌లో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బంది లోపాయకారి ఒప్పందాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రశ్నాపత్రాలను లీక్ చేసినట్లు- తాజా ఘటనకు సంబంధించిన దర్యాప్తులో వెల్లడైంది. అదనపు సిబ్బంది, పటిష్టమైన ఐటీ- కేంద్రంతో పాటు- ఇతర లోపాలపై ముందుగానే మేల్కొని ఉంటే ఈ పరిస్థితికి దారితీసేది కాదని విద్యారంగ, న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో దర్యాప్తు బృందానికి నివ్వెరపోయే నిజాలు దర్శనమిచ్చాయి. లక్షలాది మంది జీవితాలతో ముడిపెట్టుకుని ఉన్న నియామకాల ప్రక్రియలో టీఎస్పీఎస్సీలో నెట్వర్క్ అత్యంత బలహీనంగా ఉందని వెల్లడైంది. ఐటీ వ్యవస్థ కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు కూడా అంతంతమాత్రంగా ఉంటున్నాయి. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలకు కేటాయింపులు తగ్గించారు. ప్రస్తుతం టీఎస్పీఎస్సీలోని సాంకేతిక సేవల విభాగంలో ఆరుగురి స్థానంలో నలుగురే పనిచేయడం వైచిత్రి.

ఆహార పదార్థాల ధరలు - ద్రవ్యోల్బణం

దేశంలో ఆహార పదార్థాల ధరలు తక్కిన వస్తువుల ధరలకన్నా ఎక్కువగా పెరుగుతున్నాయి. జులై 2023లో అన్ని వస్తువుల ద్రవ్యోల్బణం మొత్తంగా 7.44శాతం ఉంది (గతేడాది జులై నెలతో పోల్చితే). ఆహారధాన్యాలు, కాయగూరలు, పాల ఉత్పత్తులు, తదితర ఆహార ధరల ద్రవ్యోల్బణం విడిగా చూస్తే 11.5శాతం ఉంది. టమాటా వంటి కొన్నింటి ధరలు అసాధారణంగా పెరిగినందువలన వాటిని అధికంగా సరఫరా చేసేవిధంగా కొన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంది. దాని వలన ఆగస్టులో ఈ ద్రవ్యోల్బణం 10శాతానికి చేరువలోకి వచ్చింది. మొత్తం ద్రవ్యోల్బణం కూడా 6.83శాతానికి తగ్గింది. అయినప్పటికీ వినిమయ వస్తువుల ధరల పెరుగుదల, అందునా ఆహార వస్తువుల ధరల పెరుగుదల ఇంకా ఒక తీవ్ర సమస్యగానే ఉంది.



ప్రభాత్ పట్నాయక్

ఆహార పదార్థాల ధరలు ఈ విధంగా వేగంగా పెరిగిపోతూ ఉండటం అనేది కేవలం భారత దేశానికే ప్రత్యేకించిన సమస్యగా లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటితోబాటు సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో సైతం ఇది సమస్యగానే ఉంది. ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ధోరణి ఇది. మామూలుగా అందరూ దీనికి ఉక్రెయిన్ యుద్ధం కారణం అంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా కొరత ఏర్పడిన మాట వాస్తవమే. కాని, ఇప్పుడు మనం చూస్తున్న ద్రవ్యోల్బణం యుద్ధం వలన వచ్చిన కొరత కన్నా, కొరత ఏర్పడబోతోందన్న ముందస్తు అంచనా ఫలితంగా వచ్చింది. యుద్ధం వచ్చిన తర్వాత వాస్తవంగా ఆహార ధాన్యాల సరఫరాలో కొరత ఇంకా ఏర్పడక ముందే ప్రపంచంలో ఆహారధాన్యాల వ్యాపారంలో లాభాల రేటు చాలా దేశాల్లో పెరిగింది. ఇందుకు అనేక దాఖలాలు ఉన్నాయి. దీనిని బట్టి రాబోతున్న ఆహారధాన్యాల కొరతను దృష్టిలో ఉంచుకుని గుత్తవ్యాపార సంస్థలు ముందుగానే వాటి ధరలను పెంచేశారని స్పష్టం అవుతుంది. మన దేశంలో కూడా ఇదే జరిగింది. అందుకే చాలామంది "ద్రవ్యోల్బణం మీద ముందస్తు అంచనాలు" ధరల పెరుగుదలకు దోహదం చేశాయని అంటున్నారు.

అయితే ద్రవ్యోల్బణం బాగా పెరగవచ్చునన్న అంచనాలు ఎప్పుడు వేయగలుగుతారు? వాస్తవంగా సరుకుల కొరత లేకున్నా, కొరత ఏర్పడే అవకాశం ఉన్నప్పుడు అటువంటి అవకాశం ఉంటుంది. అంటే ప్రస్తుతం కొరత లేకున్నా, సరుకుల నిల్వలు పెద్దగా లేనప్పుడు సమీప భవిష్యత్తులో వాటికి కొరత ఏర్పడుతుంది అని అంచనా వేసే వీలుంటుంది. కాని, ఆహారధాన్యాల నిల్వలు భారీగా ఉన్నప్పుడు ఎవరైనా సరుకుల కొరత ఏర్పడుతుంది అన్న అంచనాకు వస్తారా? ప్రభుత్వం దగ్గరే భారీగా నిల్వలు ఉన్నప్పుడు మార్కెట్లో ఆహారధాన్యాల ధరలు పెరిగితే ప్రభుత్వం ఆ పెరుగుదలను అదుపు చేయడానికి తనవద్దనున్న నిల్వలను వినియోగదారులకు తక్కువ ధరలకు అందించి వాటి ధరలు బహిరంగ మార్కెట్‌లో పెరుగకుండా నిరోధిస్తుంది. ఒకవేళ ప్రయివేటు వ్యాపారుల దగ్గరే నిల్వలు పేరుకుపోతే అప్పుడు వాళ్ళు ప్రధానంగా ఆ నిల్వలను తగ్గించుకోవడం మీద దృష్టి పెడతారే తప్ప వాటి ధరలను పెంచడం మీద కాదు. ఒకవేళ వాళ్ళలో ఎవరైనా ఆహారధాన్యాల ధరలను పెంచితే, తక్కినవాళ్ళు వినియోగదారులను తమవైపు తిప్పుకోడానికి పూనుకుంటారు. ఆ క్రమంలో తమ వద్ద పేరుకుపోయిన నిల్వలను తగ్గించుకుంటారు. అందుచేత ఆహారధాన్యాల సరఫరా తగినంత మోతాదులో లేని పరిస్థితుల్లో మాత్రమే వాటి ధరలు పెరుగుతాయని ముందస్తు అంచనాలకు రావడం వీలవుతుంది.

ప్రపంచం మొత్తం మీద తలసరి తృణధాన్యాల ఉత్పత్తి 1980–82 మధ్య కాలంలో 355కిలోలు ఉండేది. 2000–2002 నాటికి అది 34 కిలోలకు పడిపోయింది. 2016–18 మధ్య కూడా అది 344కిలోలుగా మాత్రమే ఉంది. పైగా, 2002 నుంచి ఈ తృణధాన్యాలలో గణనీయమైన భాగం ఎథనాల్ ఉత్పత్తికి మళ్ళించడం ప్రారంభించారు. అంటే తలసరి ఆహారధాన్యాల లభ్యత తగ్గిపోయింది అని స్పష్టం అవుతోంది.

అలా ఆహారధాన్యాల లభ్యత తగ్గిపోతూ వస్తున్నా, వాటి ధరలు ఇటీవలి వరకూ పెద్దగా పెరిగింది లేదు. దానికి కారణం ఏమిటి? నయా ఉదారవాద విధానాలు శ్రామిక ప్రజల కొనుగోలు శక్తిని, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో, బాగా దెబ్బ తీశాయి. దాంతో ఒక పక్క ఆహారధాన్యాల లభ్యత తగ్గుతూ ఉన్నా, మరోవైపు వాటిని కొనుగోలు చేయగల శక్తి కూడా తగ్గిపోతూ వచ్చింది. అందుకే, పేదరికం పెరుగుతున్నా, పౌష్టికాహార లభ్యత తగ్గుతున్నా, ఆహారధాన్యాల ధరలు పెద్దగా పెరగలేదు. అప్పుడప్పుడూ ఆహారధాన్యాల ధరలు పెరిగినా, వాటిని అదుపు చేయడానికి శ్రామిక ప్రజల కొనుగోలు శక్తిని మరింత కుదించడమే పరిష్కారంగా పాలక వర్గాలు పరిగణిస్తూ వచ్చాయి. అంటే ధరలు పెరిగినప్పుడు సరుకుల సరఫరాను పెంచడం బదులు, వాటి డిమాండ్‌ను తగ్గించడం ద్వారా మార్కెట్‌లో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి సిద్ధపడ్డారన్నమాట.

భారతదేశంలో సరిగ్గా ఇదే జరిగింది. 1991లో ఆహార ధాన్యాల తలసరి, రోజువారీ లభ్యత 510.1 గ్రాములు. 2019–20 నాటికి ఇది కొద్దిగా తగ్గి 501.8 గ్రాములకు చేరింది. ఆ తర్వాత కరోనా కాలంలో ప్రభుత్వం తన వద్దనున్న నిల్వల నుండి ప్రజలకు పంపిణీ చేపట్టింది. ఫలితంగా ఆ తర్వాత రెండు సంవత్సరాలలో వరసగా 511.7గ్రాములకి, 514.6గ్రాములకి లభ్యత పెరిగింది. ఈ రెండేళ్ళు మినహాయిస్తే తక్కిన నయా ఉదారవాద కాలం అంతా తలసరి ఆహారధాన్యాల లభ్యతలో పెరుగుదల ఏమీ లేదు. అటు లభ్యతా పెరగలేదు, ఇటు వాటి ధరలూ పెరగలేదు. శ్రామిక ప్రజల కొనుగోలు శక్తిని కుదించడం ద్వారా ఆహారధాన్యాల డిమాండ్ పెరగకుండా పాలకులు చూసుకున్నారు. తద్వారా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశారు.

అయితే ఈ విధమైన అదుపు ఎప్పుడైనా దెబ్బ తినవచ్చు. అప్పుడు ఆహారధాన్యాల ధరలు పెరగడం ప్రారంభిస్తాయి. దాని ఫలితంగా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. నయా ఉదారవాదం ద్రవ్యోల్బణానికి వ్యతిరేకం. అందుచేత దానిని అదుపు చేయడానికి అది శ్రామిక ప్రజల కొనుగోలు శక్తిని మరింత కుదించడానికి సిద్ధపడుతుంది. ఉక్రెయిన్ యుద్ధమూ, ప్రపంచ వ్యాప్తంగా ఆహారధాన్యాల ధరలు పెరగడమూ మన దేశంలో కూడా వాటి ధరలు పెరుగుతాయన్న ముందస్తు అంచనాలు ఏర్పడడానికి దోహదం చేశాయి. దానికి తోడు కేంద్ర



ఎంతో అపఖ్యాతిని ఆర్జించిన వ్యవసాయ నల్ల చట్టాలు ఎంత పనికిమాలినవో ఇప్పుడు బాగా బోధపడుతుంది. రైతులంతా ఉద్యమించి ఆ చట్టాలను రద్దు చేసేవరకూ పోరాడారు గనుక సరిపోయింది. అలా కాకుండా, ఆ చట్టాలే అమలులో ఉండినట్టైతే మొత్తం దేశంలోని ఆహార ధాన్యాలన్నీ ప్రయివేటు రంగం గుప్పెట్లో ఇరుక్కుపోయి ఉండేవి. అప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి అసాధ్యం అయివుండేది. రైతుల పోరాటం ఈ దేశాన్ని కాపాడింది. అందువల్లే ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రస్తుతానికి బతికి బట్ట కట్టింది.

ప్రభుత్వం దగ్గరున్న ఆహారధాన్యాల నిల్వలు (ఇప్పటికీ అవసరాలకు మించి ఉన్నప్పటికీ) కొంత కాలం ముందున్నంత హెచ్చు స్థాయిలో ప్రస్తుతం లేవు. గత ఆరేళ్ళలో ఉన్న నిల్వలతో పోల్చితే 2023 ఆగస్టు నాటికి ఉన్న నిల్వలు తగ్గిపోయాయి. 5కోట్ల 23లక్షల 35వేల టన్నుల నిల్వలు మాత్రం ఉన్నాయి. ఈ నిల్వలు మన ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకన్నా ఎక్కువే. అయినప్పటికీ, గత ఆరేళ్ళ కాలంలో ఉండిన నిల్వల కన్నా తక్కువ. అందుచేత స్పెక్యులేటర్లకు వాటి ధరలు పెరగవచ్చునన్న అంచనాలు ఏర్పడి వాటి నిల్వలను పెంచుకునే విధంగా నడిపించాయి.

మోడీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత వైఖరి ప్రభుత్వ నిల్వలు తరిగిపోవడానికి దారి తీసింది. బహిరంగ మార్కెట్‌లోకి నిల్వలను విడుదల చేస్తే ఆహారధాన్యాల సరఫరా పెరిగి వాటి ధరలు తగ్గుతాయని ప్రభుత్వం భావించింది. కాని ఆ నిల్వలను స్పెక్యులేటర్లు చేజిక్కించుకుని తమ వద్ద దాచుకున్నారు. దాని వలన ద్రవ్యోల్బణం యథావిధిగా కొనసాగింది. పైగా ప్రభుత్వ నిల్వలు తగ్గిపోవడంతో ధరలు మరింత పెరుగుతాయన్న ముందస్తు అంచనాలు బలపడ్డాయి. ఒకసారి ఆహారధాన్యాల ధరలు పెరగడం మొదలైతే తక్కిన ఆహార వస్తువుల ధరలు కూడా పైకి ఎగబాకడం ప్రారంభిస్తాయి.

ఆహారధాన్యాల ధరలను నియంత్రించడానికి రెండు మార్గాలున్నాయి. మొదటిది: ప్రభుత్వం ద్రవ్య విధానాన్ని తగువిధంగా మార్పు చేయడం. ఇందులో వడ్డీ రేట్లను పెంచడం, రుణ లభ్యతను అదుపు చేయడం అనే రెండు చర్యలు ఉంటాయి. పాత రోజుల్లో ఇటువంటి సందర్భాలలో ఆహారధాన్య వ్యాపారులకు మాత్రమే రుణ లభ్యతను అదుపు చేసేవారు. దాని ఫలితంగా వారు ఎక్కువ నిల్వలను ఉంచుకోవడం సాధ్యపడేది కాదు. అప్పుడు ఆహారధాన్యాల ధరలు తగ్గేవి. కాని ప్రస్తుత నయా ఉదారవాద కాలంలో కొన్ని తరగతుల వ్యాపారులకు మాత్రమే నియంత్రణ అమలు చేయడం సాధ్యం కాదు. అందుచేత అందరికీ రుణ లభ్యతను అదుపు చేయాల్సి ఉంటుంది. దీని వలన చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారులు ఎక్కువగా దెబ్బతింటారు. అది నిరుద్యోగం మరింత పెరగడానికి దారి తీస్తుంది. దాని వలన ప్రజల కొనుగోలు శక్తి మొత్తం మీద చూసినప్పుడు తగ్గిపోతుంది. అంటే ఆహారధాన్యాలకు డిమాండ్ తగ్గుతుంది. దానివలన ద్రవ్యోల్బణం తగ్గుతుంది. నయా ఉదారవాదం ద్రవ్యోల్బణానికి చూపించే పరిష్కారం ఇదే.

ఇక రెండో పద్ధతి: ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించడం. అప్పుడు ప్రభుత్వం దగ్గరున్న నిల్వలు బహిరంగ మార్కెట్‌లోకి కాకుండా నేరుగా ప్రజలకు చేరుతాయి. అప్పుడు నిల్వలు స్పెక్యులేటర్లకు అందుబాటు లోకి లేకుండా పోతాయి. వినియోగదారులు బహిరంగ మార్కెట్ నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ వైపు మరలుతారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి ఎక్కువ ఆహారధాన్యాలను ప్రజలకు అందించాలంటే అప్పుడు ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా మరింత ఎక్కువగా ఆహారధాన్యాల సేకరణకు పూనుకోవలసి వస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో 5కోట్ల 21లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలని నిర్ణయించింది. ఈ పని చేస్తే తప్ప ప్రస్తుత ఆహారధాన్యాల ధరల పెరుగుదలను నియంత్రించడం సాధ్యం కాదు.

ఎంతో అపఖ్యాతిని ఆర్జించిన వ్యవసాయ నల్ల చట్టాలు ఎంత పనికిమాలినవో ఇప్పుడు బాగా బోధపడుతుంది. రైతులంతా ఉద్యమించి ఆ చట్టాలను రద్దు చేసేవరకూ పోరాడారు గనుక సరిపోయింది. అలా కాకుండా, ఆ చట్టాలే అమలులో ఉండినట్టైతే మొత్తం దేశంలోని ఆహార ధాన్యాలన్నీ ప్రయివేటు రంగం గుప్పెట్లో ఇరుక్కుపోయి ఉండేవి. అప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి అసాధ్యం అయివుండేది. రైతుల పోరాటం ఈ దేశాన్ని కాపాడింది. అందువల్లే ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రస్తుతానికి బతికి బట్ట కట్టింది.

(స్వేచ్ఛానుసరణ)



ఐఆర్, పీఆర్సీ ఇంకెప్పుడు?

'మా ఉద్యోగులు చాలా కష్టపడి చెమటోడ్చుతున్నరు. ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నరు. వారు తెచ్చే రెవెన్యూలో కొంత వాటా వారికే ఇస్తాం. దేశం ఆశ్చర్యపోయే విధంగా మా ఉద్యోగులకు పే స్కేలు ఇస్తాం. ఐఆర్ కూడా ప్రకటిస్తాం. పీఆర్సీని నియమిస్తాం. ధనిక రాష్ట్రంలో మా ఉద్యోగులు కూడా ధనవంతులు కావాలి' అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ మధ్య అసెంబ్లీలో ప్రకటించారు. ఒకవైపు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి ఇప్పటికీ పీఆర్సీ(పే రివిజన్ కమిషన్) ఏర్పాటు చేయలేదు, ఐఆర్ ప్రకటించనూ లేదు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు 25 నుంచి 35 వరకు ఐఆర్(మధ్యంతర భృతి) ప్రకటిస్తారని కొండంత ఆశగా ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వశాఖల్లో 4,91,304 ఉద్యోగులు ఉన్నారు. వీరిలో అత్యధికంగా విద్యాశాఖలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు 1,37,000మంది ఉన్నారు. ఐదేండ్లకు ఒకసారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జీతభత్యాల సవరణ కోసం పేరివిజన్ కమిషన్ ఏర్పాటు చేయడం ఆనవాయితీ. పీఆర్సీ నివేదిక వచ్చేవరకు ఉద్యోగులకు మధ్యంతర భృతి గతంలో ప్రకటించే వారు. 1998లో 11శాతం, 2005లో 8.5, 2010లో 22, 2013లో 27శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ను అప్పటి ప్రభుత్వాలు మంజూరు చేశాయి.

తెలంగాణ రాష్ట్ర తొలి పీఆర్సీ(30శాతం ఫిట్మెంట్) గడువు 30జూన్2023న ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకి జూలై 2023 నుండి రెండో పీఆర్సీ అమల్లోకి రావాలి. మెరుగైన పీఆర్సీ ఫిట్‌మెంట్ పొందాలంటే మంచి ఐఆర్ సాధించుకోవాలి. ఐఆర్ లేకుండా ఫిట్‌మెంట్ అమలు చేయడం వల్ల తొలి పీఆర్సీలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఆర్థికంగా భారీగా నష్టపోయారు. తెలంగాణలో ఏర్పాటు చేసిన మొదటి పీఆర్సీ సకాలంలో 2018 మే 18 న ఏర్పాటు చేసినప్పటికీ అమలులో చాలా ఆలస్యం జరిగింది. గత పీఆర్సీలకు భిన్నంగా ఐఆర్ లేకుండానే ప్రభుత్వం నేరుగా తొలి పీఆర్సీని అమలు చేసింది. జులై 2018 నుంచి వర్తింప చేయాల్సిన ఆర్థిక ప్రయోజనాలను 21 నెలలు ఆలస్యంగా ఏప్రిల్ 2020 నుంచి అమలు చేసింది. జూలై 2018 నుంచి పీఆర్సీ అమలు చేస్తూనే మార్చి 2020 వరకు పెరిగిన వేతనాలు చెల్లించలేదు. 21నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం నోషనల్‌గా ప్రకటించింది. ప్రత్యేక రాష్ట్రంలో అమలైన తొలి పీఆర్సీ వల్ల ఒక్కో ఉద్యోగి సగటున రూ.2-3లక్షలు నష్టపోయారు.

ఆంధ్రప్రదేశ్‌లో పీఆర్సీ గడువు జూన్ నెలతో ముగిసింది. అక్కడి ప్రభుత్వం నూతన పీఆర్సీ నియమిస్తూ జీఓ జారీ చేసి, ఏడాదిలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ఉద్యమాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేవారిలో ఉపాధ్యాయ సంఘాలు ముందుంటాయి. గతంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు జేఏసీలు ఏర్పాటు చేసుకొని మంచి ఐఆర్ కోసం పీఆర్సీ కోసం ఉద్యమాలు చేసి సాధించుకున్న సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు కూడా ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా చీలిపోయి జేఏసీని ఏర్పాటు చేసుకోలేకపోతున్నాయి. ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల కావడంతో ఉపాధ్యాయులు వాటిలో నిమగ్నమయ్యారు. మరో మూడు నెలల్లో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంచి ఐఆర్ సాధించుకునేందుకు, రాష్ట్రంలో రెండో పీఆర్సీ ఏర్పాటు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

- పాకాల శంకర్ గౌడ్, 9848377734

మెయిల్ @ నవతెలంగాణ

ఎన్నికలు - కర్తవ్యం

ఎన్నికలు సమీపిస్తున్న వేళ నోట్ల కట్టలు, మందు సీసాలు, బిర్యాని పొట్లాల చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఇవి మన ఎన్నికల స్వరూపాన్ని సమూలంగా మార్చివేస్తున్నాయని, ప్రజాస్వామిక వాదులందరూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అసంబద్ధమైన పద్ధతి ఇక ముందు కూడా కొనసాగితే, మనం గర్వంగా చెప్పుకొంటున్న మన ప్రజాస్వామ్య వ్యవస్థ శిథిలమవడం ఖాయం. ఈ ప్రమాదం నుండి మనల్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం లేదా? ఏ ఎన్నికలైనా ప్రలోభాలకు, ఒత్తిళ్ళకు లొంగని ఓటర్ల అంతరంగాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలి. అవినీతి, అక్రమాలు, ధన ప్రభావంతో నిండిన ఎన్నికలు, భారత రాజ్యాంగం కోరుకున్న ఉజ్వల భారతాన్ని సృష్టించలేవు. మందు, విందులు, వినోదాలతో అభ్యర్థులు ఎన్నికలని కల్మషం చేస్తుంటే, ఓటర్లంతా ఎన్నికలంటే ఒక పండుగగా భావిస్తున్నారు. ఎన్నికలు మళ్లీ మళ్లీ రావాలని కోరుకుంటున్నారు. మరోవైపు ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు తమ నియోజకవర్గాలకు ఏమైనా సేవలందిస్తారనుకుంటే అదికూడా అంతంతమాత్రమే. రాజకీయాలని లాభసాటి వ్యాపారంగా మార్చుకున్న రాజకీయ బేహారులు కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టి ఎన్నికల్లో పోటీ చేసేది, పెట్టిన పెట్టుబడికి పదింతలు ప్రజల వద్ద నుండి సంపాదించుకోవడానికేనన్న నగ్నసత్యాన్ని గ్రహించని అమాయక గ్రామీణ ప్రజలు, వీరు విదిలించే నోట్లకోసం తమ గోతిని తామే తవ్వుకుంటున్నారు. అయితే ఆ వారిని తప్పు పట్టడం భావ్యం కాదు. కాకపోతే చేయాల్సింది ఓటుని అమ్ము కోవద్దని వాళ్ళని చైతన్యవంతుల్ని చేయడం. అందుకోసం ఒక నూతన ఉద్యమం ప్రారంభం కావాలి. భారత స్వాతంత్రోద్యమ సమయంలో ఎందరో ఉద్యమకారులు, తమ కళలను ఆయుధంగా మలచుకొని ఊరువాడ తిరుగుతూ ప్రజల స్వాతంత్ర్య కాంక్షని ప్రజ్వలితం చేశారు. అందులో కవులు, రచయితలు, రంగస్థల నటులు, హరిదాసులు, బుర్రకథలవారు, ఎందరో, ఎందరెందరో దర్శనమిస్తారు. ఆరోజుల్లో అరవిందుని కలం నుండి జాలువారిన "వందేమాతర గీతం" దాని ప్రభావం తెలియని వారుండరు. ఇక నిజాం వ్యతిరేక పోరాట సమయంలో దాశరథిలాంటి కవులు తమ కవితలతో "ఓ నిజాము పిశాచమా..." అని నిప్పులు చెరిగితే, బండి యాదగిరి లాంటి కవులు "బండెనక బండి కట్టి" లాంటి పాటలతో పోరాటాన్ని ఉద్రుతలూగించారు. అంతేకాదు తెలంగాణ తొలినాటి ఉద్యమ రోజుల్లో రావెళ్ళ వెంకట చిన రామారావు "వీరులకు కాణాచిరా తెలంగాణ, ధీరులకు మొగసాలరా" లాంటి పాటలు తెలంగాణ యువతలో చైతన్యాన్ని రగిలిస్తే మలి దశ ఉద్యమాల్లో గద్దర్ గళం నుండి వెలువడ్డ "పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా", అందెశ్రీ కలం నుండి వెలువడిన "జయజయ హే తెలంగాణ– జననీ జయకేతనం" లాంటి పాటలు, తెలంగాణలోని పల్లెపల్లెలోనూ మార్మోగాయి ఏ ఉద్యమంలోనైనా కళాకారుల పాత్ర ఆయా ఉద్యమాలకు ఊపిరి లాంటిది... ఇప్పుడు ఇక చారిత్రక అవసరమైన ఈ గ్రామీణ ఓటర్ల చైతన్య ఉద్యమంలో కూడా కవుల, కళాకారుల భాగస్వామ్యం అత్యంత అవసరం.వీరికి తోడుగా మేధావులు అండగా నిలిచి నూతనోద్యమాన్ని ప్రారంభిస్తారని, ఆ ఉద్యమంలో క్రియాశీలక భాగస్వాములై ఈ దేశాన్ని రాజకీయ పెట్టు బడిదారుల నుండి కాపాడుతారని ఆశిద్దాం.

- బసవరాజు నరేందర్‌రావు, 990851654

అభివృద్ధి సరే... అసమానతల సంగతేంది?


సంపన్న దేశాలతో పోలిస్తే మనదేశంలో అభివృద్ధిలో అసమానతలు చాలా ఎక్కువగా ఉన్నాయి. సంపన్నుల ఆదాయం శరవేగంగా పెరగడంలో పేదల ఆదాయం అధఃపాతాళానికి పడిపోతుంది. మన దేశ జనాభాలో ఐదుశాతం మంది ధనవంతుల చేతిలో 60శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. దీని మూలంగా మిగతా జనాభా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వాన్ని సాధించలేకపోతున్నారు. పాలకుల ద్వంద్వ విధానాలు ఆర్థిక అసమానతలు పూడ్చలేని స్థితికి దిగజారుటకు కారణం కాదా!

భారతదేశం సుసంపన్నమే కానీ దేశ ప్రజలే పేదవాళ్లు అనే నానుడి నేటికీ మన దేశంలో చెలామణిలో ఉంది. ఏ దేశ ప్రగతికైనా సమర్థ మానవ వనరులే కీలకం. అలా మన దేశంలో యువ సమర్థ మానవ వనరులకు కొదువ(వెలితి) లేదు. ఆ మానవశక్తిని సద్వినియోగపరుచుకోవాల్సినది ప్రభుత్వాలే కదా! ఒకవైపు దేశంలో సంపన్నులు పెరుగుతున్నా మరోవైపు పేదరికం తగ్గడం లేదు. ఈ సామాజిక వ్యవస్థ ఫలానా విధానాల్లో ఎక్కడో ఉన్న లోపం మూలంగానే కుళ్ళిపోతుంది. ఈ సామాజిక వ్యాధిని కట్టడి చేయాల్సిన బాధ్యత పాలక వైద్యులపై లేదా? ధనవంతులు, కార్పొరేట్లు వారు సృష్టించిన మీడియా సంస్థలు వారి ప్రయోజనాల కోసమే పనిచేస్తాయి. కానీ ప్రజల ఓటు ద్వారా అధికార పీఠాన్ని చేపట్టిన ప్రభుత్వాలు కూడా వారి భజన చేస్తూ, వారి ప్రయోజనాల కోసం పని చేస్తున్నంత కాలం... ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అది ప్రజాస్వామ్యమనిపించుకోదు. ప్రజాస్వామ్యం ముసుగులో ఉన్న ధనస్వామ్యమే అవుతుంది. దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించింది వీరి కోసమేనా? ఆర్థిక సమానత సాధించడంలో లోపం ఎక్కడుంది? శాపం ఎవరికి! వారు చేసిన తప్పేమిటి పరిశీలిద్దాం... మన ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ద్రవ్య విధానంలో కాఠిన్యం, బలహీనపడిన ఎగుమతులు, ఎల్‌నినో, రుతుపవనాల బలహీనతతో తీవ్ర ముప్పు, ప్రతి కూల తల వల్ల ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయిలో కదలాడుతూ ఉండటం చూస్తున్నాం. ఇది ఆర్థిక వృద్ధికి ముప్పేనని నిపుణులు అంటున్నారు. వినియోగదారుల ఆదాయం, కర్షక, కార్మికుల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లడంతో వారు నిరాశకు లోనవుతున్నారు. కానీ మన పాలకులు భారత ఆర్థిక వ్యవస్థ బ్రిటన్‌ను అధిగమించి ఐదో స్థానంలో నిలిచిం దని, త్వరలోనే మూడో స్థానంలో నిలుస్తుందని... ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం కాబట్టి ఆర్థిక వ్యవస్థ ఒకటో స్థానానికి చేరినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు అంటున్నారు. గొప్పలు చెప్పుకుంటూ వారికి వారే ప్రచార బాకాలూదుకుంటున్నారు. నగరాలు, పట్టణంలో అభివృద్ధి, ఆ పక్కనే పూరిండ్లు, స్లమ్ ఏరియాలను చూస్తున్నాం. అభివృద్ధికి దూరంగా గ్రామాలు, ఏజెన్సీలు ప్రాంతాల వారి అసమానతలు కనిపిస్తున్నాయి. పేదరికం, ఆకలితోడై ప్రజల కొనుగోలు శక్తి క్రమేపి నిర్వీర్యం అవడంతో దేశాభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయి. పాలకులు చెప్పినట్లు బలపడుతున్న ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా ప్రజల ఆదాయం పెరుగుతుందా...? అనేది ప్రధాన ప్రశ్న?



మేకిరి దామోదర్
9573666650

వాస్తవంగా మనదేశంలో అలా లేదు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల ప్రజల జీవన ప్రమాణాలకు, భారత ప్రజల జీవన ప్రమాణాలకు మధ్య చాలా వ్యత్యాసం(తేడా) ఉంది. మన దేశ ప్రజల తలసరి ఆదాయంతో పోలిస్తే బ్రిటన్ ప్రజల తలసరి ఆదాయం 18రెట్లు అధికం. దీనిని బట్టి చూస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ప్రజల జీవన ప్రమాణాలలో మెరుగుదలకు సంబంధం లేదనిపిస్తుంది. ప్రజల తలసరి ఆదాయం పెరగడమే అత్యంత ప్రధానం. కానీ ఈ తలసరి ఆదాయాన్ని లెక్కించడంలో కూడా పలు వివాదాలు ఉన్నాయి. మన దేశంలోని ధనవంతులు, అంబానీ, అదానీ వంటి బడా పారిశ్రామికవేత్తల ఆదాయంతో పాటు, అతి తక్కువ వేతనం పొందే వ్యక్తిని కూడా పరిగణనలోకి తీసుకొని "సగటు తలసరి ఆదాయాన్ని" నిర్ణయిస్తారు. కాబట్టి కేవలం తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నంత మాత్రాన కూడా దేశ ప్రజలందరి ఆదాయం పెరిగిందని, వారి జీవితాలు సాఫీ(బేషు)గా సాగుతున్నాయని అనుకోవడానికి వీల్లేదు. మన దేశం ప్రజల తలసరి ఆదాయం చాలా దారుణంగా ఉంది. పేద దేశమైన అంగోలాలో కంటే తక్కువే. ఈ అంశంలో మన దేశం 197 దేశాలలో 142వ స్థానంలో ఉంది. మన తలసరి ఆదాయం 2601 డాలర్లు. దీనితో పోలిస్తే అమెరికాలో 31రెట్లు, జపాన్, ఇటలీ దేశాల్లో 14రెట్లు ఎక్కువ. కానీ కొందరు చేస్తున్న వాదన ఏంటంటే? మనదేశంలో జనాభా అధికంగా ఉండడం వల్ల మన తలసరి ఆదాయం తక్కువ ఉంటుందన్నారు. కానీ అది ఎంత మాత్రం నిజం కాదు. మొన్నటి వరకు ప్రపంచంలోనే అధిక జనాభా కలిగిన చైనాలో తలసరి ఆదాయం మన దేశంతో పోలిస్తే ఐదు రెట్లు అధికంగా ఉంది. అంతేకాదు బడా దేశాల సంగతి పక్కన పెడితే మనం ఎన్నడూ పేరు కూడా వినని దేశాలైన వనటూ, సావో టోమ్ ప్రిన్సిప్‌లలో కూడా మనకంటే తలసరి ఆదాయం ఎక్కువే. ఇది కాదనగలరా! మన దేశంలో అభివృద్ధిలో అసమానతలకు తోడుగా ప్రపంచంలో ధనవంతులు మరింత సంపన్నులుగా, పేదలు మరింత నిరుపేదలుగా మారిపోతున్నారు. సంపన్న దేశాలతో పోలిస్తే మనదేశంలో అభివృద్ధిలో అసమానతలు చాలా ఎక్కువగా ఉన్నాయి. సంపన్నుల ఆదాయం శరవేగంగా పెరగడంలో



పేదల ఆదాయం అధఃపాతాళానికి పడిపోతుంది. మన దేశ జనాభాలో ఐదుశాతం మంది ధనవంతుల చేతిలో 60శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. దీని మూలంగా మిగతా జనాభా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వాన్ని సాధించ లేకపోతున్నారు. పాలకుల ద్వంద్వ విధానాలు ఆర్థిక అస మానతలు పూడ్చలేని స్థితికి దిగజారుటకు కారణం కాదా!

అలా 2020లో మనదేశంలో 102మంది బిలియనీర్లు ఉండగా, ఈ సంవత్సరంలో వారి సంఖ్య 163కు పెరిగింది. ఒకవైపు సంపన్నుల సంపద పెరుగుతుంటే? మరోవైపు పేదల సంఖ్యతో పాటు, వారిలో పేదరికం కూడా పెరిగిపోతుంది. 2018వ సంవత్సరంలో ఆకలితో అల్లాడిన భారతీయుల సంఖ్య 19కోట్లు ఉండగా, 2022 నాటికి 35కోట్లకు పెరిగిపోయింది. అదేవిధంగా 2022లో చనిపోయిన ఐదేండ్లలోపు పిల్లల్లో 65శాతం మంది ఆకలితోనే ప్రాణాలు కోల్పోయారని కేంద్ర ప్రభుత్వమే తెలిపింది. ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థల పరిమాణంలో ఐదో స్థానంలో ఉన్నప్పటికీ, అనేక ఇతర రంగాల్లో మన దేశ స్థానం అట్టడుగున(చిట్ట చివరన) ఉంటుంది. అత్యంత ఆనందకరమైన దేశాలలో మనది 125వ స్థానం. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన పది దేశాల్లో ఏ ఒక్కటి కూడా పై జాబితాలో లేదు. పత్రికా స్వేచ్ఛలో 161వ స్థానం. మానవ అభివృద్ధి సూచీలో కూడా మనం 130వ స్థానంలో ఉన్నాం. దీన్ని బట్టి చూస్తే ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నంత మాత్రాన దేశం సుసంపన్నం కాదు. అసలు మన దేశంలోని అసమానతల సమస్యను పాలక, ప్రతిపక్షాలు పక్కనపెట్టి దేశం పేరు మార్చితేనో, ఎన్నికల విధానాల్లో మార్పు వచ్చినా, సాంకేతికంగా ఎంతో డిజిటలైజేషన్ అయినా, చంద్రమండలంపై అడుగుపెట్టినా "తినే అన్నం" మాత్రం డౌన్‌లోడ్ చేయలేరు. రైతులు, కార్మికులు కష్టపడితేనే ప్రజల కడుపునిండేది ప్రజల జీవనం సాఫీగా సాగేది. సంపద కేంద్రీకృతాన్ని, ప్రభుత్వాల పాలనా విధానాల్లోని లోపాన్ని సవరించి సమ్మిళిత అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడాలి. పేద ప్రజల వ్యక్తిగత(తలసరి) ఆదాయం పెరుగు తున్నప్పుడు, ప్రజలకు సుపరిపాలన లభిస్తున్నప్పుడు, ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయి. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పుడు మాత్రమే దేశం సౌభాగ్య వంతమైన (శ్రేయో) రాజ్యం అనబడుతుంది. గతంలో స్వాతంత్ర్యానికి పూర్వం ఆంగ్లేయులను విమర్శించాం... నేటి 76ఏండ్ల స్వయం పాలనలో కూడా మనదేశం వివిధ రంగాల్లో అసమానతలను చవిచూస్తు న్నప్పుడు మనం ఎవరిని ప్రశ్నించాలి? దానికి బాధ్యులు పాలకులు కాదా! ఈ సమస్యను పరిష్కరించలేకపోతే? భవిష్యత్తు తరాల దృష్టిలో నేటి పాలకులు దోషులుగా మిగిలిపోతారు.





వినాయక మండపాల చుట్టూ నేతల ప్రదక్షిణలు

అడగకపోయినా చందాలిస్తూ ఓటర్లకు గాలం

- ఖర్చులు భరిస్తున్న ఆశావహులు, అభ్యర్థులు
- అభివృద్ధి, హామీలపై పలుచోట్ల స్థానికుల నిలదీత
- ఆవేశాన్ని దిగమింగి.. ప్రశ్నించిన వారి గురించి నేతల ఆరా..



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'చిత్తం దేవుడిపై.. భక్తి ఓట్లపై..' అనే రీతిలో నేతలు వినాయక మండపాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఐదేండ్లలో ఎన్నడూ లేనిది ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు గణేశ్ నవరాత్రులను అడ్డు పెట్టుకున్నారు. వివిధ గ్రామాల్లో పదుల సంఖ్యలో వెలిసిన వినాయక మండపాలకు వెళ్తూ అడగకపోయినా చందాలు ఇస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే హాట్ స్థానంగా ఉన్న పాలేరు నియోజకవర్గంలో పోటాపోటీగా గణేశ్ ఉత్సవ కమిటీలకు నేతలు కానుకలు ఇస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఒక్కో మండపానికి రూ.10వేలు, రూ.5వేల చొప్పున నేతలు ఇస్తున్నారు. ఖమ్మం, సత్తుపల్లి, కొత్తగూడెం తదితర నియోజకవర్గాల్లో డీజేలు, కరెంట్ సప్లయ్ పర్మిషన్‌ల ఖర్చులను కొందరు నేతలు భరిస్తున్నారు. మరికొందరు అన్నదానం ఖర్చులను ఇస్తున్నారు. వినాయకుని ఖర్చుల భారం మోయలేక కొందరు నేతలు చందాల కోసం వచ్చేవారికి దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారు. గణేశ్ నవరాత్రులు ముగిసే వరకు హైదరాబాద్‌లో తలదాచుకునేవారూ ఉన్నారు.

డబ్బుల చుట్టూ రాజకీయాలు..

ఒకప్పుడు అభివృద్ధి, సిద్ధాంతాలు, పాలన తీరు ప్రాతిపదికన ఆదర్శవంతమైన రాజకీయాలు నడిచేవి. కానీ ఇప్పుడు రాజకీయాలను డబ్బు శాసిస్తుందని ప్రజాస్వామ్య వాదులు వాపోతున్నారు. కేవలం పాలేరు నియోజకవర్గంలో ఒక్క గణేశ్ మండపాలకు ఓ ఇద్దరు నేతలు సుమారు రూ.2 కోట్ల వరకు ఖర్చు చేశారంటే ఎన్నికలు ఎంత క్లాస్టీలీ అయ్యాయో అర్థం చేసుకోవచ్చంటున్నారు. నియోజకవర్గంలో ఖమ్మం రూరల్ 400, తిరుమలాయపాలెం 270, నేలకొండపల్లి 207, కూసుమంచి 180 వరకు గణేశ్ మండపాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1100 విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఒక్కో దానికి ఓ నాయకుడు రూ.10వేల చొప్పున ఇస్తే.. మరో నాయకుడు రూ.5వేల చొప్పున మండపం మండపానికి వెళ్లి చందాలు ఇచ్చారు. కుటుంబ సభ్యులు, సన్నిహిత అనుచరులతో ఈ పంపకాలు చేస్తుండటం గమనార్హం. ఇక డబ్బులు అంతగా లేని ఆశావహులు, అభ్యర్థులకు గణేశ్ నవరాత్రులు ఓ పెద్ద సవాల్‌గానే మారాయి. వెయ్యి ఓట్లు ఉన్న ఊరులో పది వరకు మండపాలు నెలకొల్పారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అభివృద్ధి, హామీలపై నిలదీత..

కొన్ని చోట్ల గణేశ్ మండపాల వద్దకు వెళ్లిన అధికార పార్టీ అభ్యర్థులకు చేదు అనుభవం ఎదురవుతోంది. స్థానిక సమస్యలపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వానలు, వరదలు, పంటనష్టాల సమయంలో రాలేదు కానీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇప్పుడు వచ్చారంటూ.. నేతలను నిలదీస్తున్నారు. రోడ్లు, డ్రయినేజీలు లాంటి కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితుల్లో అనేక కాలనీలు ఉన్నాయి. సంక్షేమం విషయంలో వివక్షత చోటుచేసుకోవడంపైనా అడుగుతున్నారు. ఇలాంటి వారి విషయంలో నేతల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నా.. ఎన్నికల నేపథ్యంలో మారుమాట్లాడకుండా వెళ్తున్న ఉదంతాలూ ఉన్నాయి. అయితే ఎక్కడ ఎవరు ప్రశ్నించారు? వారి రాజకీయ నేపథ్యం ఏంటి? అనే విషయాలపై ఆరా తీస్తుండటం కనిపించింది.

నాటి ఎమ్మెల్యేలు అభివృద్ధికి కట్టుబడేవారు..

నాటి నేతలు అభివృద్ధికి కట్టుబడేవారు. అప్పట్లో డబ్బులకన్నా పనితీరుకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఓటు విలువ ఆర్థికంగా గణనీయంగా పెరిగింది. ఎన్నికల సమయంలో ఇచ్చే ఇలాంటి తాయిలాలను ఆశిస్తే గెలిచినాక ఆమేరకు కూడబెట్టుకునే పనిలో నేతలు ఉంటారనే విషయాన్ని ప్రజలు గ్రహించాలి.

సున్నా నాగేశ్వరరావు, రైతుసంఘం రాష్ట్ర నాయకులు

నేటి తరానికి కొరటాల జీవితం ఆదర్శనీయం

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొరటాల సత్యనారాయణ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రైతు నాయకులు కొరటాల సత్యనారాయణ శత జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ..సత్యనారాయణ నిరంతరం కార్మిక, రైతాంగ, ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల ప్రయోజనం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన చట్టసభల్లో సైతం వారి కోసం గొంతు విప్పి ప్రశ్నించేవారన్నారు. రైతాంగ పోరాటంలో జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ఉవ్వెత్తున సాగిన ప్రజా ఉద్యమంలో పాల్గొన్న ఆయన ఉద్యమానికి మద్దతుగా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారన్నారు. మరో వైపు శ్రామికుల సమస్యల పరిష్కారానికి సంఘాలు నిర్మించి అనేక ప్రయోజనాలు సాధించడానికి కృషి చేశారని కొనియాడారు. పేద, కౌలు రైతుల ప్రయోజనాల కోసం, వృత్తిదారుల సంరక్షణకు చట్టబద్ధతను సాధించేందుకు ఎంతగానో కృషి చేశారని చెప్పారు. తుది శ్వాస విడిచే వరకు మార్క్సిస్టు సిద్ధాంతంపై అత్యంత విశ్వాసంతో కమ్యూనిస్టుగా పనిచేశారన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బొప్పని పద్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పరిశ్రమ సంక్షేమంపై మ్యానిఫెస్టోలో చేర్చాలి

- రూ.5 వేల కోట్లు కేటాయించాలి: అఖిలభారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ



నవతెలంగాణ - ముషీరాబాద్

మత్స్యకారుల సంక్షేమానికి ప్రతి బడ్జెట్‌లోనూ రూ.5వేల కోట్లు కేటాయించి ఖర్చు చేస్తామని హామీ ఇస్తూ అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించాలని మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో గెలిచిన చైర్మెన్ కొప్పు పద్మ, వైస్ చైర్మెన్ భైరి వినోద్‌కుమార్, డైరెక్టర్లకు సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో మత్స్యకారులందరూ సంఘటితంగా ఉండి.. చట్టసభల్లో సీట్లు.. బడ్జెట్‌లో నిధుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 3న మత్స్యకారుల సమస్యలపై చలో మత్స్య భవన్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు గాలి సత్యనారాయణ, గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంగలి పల్లి శంకర్, కైరం కొండ నర్సింగరావులు పూస సత్యనారాయణ, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కరేల్లి లలిత, మామిండ్ల జగదీష్, కాడబోయిన అరుణ, కట్ట లింగం, పూస వరలక్ష్మి పాల్గొన్నారు.

రిలయన్స్ షాపుల్లో విజయలక్ష్మి డీర్ బ్రాండ్ పప్పులు

- తెలుగురాష్ట్రాల్లోని అవుట్‌లెట్లల్లో విక్రయాలు



హైదరాబాద్: విజయలక్ష్మి డీర్ బ్రాండ్ పప్పులు ఇప్పుడు తెలంగాణ, ఏపీలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్, రిలయన్స్ స్మార్ట్ బజార్లలో విక్రయించనున్నట్టు సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. మినపప్పు, కందిపప్పు, పెసరపప్పు,శనగపప్పు, పుట్నాల పప్పు, ఇడ్లీ రవ్వ కస్టమర్ల సౌలభ్యం, వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నది. మా అనుభవం, నాణ్యత పట్ల నిబద్ధతతో, ఆరోగ్యం,రుచి రెండింటిని ఆనందిస్తారని తెలిపింది. విజయలక్ష్మి డీర్ బ్రాండ్‌కు ,దాల్ పరిశ్రమలో 33 ఏండ్ల అనుభవం ఉన్నదని, కస్టమర్లకు పొలాల నుంచి ప్లేట్ వరకూ పోషకాహారం అధికంగా ఉండే మంచి నాణ్యత గల పప్పులను అందిస్తున్నట్టు పేర్కొన్నది.

మాటలు ఘనం... చేతలు శూన్యం

- బీజేపీలో మహిళలకు ప్రాతినిధ్యం ఏది?
- కీలక పదవులన్నీ పురుషులకే

మహిళా సాధికారత గురించి బీజేపీ సుద్దులు చెబుతూ ఉంటుంది. కానీ తాను మాత్రం ఆ విషయానికి అంతగా ప్రాధాన్యత ఇవ్వదు. 'ఎదుటి మనిషికి చెప్పేటం దుకే నీతులు ఉన్నాయి' అని ఓ కవి అన్న మాటలు ఆ పార్టీకి అక్షరాలా వర్తిస్తాయి. వాస్తవానికి బీజేపీ నిర్మాణంలో పురుషులదే పెత్తనం. జాతీయ కార్యవర్గంలో మహిళలకు మూడో వంతు కోటా ఇవ్వాలంటూ ఆ పార్టీ తన సొంత రాజ్యాంగంలో నిర్దేశించుకుంది. కానీ ఆచరణలో మాత్రం మొండిచేయి చూపుతోంది.

ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యవర్గంలో 90 మంది సభ్యులు ఉండగా వారిలో మహిళల సంఖ్య కేవలం 14 మాత్రమే. అంటే 15.56% అన్న మాట. 2021లో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడు అందులో 80 మంది సభ్యులు ఉండేవారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా, పీయుష్ గోయల్ వంటి సీనియర్ నేతలకు జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పిం చారు. 2022 డిసెంబర్‌లో మరో ముగ్గురికి (అందరూ పురుషులే) చోటు దక్కింది. ఈ సంవత్సరం జూలైలో మళ్లీ కార్యవర్గాన్ని విస్తరించారు. ముగ్గురిని తొలగించి, పది మందిని చేర్చుకున్నారు. అయితే వీరిలో ఒక్క మహిళ కూడా లేరు.

జాతీయ కార్యవర్గంలోనే కాదు...ఇతర విభాగాలలోనూ లింగ అసమానతలు చోటుచేసుకున్నాయి. పద కొండు మంది సభ్యులున్న పార్లమెంటరీ బోర్డులో కేవలం ఒక్కరంటే ఒక్క మహిళ మాత్రమే ఉన్నారు. కేంద్ర ఎన్నికల కమిటీలోని 15 మంది సభ్యులలో ఇద్దరు మహిళలకు మాత్రమే స్థానం లభించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న 36 మందిలో ఇద్దరు మాత్రమే మహిళలు.

ఇక పార్టీకి చెందిన ఎనిమిది మంది జాతీయ ప్రధాన కార్యదర్శులూ పురుషులే. పార్టీకి 12 మం ది ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ప్రాతి నిధ్యం వహిస్తుండగా వారిలో ఒక్క మహిళ కూడా లేరు. మొత్తం మీద పార్టీకి చెందిన వివిధ విభాగాలలో పని చేస్తున్న వారు, ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్న వారు 1973 మంది ఉండగా వారిలో 231 మంది (11.71%) మహిళలు.

1980లో బీజేపీ ఆవిర్భవించినప్పటి నుండి ఇప్పటి వరకూ 11 మంది జాతీయ అధ్యక్షులుగా పనిచేయగా ఇప్పటి వరకూ ఆ పదవిని మహిళలెవ్వరూ నిర్వహించలేదు. సుష్మా స్వరాజ్, వసుంధర రాజె, ఉమాభారతి వంటి సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ వారెవరినీ ఆ పదవి వరించలేదు. బీజేపీలో అధ్యక్షుడి తర్వాత అతి ముఖ్యమైన పదవి జాతీయ ప్రధాన కార్యదర్శి. అయితే ఇప్పటి వరకూ ఆ



పదవి కూడా మహిళలకు దక్కలేదు. అయితే బీజేపీ నేతలు మాత్రం మహిళలకు తాము ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెబుతుంటారు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్మును ఎంపిక చేశామని, నిర్మలా సీతారామన్‌కు కేంద్ర క్యాబినెట్‌లో కీలక పదవులు ఇచ్చామని వారు గుర్తు చేస్తున్నారు.

రైల్లో రాహుల్

బిలాస్‌పూర్ నుంచి రాయ్‌పూర్‌కు..

- స్లీపర్ కోచ్‌లో ప్రయాణీకులతో మాటామంతి

రాయ్‌పూర్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జనం మధ్యలో తిరుగుతున్నారు. ప్రజాసమస్యలు తెలుసుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సోమవారం రైలులో ప్రయాణించారు. బిలాస్‌పూర్ నుంచి రాయ్‌పూర్ వరకు 117 కిలోమీటర్లు ఆయన ప్రయాణీకులతో వారి సమస్యలపై మాట్లాడారు. రైలులో ఉన్న మహిళా హాకీ క్రీడాకారులతో రాహుల్ మాట్లాడారు. అలాగే వారి శిక్షణ, వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.బిలాస్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ నివాస సమావేశానికి హాజరైన తర్వాత రాహుల్ బిలాస్‌పూర్ నుంచి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లోని స్లీపర్ కోచ్ ఎక్కారు. వారు సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో రాయ్‌పూర్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సమయంలో రైలులో సీఎం భూపేష్ బఘేల్, ఇన్‌చార్జి కుమారి సెల్జా కూడా ఉన్నారు. రాహుల్ సాధారణ ప్రయాణీకుడిలా రైలులో ప్రయాణించి అక్కడక్కడా తిరుగుతూ



ప్రజలను కలుసుకుని వారి సమస్యలనడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు చాక్లెట్లు, చిప్స్ కూడా కొనుగోలు చేశారు. రాయ్‌పూర్ నుంచి బిలాస్‌పూర్ వరకు రాహుల్ గాంధీ ప్రయాణాన్ని కూడా రైలులోనే నిర్ణయించారు. కానీ రైలు ఆలస్యం కారణంగా ప్రయాణం వాయిదా పడింది.రైలులో కూర్చున్న కొందరు విద్యార్థులతో కూడా రాహుల్ మాట్లాడారు. చదువు, కెరీర్ సమస్యల గురించి వారి నుంచి తెలుసుకున్నారు.

క్రీడాకారుల సమస్యలు వింటూ..

రైలులో రాహుల్ గాంధీని కలిసిన హాకీ ఆటగాళ్లతో మాట్లాడుతూ.. మీరు ఏ ఆట ఆడతారు? నేను హాకీ ఆడతాను అని ప్లేయర్ చెప్పాడు. అయితే ఆమె ఏ స్థానంలో ఆడతారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. నేను సెంట్రల్ పొజిషన్లో ఆడతాను.అని వివరించారు. రైల్లో ఉన్న ప్రయాణికులు రాహుల్ గాంధీతో ఫొటోలు దిగారు.విద్యార్థులతో చర్చ సందర్భంగా ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. నేత అంటే ఇలా ఉండాలంటూ పలువురు ప్రయాణీకులు చెప్పుకున్నారు.

'ఊసరవెల్లి' చీర ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఊసరవెల్లి (రంగులుమార్చే) చీరను తయారు చేసిన సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్‌ను మంత్రి కే తారక రామారావు అభినందించారు. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను తయారు చేసిన దివంగత నల్ల పరంధాములు కుమారుడు నల్ల విజయ్ తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రసంసించారు. సోమవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఊసరవెల్లి చీరను ఆవిష్కరించారు. గతంలో విజయ్ సుగంధాలు వెదజల్లే చీరను తయారు చేశారని తెలిపారు. ఇలాంటి ప్రయోగాలతో రాష్ట్ర ప్రఖ్యాతి ఖండాంతరాలు దాటుతుందని అన్నారు. ఈ సందర్భంగా చేనేత కళాకారుడువిజయ్‌ను మంత్రి సన్మానించారు.

కేవైసీ నిబంధనలు సమీక్షించండి

- కేంద్రమంత్రికి రాష్ట్ర మంత్రి గంగుల లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆహార భద్రతా కార్డుల కోసం కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన కేవైసీ నిబంధనల్ని సమీక్షించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖల మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాసారు. కేవైసీ నిబంధనల వల్ల నష్టపోతున్న తెలంగాణ పౌరుల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు. దేశం మొత్తం పరిస్థితులకు, తెలంగాణ పరిస్థితులకు వైవిధ్యం విభిన్నమైనదనీ, ఇక్కడి ప్రజలు సరైన ఉపాధి లేక పెద్ద సంఖ్యలో గల్ఫ్, ఇతర దేశాలతో పాటు దేశంలోని ముంబై, బీవండి తదితర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళ్లారని పేర్కొన్నారు. దీన్ని సరిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తుందనీ, కానీ స్వల్ప వ్యవధిలో పరిస్థితుల్ని పూర్తిగా మార్చలేమని చెప్పారు.


ఎన్నికల ఎత్తుగడతో మహిళా బిల్లు

బీసీలను కరివేపాకులా వాడే పార్టీలకు బుద్ధి చెప్పాలి

- కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు లేదు? : మహిళా బిల్లులో బీసీల సబ్‌కోటాపై రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆగమేఘాలమీద తీసుకొచ్చిందని వక్తలు విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని సెంట్రల్ కోర్టు హోటల్‌లో 'మహిళా బిల్లులో..బీసీ సబ్ కోటా' కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీలు-బీసీ కుల సంఘాలతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.



బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మెన్ కుందారం గణేష్‌చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు, పీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, నాగేందర్ గౌడ్, డిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్, తెలంగాణ జన సమితి అధికార ప్రతినిధి పల్లె వినయ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, తెలంగాణ ఆత్మగౌరవ వేదిక అధ్యక్షురాలు ఇందిరా శోభన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగోని బాలరాజ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మని మంజరి, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సింగం నగేష్, ఓ యు జేఏసీ నాయకురాలు బాలలక్ష్మి, మహిళా రాష్ట్ర నాయకురాలు తిరుపతమ్మ, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, శ్యామల, మాధవి, వరికుప్పల మధు, కవుల జగన్నాథం శ్రీనివాస్ కుర్మా తో పాటు 80 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, 25 బీసీ సంఘాల అధ్యక్షులు, ఉద్యోగ ఉపాధ్యాయ మహిళా విద్యార్థి యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను కూరలో కర్వేపాకులా వాడే పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీసీలకు సూచించారు. ఎన్నికల వేళ భారత నారీశక్తుల సత్తాను ఓట్ల రూపంలో తెలిపే సందర్భం వచ్చిందని చెప్పారు. మహిళా బిల్లుతో మరో సారి అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల అస్త్రంగా మనువాద పాలకుల కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఆధిపత్య కులాల స్త్రీలను అధికార పీఠాల మీద కూర్చొబెట్టేందుకే ఈ బిల్లును తీసుకొచ్చారని తెలిపారు.

బీసీ మహిళల గణన జరపకుండా... 33 శాతం మహిళా బిల్లులో మా వాటా ఎంతో తేల్చకుండా ఎట్లా అమలు చేస్తారని ప్రశ్నించారు. తక్షణం బీసీల జనాభా లెక్కలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమ వాటా కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. వచ్చే నెల మొదటి వారంలో వేలాది మంది మహిళలతో జంగు సైరన్ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. 28 రాష్ట్రాల్లో సభలు, సమావేశాలు నిర్వహించాలని తీర్మానించారు.

పార్లమెంట్లో ప్రాతిథ్యం ఉన్న అన్ని పార్టీల అధ్యక్షులను, ముఖ్యమంత్రులను కలిసి బీసీ బిల్లుకు మద్దతు కూడగడతామన్నారు. కోటి మంది మహిళల స్వదస్తూరితో ప్రధాని నరేంద్ర మోడీకి లేఖలు రాయాలనీ, ఐ సపోర్ట్ బీసీ ఉమెన్ బిల్ పేరుతో సోషల్ మీడియా ద్వారా ఉద్యమాన్ని చేపట్టాలని తీర్మానాలు చేశారు.

బీజేపీకి వివేక్ ఝలక్

- నేడో..రేపో కారుపార్టీలో చేరిక?
- పెద్దపల్లి ఎంపీ సీటు కన్ఫర్మ్ !

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి బీజేపీకి గట్టి ఝలక్ ఇవ్వనున్నారు. ఆయన నేడో, రేపో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ నాయకత్వం ఆయనతో సంప్రదింపులు పూర్తి చేసినట్టు, పెద్దపల్లి ఎంపీ సీటు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ కూడా సుముఖం వ్యక్తం చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ఆయన ఈ డీల్‌కు ఓకే చెప్పేసి కారెక్కేందుకు మొగ్గుచూపుతున్నారు. చేరికకు సంబంధించి ప్రగతిభవన్ నుంచి కూడా ఆహ్వానం అందినట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే బీఆర్ఎస్ విప్ బాల్కసుమన్ ఆయనతో భేటీ అయిన ఫొటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నంత కాలం బీజేపీలో వివేక్ దూకుడుగా వ్యవహరించారు. ప్రస్తుతం బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్‌రెడ్డిలకే ఆ పార్టీ ప్రాధాన్యత ఇస్తూ మిగతా సీనియర్లకు సరైన గౌరవం ఇవ్వట్లేదనే చర్చ కొద్దికాలంగా జరుగుతున్న విషయం విదితమే. ఆయా పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలంతా ఒక దగ్గర భేటీ అయ్యి ఇదే అంశంపై పలుమార్లు చర్చించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ నేతల్లో చాలా మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతుండగా.. వివేక్ మాత్రం బీజేపీ గోడ మీద నిలబడి ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ నేతలతోనూ సంప్రదింపులు జరుపుతూ వచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ టూ బీజేపీ వయా బీఆర్ఎస్ అన్నట్టుగా పార్టీలు మారుతూ పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆయన చేరిక పట్ల అంత సుముఖత చూపలేదు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో బీజేపీలో ఉంటే ఎట్లాగూ గెలవలేం..బీఆర్ఎస్‌లోకి వెళ్తే ఎంపీగానైనా గెలిచి రాజకీయంగా కొంత మేర పెద్దపల్లి జిల్లాలో మళ్లీ పట్టు సాధించాలనే ఆలోచనకు వివేక్ వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన కారెక్కేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఉత్తర తెలంగాణపై గంపెడాశలు పెట్టుకున్న బీజేపీకి ఇది మింగుడు పడని విషయమే.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి:

- రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్‌స్ట్రక్టర్ ఉపాధ్యాయులు...



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమాన పనికి సమాన వేతనం కల్పించాలని రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాల ఇన్‌స్ట్రక్టర్ ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ సంక్షేమభవన్ వద్ద వారు నిరసన తెలిపి సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్ల క్రితం రాష్ట్రవ్యాప్తంగా 339 మందిని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్ ఉపాధ్యా యులను నియమించారని తెలిపారు. రూ. ఐదు వేల జీతానికి చేరిన తమ కు ప్రస్తుతం ఇస్తున్న రూ. 12 వేలు సరిపోవడం లేదని ఆవేద న వ్యక్తం చేశారు. థర్డ్ పార్టీకి అప్పగించడం సరి కాదని వాపో యారు. ఉపాధ్యాయులు రమా వత్ మున్యానాయ క్, రాథోడ్ రాజేందర్, సురేం దర్, అంగోత్ శంకర్ నాయక్, నాగేశ్వర్ నాయక్, నర్సింగ్, రమేష్, చందర్, కవిత, తారబాయ్ పాల్గొన్నారు.

భద్రతపై రాజీపడొద్దు

- అధికారులకు ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైల్వే భద్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దనీ, విధి నిర్వహణలో అలసత్వం పనికిరాదని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారుల్ని హెచ్చరించారు. సోమవారంనాడాయన జోన్ పరిధిలో తీసుకుంటున్న రైల్వే భద్రతా ప్రమాణాలపై వివిధ శాఖలకు చెందిన ప్రధానాధికారులతో రైల్ నిలయం నుంచి ఆన్‌లైన్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎమ్ మాట్లాడుతూ భద్రతపై రైల్వే బోర్డు మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని చెప్పారు. విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా ఉండాలనీ, లెవెల్ క్రాసింగ్‌ల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలేని అన్నారు. రైళ్లలోని అగ్ని ప్రమాద నివారణా పరికరాల లభ్యతపై ఆరా తీసారు.

కారులో అసమ్మతి కాక

కలిసి రాక.. చొరవ లేక..

- కుత్బుల్లాపూర్, ఉప్పల్‌లో చల్లారని అసమ్మతి
- తాజా పరిణామాలతో అభ్యర్థుల్లో ఆందోళన

నవతెలంగాణ-సిటీబ్యూరో

'కారు'లో కలహాలు.. అసమ్మతి కాకరేపుతున్నాయి.. బీఆర్ఎస్ అధిష్టానం గత నెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది. దీంతో ప్రచారానికి సమయం లభించడమే కాక అసమ్మతి నేతలను సమన్వయం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని భావించింది. కానీ నెల రోజులు గడుస్తున్నా.. అసమ్మతి చల్లారకపోగా పెరుగుతోంది. వ్యతిరేకిస్తున్న వారితో కలిసిపోయేందుకు అభ్యర్థులు చొరవ తీసుకోకపోవడం, అసమ్మతివాదులు కూడా పట్టు వీడకపోవడంతో రోజురోజుకూ విభేదాలు ముదిరి పాకాన పడి కొత్త వివాదాలకు దారి తీస్తున్నాయి.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బీఆర్ఎస్‌లో నివురు గప్పిన నిప్పులా ఉన్న అంతర్గత కలహాలు ఎంతకూ చల్లారడం లేదు. అసమ్మతి వాదులు, అభ్యర్థుల మధ్య సయోధ్య కుదరకపోగా.. సమన్వయం కోసం అధిష్టానం ఇన్‌చార్జీలను నియమించకపోవడంతో ఇరుగ్రూపులకు దూరం కొనసాగుతోంది. పార్టీలో నాయకులు ఎవరికి వారే అన్న చందంగా వ్యవహరిస్తుండటంతో క్యాడర్‌లో ఆందోళన నెలకొంది.

కుత్బుల్లాపూర్‌పై శంభీపూర్ రాజు నజర్

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇప్పటికే ప్రభుత్వ విప్‌తోపాటు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అభ్యర్థుల ప్రకటనకు ముందే తానే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిని అంటూ ప్రచారం చేసుకున్నారు. అనూహ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కే మళ్లీ టికెట్ దక్కడంతో శంభీపూర్ రాజు షాక్ తిన్నారు. ఈనెల 3వ తేదీన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనలేదు. తనకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నుంచి ఆహ్వానం అందలేదని, అందుకే హాజరు కాలేదని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీతోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట మేయర్, కొంపల్లి, దుండిగల్ మున్సిపల్ చైర్మెన్లు సహా ఎమ్మెల్సీ అనుచరులుగా పేరొందిన వారెవరూ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఆ తర్వాత గాజుల రామారంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి తలసాని, మరో ముగ్గురు ఎమ్మెల్యేలు హాజరైనా, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఆయన అనుచరులు హాజరు కాలేదు. నియోజకవర్గంలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్‌రెడ్డి, దుండిగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కృష్ణవేణి, కొంపల్లి మున్సిపల్ చైర్మెన్ శ్రీశైలం యాదవ్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కూడా హాజరు కాలేదు. టికెట్ దక్కకపోవడంతో శంభీపూర్‌రాజు ఇంకా లోలోన మదనపడుతూనే ఉన్నారు.

ఉప్పల్‌లో ఊగిసలాట..

ఉప్పల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని బండారి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించారు. ఈ సీటుపై ఆశలు పెట్టుకున్న సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ నిరాశకు గురయ్యారు. ఇద్దరు నేతలూ కొద్ది రోజులు ఎడ ముఖం పెడ ముఖంగా ఉన్నా.. ఆ తర్వాత మంత్రి కేటీఆర్‌ను కలిశారు. తమ ఇద్దరిలో టికెట్ ఎవరికి ఇచ్చినా ఓకే కానీ.. బండారి లక్ష్మారెడ్డికి మాత్రం ఇవ్వొద్దని అభ్యర్థించారు. ఆ తర్వాత ఇద్దరూ సైలెంట్ అయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క విమర్శకానీ, బీఆర్ఎస్ వ్యతిరేక కార్యక్రమాలు కానీ చేయలేదు. చర్లపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను రెండ్రోజుల కిందట మంత్రి తలసాని ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భేతి, ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరైనా, బొంతు రామ్మోహన్ హాజరు కాలేదు. సోమవారం ఉప్పల్‌లో బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపనకు మంత్రి కేటీఆర్ హాజరైనా.. ఎమ్మెల్యే భేతి దూరంగా ఉన్నారు.

తొలగని అంతరాలు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మధ్య ఇంకా దూరం కొనసాగుతూనే ఉంది. మంత్రి హరీశ్‌రావు చొరవతో ఇరువురూ ఒకరినొకరు కలుసుకున్నప్పటికీ వారి మధ్య అంతరం అలాగే ఉన్నది. దీంతో పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారు అన్నట్టుగా ఉంటున్నారు. ఇక ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ కలిసినా.. ఎమ్మెల్యే అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో సఖ్యత లేదు. ఈ ఇద్దరూ ఇప్పటికీ ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. మంత్రి కేటీఆర్‌ను కలిసిన సందర్భంలో అందరూ కలిసి పని చేయాలని సూచించినా జరగడం లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించినప్పటి నుంచి బొంతు రామ్మోహన్ ఎలాంటి కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనడం లేదు. కార్యకర్తలనూ కలవడం లేదు. ఈ పరిణామాలన్నింటినీ చూస్తే ఇంకా ఉప్పల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో అసమ్మతి చల్లారేలా లేదు.

కనిపించని సమన్వయ నేతలు

అసంతృప్తులు ఉన్న చోట సమన్వయ నేతలను నియమించిన బీఆర్ఎస్ అధిష్టానం ఉప్పల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో మాత్రం నియమించలేదు. ఎవరికి వారే మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ వద్దకు వచ్చి తమ ఆవేదన వెళ్లగక్కుతున్నారే తప్పా.. వీరిని ఎవరూ పిలిపించుకుని మాట్లాడటం లేదు. తాజా పరిణామాలతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. అసమ్మతి నేతలు తమకు సహకరిస్తారో..? లేదో..?, తమ గెలుపునకు కృషి చేస్తారో..? లేదో..? అని ఎమ్మెల్యే అభ్యర్థులు ఆలోచనలో పడ్డారు.

పోలీసు ఉద్యోగం గొప్ప బాధ్యత

- హోంమంత్రి మహమూద్ అలీ
- 'తెలంగాణ ఇంటీగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్' ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర పోలీసులు బాగా పనిచేస్తున్నారని, ఈ ఉద్యోగం అంటేనే గొప్ప బాధ్యతతో కూడుకున్నదని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీసీ కెమెరాలను అనుసంధానం చేసిన 'తెలంగాణ ఇంటీగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్'(టీజీసీసీసీ) విభాగాన్ని సోమవారం హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముందు చూపుతో పోలీస్ శాఖకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఎంతో అభివృద్ధిని సాధించామని, కొత్తగా 9 పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసుకున్నామని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో సమర్థవంతమైన పోలీస్ అధికారులున్నారని, దాంతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బాగుందన్నారు. పోలీస్ శాఖలో 33శాతం మహిళా ఉద్యోగుల నియామకం జరుగుతోందన్నారు. మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ, ఐటీ రంగం ఎంతో పురోగతి సాధించిందన్నారు.

డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధిని సాధించామన్నారు. మావోయిస్టులు, రౌడీల సమస్యలు లేకుండా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించే ముందు ఇతర రాష్ట్రాల్లో పూర్తిగా అధ్యయనం చేశామని తెలిపారు. తెలంగాణ పోలీసింగ్ విధానం న్యూయార్క్ పోలీసింగ్ తరహాలో ఉందన్నారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. గతంలో గణేష్ నిమజ్జనాన్ని బషీర్‌బాగ్ కమిషనరేట్లలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి వీక్షించేవాళ్లమని, ఈ సారీ ఇక్కడి నుంచే పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్, సుధీర్‌బాబు, విశ్వప్రసాద్, జాయింట్ సీపీ గాజారావు భూపాల్‌తోపాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష మండలస్థాయి అకౌంటెంట్లను విధుల్లోకి తీసుకోండి

సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర శిక్ష మండల స్థాయి అకౌంటెంట్లను విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు ఆయన సోమవారం లేఖ రాశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011లో 1,537 మంది మండలస్థాయి అకౌంటెంట్లను నియమించారని గుర్తు చేశారు. రెండేండ్లు వారు విధులు నిర్వహించారని తెలిపారు. అనంతరం వారిని విధుల నుంచి తొలగించిన కారణంగా హైకోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించిందని వివరించారు. రాష్ట్ర విభజనకు ముందు ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్, నేటి మంత్రులు వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తెలంగాణకు 603 మంది, ఏపీకి 934 మంది కేటాయించబడ్డారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ఉత్తర్వుల ప్రకారం కోర్టు ఆదేశించిన విధంగా ఏపీలో 934 మందిని విధుల్లోకి తీసుకున్నారని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో తొమ్మిదేండ్లు అవుతున్నా ఇచ్చిన హామీ అమలు కావడం లేదని తెలిపారు. పలుదఫాలుగా మంత్రులు, అధికారులకు దరఖాస్తు చేసినా విధుల్లోకి తీసుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికైనా స్పందించి కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఏపీలో మాదిరిగానే తెలంగాణలో కూడా వారిని విధుల్లోకి తీసుకోవాలనీ, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదాపై ప్రధాని నోరు విప్పాలి

- ఇచ్చాకనే ఈ గడ్డపై అడుగు పెట్టాలి : చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించే విషయంలో ప్రధాని మోడీ నోరు విప్పాలని చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. హోదా ఇచ్చిన తర్వాతే తెలంగాణలో అడుగు పెట్టాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ ఒకటిన ప్రధాని మహబూబ్‌నగర్ జిల్లాలకు రానున్న నేపథ్యంలో బీజేపీ ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. పాలమూరుకు చేసిందేమి లేకుండా మోడీ వచ్చి చెప్పేదేముందని ఆయన ప్రశ్నించారు. ఎన్నిసార్లు కోరిన పాలమూరును పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో కర్ణాటకలోని అప్పర్ భద్రకు జాతీయ హోదా ఇచ్చారని విమర్శించారు. అప్పర్ భద్రకు ఇస్తే తప్పు లేదనీ, పాలమూరుకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. జాతీయ హోదా ఇవ్వకుంటే పాలమూరు,రంగారెడ్డి ప్రజలు ఎప్పటికీ క్షమించారని హెచ్చరించారు.

మహిళలను మోసం చేసిన బీజేపీ

నీతా డిసౌజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మరోసారి బీజేపీ మహిళలను మోసం చేసిందని అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీతా డిసౌజా విమర్శించారు. సోమవారం గాంధీభవన్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రధాని పెట్టిన బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. గతంలోనే కాంగ్రెస్ రాజ్యసభలో బిల్లు పెట్టిందనీ, లోక్‌సభలో మెజార్టీ లేకపోవడంతో బీజేపీని పదే పదే కోరినా ప్రవేశపెట్టలేదని తెలిపారు. పదేండ్ల తర్వాత బిల్లు పెట్టి జనాభా లెక్కలు, డీలిమిటేషన్ తర్వాత అని ఎందుకంటున్నారని ఆమె ప్రశ్నించారు. మహిళా బిల్లు కేవలం ఒక ప్రకటన మాత్రమేనని తెలిపారు. మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. 2034కు ముందు అమలు చేయడం సాధ్యం కాకుండా చేసి కొత్త పార్లమెంటులో మహిళలను మోసం చేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

2025 నాటికి రూ.500 కోట్ల కంపెనీగా కావడమే లక్ష్యం

- ఇన్ఫినిటీ లెర్న్ బై శ్రీచైతన్య


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లాభాలతోపాటు బలమైన రాబడి వృద్ధిని ఇన్ఫినిటీ లెర్న్ బై శ్రీచైతన్య నివేదించింది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.500 కోట్ల కంపెనీగా కావడమే లక్ష్యమని ప్రకటించింది. ఈ మేరకు ఇన్ఫినిటీ లెర్న్ బై శ్రీచైతన్య వ్యవస్థాపక సీఈవో ఉజ్వల్ సింగ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2021-22లో అద్భుతమైన వృద్ధిని ప్రదర్శిస్తూ 2022-23కి ఆడిట్ చేసిన ఆర్థిక వివరాలను ప్రకటించామని తెలిపారు.

కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 2021-22లో కేవలం రూ.2.3 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. 2022-23లో రూ.వంద కోట్లకు చేరుకుందని వివరించారు. ఈ కాలంలో వ్యయాల్లో కేవలం రెండు రెట్లు పెరిగిందని తెలిపారు. దేశంలో ఏకైక లెర్నర్ అవుట్‌కమ్ ఆధారిత లాభదాయకమైన ఎడ్‌టెక్ స్టార్టప్‌గా ఇన్ఫినిటీ లెర్న్ కొత్త ప్రమాణాలను నెలకొల్పడం, విద్యారంగంలో నూతన ఆవిష్కరణను ప్రేరేపిస్తున్నదని పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న ఎడ్‌టెక్ రంగంలో ముందుకెళ్లాలని తెలిపారు.

ట్యాంక్‌బండ్‌పై పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేయొద్దు

ప్రత్యేక నీటికుంటల్లోనే వేయాలి : హైకోర్టు



నవతెలంగాణ - హైదరాబాద్

ట్యాంక్ బండ్, ఇతర చెరువుల్లో పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేయొద్దని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆ విగ్రహాలను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక కృత్రిమ నీటి కుంటల్లోనే నిమజ్జనం చేయాలని ఆదేశించింది. పీవోపీ విగ్రహాలను ప్లాస్టిక్ విగ్రహాలను నీటి వనరుల్లో నిమజ్జనం చేయకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు చర్యలు ఉండాలని చెప్పింది. ఆ హామీని అమలు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ, నగర పోలీస్ కమిషనర్ కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వుల అమలు నివేదికను మూడు వారాల్లోగా సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ శ్రవణ్ కుమార్‌ల డివిజన్ బెంచ్ ఆదేశించింది. చెరువుల్లో నీరు కలుషితం కాకుండా ఉండాలంటే పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేయొద్దనీ, ఆ విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల్లోనే నిమజ్జనం చేయాలని మరోసారి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగానే ఈసారి కూడా నిమజ్జనం చేయాలని సూచించింది. మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే ట్యాంక్‌బండ్, ఇతర చెరువుల్లో నిమజ్జనానికి అనుమతించాలని తేల్చి చెప్పింది. తదుపరి విచారణ నాటికి హైకోర్టు ఉత్తర్వుల అమలుపై నివేదిక అందజేయాలని ప్రభుత్వానికి, కాలుష్య నియంత్రణ మండలికి, పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర పీసీబీ నిబంధనలకు తీసుకువచ్చిన సవరణలను సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ గణేష్ మూర్తి కళాకార్ వెల్ఫేర్ అసోసియేషన్ మరో ఎనిమిది మంది గతేడాది దాఖలు చేసిన వ్యాజ్యాలపై విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

నోటరీ స్థలాలను రెగ్యులరైజ్ చేయవద్దు : హైకోర్టు

నోటరీ జాగాలు, ఆ జాగాల్లోని ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలనే జీవో నెంబర్ 84 అమలుపై హైకోర్టు స్టే విధించింది. జీవో చట్ట వ్యతిరేకంగా ఉందని అభిప్రాయపడిన హైకోర్టు స్టే ఉత్తర్వులను జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఆ జీవో అమలును నిలిపేస్తున్నట్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ శ్రవణ్‌కుమార్‌ల డివిజన్ బెంచ్ సోమవారం చెప్పింది. 'ఆ జీవోలోని సెక్షన్ తొమ్మిదికి భిన్నంగా ఉంది. జీవోలోని 10వ నిబంధన ప్రాపర్టీ ట్రాన్సఫర్ యాక్ట్-1882, స్టాంపులు-రిజిస్ట్రేషన్ యాక్ట్-1989లకు విరుద్ధం. నోటరీతో కొనుగోలు చేసిన స్థలాల క్రమబద్ధీకరణ చేయొద్దు. ఈ మేరకు ఈఏడాది జులై 26న ప్రభుత్వం జారీ చేసిన జీవోనెంబర్ 84పై స్టే విధిస్తున్నాం' అని చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ ఎన్‌వి శ్రవణ్‌కుమార్‌ల డివిజన్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జీవోనెంబర్ 84ను కొట్టేయాలని కోరుతూ భాగ్యనగర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ వేసిన పిల్‌పై విచారణను వాయిదా వేసింది. ఆ జీవో వల్ల నోటరీ పేరుతో ఇతరుల జాగాలు, ఇండ్లను కూడా రెగ్యులరైజ్ చేసుకునే ప్రమాదముంటుందనీ, ఫలితంగా సివిల్ వివాదాలు పెరుగుతాయనీ, వెంటనే జీవోను కొట్టేయాలని పిటిషనర్ లాయర్ వాదించారు. నిషిద్ధ భూముల విషయంలో అన్ని జాగ్రత్తలూ తీసుకునీ, వాటిని క్రమబద్ధీకరణ చేయకుండా చర్యలు తీసుకుని పేదలకు, ఏళ్ల తరబడి ఉన్న వాళ్లకు న్యాయం చేసే విధంగా జీవో ఇచ్చామని ప్రభుత్వం చెప్పింది. వాదనల తర్వాత హైకోర్టు స్టే ఇచ్చి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

సింగరేణి ఎన్నికలను వాయిదా వేయబోం : హైకోర్టు

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను వాయిదా వేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల నిర్వహణకు మరికొంత సమయం ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం వేసిన పిటిషన్‌ను కొట్టేసింది. గత నాలుగేండ్లుగా సంఘానికి ఎన్నికలు జరగలేదని గుర్తు చేసింది. గతంలో ఆదేశించిన మేరకు అక్టోబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలని జస్టిస్ బి విజయసేన్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నాలుగేండ్లుగా గుర్తింపు సంఘం లేకపోవడంతో కార్మికులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారని సంఘం తరవు లాయర్ చేసిన వాదనను సమర్థించింది.

తెలంగాణ వర్సిటీలు అంతర్జాతీయ ఖ్యాతి పొందాలి



- పూర్వ విద్యార్థులు పారదర్శకంగా సేవలందించాలి : అల్యూమ్ని కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి పొందాలని వర్సిటీల చాన్సలర్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆకాంక్షించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో చాన్సలర్ కనెక్ట్ అల్యూమ్నీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తాను తమిళనాడుకు చెందినా ఇక్కడ గవర్నర్ అయ్యాక ప్రజలతో బంధం పెరిగిందని చెప్పారు. అంతర్జాతీయ వర్సిటీల గురించి ఎలా మాట్లాడుకుంటున్నారో తెలంగాణ విశ్వవిద్యాలయాల ప్రగతి గురించి గొప్పగా చెప్పుకోవాలని అన్నారు. తెలంగాణ వర్సిటీలు విదేశీల విశ్వవిద్యాలయాల కంటే మెరుగైన ప్రతిభను కనబర్చాలని సూచించారు. ఉన్నత విద్యలో దేశంలోనే తెలంగాణ ఖ్యాతి గురించి మాట్లాడుకోవడమే తన కల అని అన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో మరిన్ని వసతులు కల్పించాల్సిన అవసరముందన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తే మెరుగైన ఫలితాలు సాధించడానికి వీలవుతుందని చెప్పారు. రాష్ట్రంలోని విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ ఉందన్నారు. రాజ్‌భవన్‌లో ఏ కార్యక్రమం నిర్వహించినా విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరవుతారనీ, ఉత్తమ ప్రతిభను కనబరుస్తారని వివరించారు. అల్యూమ్నీ కనెక్ట్ మంచి కార్యక్రమమనీ, దీనివల్ల మారుమూల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. పూర్వ విద్యార్థులు పారదర్శకంగా వారు చదివిన విద్యాసంస్థలకు సేవలందించాలని కోరారు.

అల్యూమ్నీ ఆవిష్కరణలకు సంబంధించి వీసీలు, ప్రముఖ విద్యావేత్తలతో మూల్యాంకనం కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలను పరిగణనలోకి తీసుకుని అల్యూమ్నీ చేసిన సేవలను గుర్తించి వచ్చేనెల 10న కార్యక్రమాన్ని నిర్వహించి వారిని సన్మానించాలని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు అన్ని రకాల సమాచారం అందించేందుకు డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చామని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీసీలు సిహెచ్ గోపాల్‌రెడ్డి, ఎస్ మల్లేశం, లక్ష్మీకాంత్‌రాథోడ్, ప్రిన్సిపాళ్లు, ప్రముఖ విద్యావేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలపై స్టే ఎత్తేయించండి

- మంత్రి హరీశ్‌రావుకు టీఎంఎస్టీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలపై ఉన్న స్టేను ఎత్తేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావు, రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని వేర్వేరుగా సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, సహాధ్యక్షులు ఎల్లయ్య కలిసి వినతిపత్రం సమర్పించారు. తమకు పదోన్నతులు కల్పించాలని కోరారు. మోడల్ స్కూల్ టీచర్లకు డెత్ గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్ వర్తింపచేయాలని సూచించారు. పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని తెలిపారు. 2013 నుంచి 2018 వరకు రావాల్సిన సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్లను విడుదల చేయాలని కోరారు. మంత్రి హరీశ్‌రావు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లీం, క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేసింది. 2023 - 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2,200.33 కోట్లను కేటాయించింది. ఆర్థిక చేయూతకోసం పథకాల రూపల్పన చేసింది. విదేశాలలో చదువుకునే మైనారిటి విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్ పేరిట ప్రోత్సాహకాలు అందిస్తోంది. మైనారిటీ యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు తెలంగాణ స్టేట్ మైనారిటీ స్టడీ సర్కిళ్లను నిర్వహిస్తోంది. షాదీ ముబారక్ పేరిట ముస్లీం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు గడిచిన 9 ఏండ్లలో 2.68 లక్షల మందికి రూ. 2,258.17 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. క్రిస్టియన్ మైనారిటీలకు భవనాన్ని నిర్మించుకునేందుకు ఉప్పల్ భగాయత్‌లో 2 ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి అయ్యే నిధులను సమకూర్చింది. ఆర్థిక స్థితిగతుల కారణంగా ముస్లీం మైనారిటీలు వారి ఆడపిల్లల వివాహాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం షాదిముబారక్ స్కీం ను ప్రకటించింది.

తగిన విధంగా నిధులు విడుదల చేసింది. నిరుద్యోగ సమస్యతో సతమత మవుతున్న మైనారిటి యువతకు చేయుత నిచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసింది. నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు 204 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్చింది.

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే మైనారిటీ యువకుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్కీమ్ ను ప్రవేశపెట్టింది. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషనరేట్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడి నుండి రాష్ట్ర స్థాయి అధికారులు సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తారు. ముస్లిం అనాథలకోసం హైదరాబాదులో రూ.39 కోట్లతో అనీస్ ఉల్ ఘుర్బా భవనాన్ని నిర్మిస్తున్నది. ముస్లింల పవిత్ర దర్గా రాజస్థాన్ లోని అజ్మీర్ వద్ద తెలంగాణనుంచి సందర్శనకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రుబాత్ (అతిథి గృహం) నిర్మించేందుకు రూ. 5 కోట్లు కేటాయించింది. ముస్లింల ప్రార్థనా స్థలాలు అయిన మసీదులు, మదర్సాల్లో ఉండే ఇమామ్, మౌజమ్ లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ. 5వేల గౌరవ వేతనాన్ని 10 వేల మందికి అందిస్తున్నదని సమాచార పౌరసంబంధాల శాఖ తెలిపింది.

గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆనంద్ గౌడ్..?

ఖరారు చేసిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని గోషా మహల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మునుకుంటల్ల ఆనంద్ గౌడ్ బరిలోకి దిగనున్నారు. సీఎం కేసీఆర్ ఆయన పేరును దాదాపు ఖరారు చేసినట్టు తెలిసింది. త్వరలో ప్రకటించబోయే రెండో జాబితాలో ఆనంద్ గౌడ్ పేరు ఉండబోతోందని సమాచారం. రద్దయిన మహారాజ్‌గంజ్ నియోజకవర్గంతోపాటు ఇప్పటి నాంపల్లి, గోషామహల్ నియోకవర్గాల్లో ఆనంద్‌కు గట్టి పట్టుందని అధికార పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయా నియోజకవర్గాల్లో గత 22 ఏండ్ల నుంచి ఆయన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల్లో మంచి పేరును సంపాదించుకున్నారని తెలిపాయి. ఈ క్రమంలోనే ఆయన పేరును సీఎం ఖరారు చేసినట్టు పాతబస్తీకి చెందిన ఓ సీనియర్ నాయకుడు తెలిపారు.

కుంభం ఘర్‌వాపసీ....?

- రేవంత్‌తో అనిల్ కుమార్ రెడ్డి భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్‌ను కాదని గులాబీ పార్టీలో చేరిన వెళ్లిన యాదాద్రి-భువనగిరి డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తిరిగి సొంతగూటికి చేరారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రేవంత్ నివాసంలో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ ఆయన్ను కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలని ఆహ్వానించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో విభేదాల కారణంగా అనిల్ కుమార్ రెడ్డి ఈ ఏడాది జూలై 24న ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆగస్టులో ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో భువనగిరి నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికే ఆ పార్టీ మరోసారి అవకాశం కల్పించింది. దీంతో అనిల్ కుమార్ రెడ్డి అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలోనే ఆయన తిరిగి కాంగ్రెస్‌లో చేరుతారనీ, ఆ మేరకు ఆ పార్టీ ముఖ్యనేతలతో ఆయన సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం జరిగింది. ఆ ప్రచారాన్ని ఆయన ఖండిస్తూ వస్తున్నా ....తాజాగా ఆయన తిరిగి సొంతగూటికి చేరడం ఖాయమైంది.

కృషి బ్యాంకు డైరెక్టర్ అరెస్టు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

చాలా కాలం నుంచి పరారీలో ఉన్న కృషి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పుస్తకాల శ్రీధర్‌ను ఎట్టకేలకు సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్ తెలిపిన వివరాల ప్రకారం.. 2001లో కృషి అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు యాజమాన్యం డిపాజిటర్ల నెత్తిన కోట్ల రూపాయల కుచ్చుటోపిని తొడిగి బిచాణా ఎత్తివేసింది. ఆ సమయంలో డిపాజిటర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ మహంకాళీ పోలీసు స్టేషన్లు కేసును నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. కృషి బ్యాంకు చైర్మెన్ కొసరాజు వెంకటేశ్వర్‌రావుతో పాటు ఇతర డైరెక్టర్లు డిపాజిటర్లకు సంబంధించిన రూ. 36 కోట్ల మేరకు చెల్లింపులు నిలిపివేసి పరారీకావటం జరిగింది. ఈ కేసును దర్యాప్తునకు స్వీకరించిన సీఐడీ అధికారులు ఎట్టకేలకు కొందరు డైరెక్టర్లతో పాటు చైర్మెన్ కొసరాజు వెంకటేశ్వర్‌రావును కూడా అరెస్టు చేశారు. అటు తర్వాత పుస్తకాల శ్రీధర్ అనే డైరెక్టర్ కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. దీంతో అతని అరెస్టుకు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు నుంచి మూడేండ్ల క్రితం అరెస్టు వారెంటు జారీ అయింది. ఈ మేరకు రంగంలోకి దిగిన సీఐడీ ఎస్పీ రామిరెడ్డి నేతృత్వంలోని ఎస్‌టీడబ్ల్యూల జారీల బృందం ఎట్టకేలకు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో శ్రీధర్‌ను అరెస్టు చేసింది. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండుకు తరలించింది.

జీవో 142 రద్దు చేయాలి

- కలెక్టరేట్ల ముందు ధర్నాలు
- సమ్మె నోటీసుల అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీవో 142ను రద్దు చేయాలని జీవో 142 రద్దు పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం 33 జిల్లాల్లోని కలెక్టరేట్ కార్యాలయాల ముందు వైద్యారోగ్యశాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్, అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ధర్నాలను నిర్వహించారు. అనంతరం సమ్మె నోటీసులను అందజేశారు. జీవో 142 రద్దు పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ సభ్యులు కె.యాదానాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. 33 జిల్లాల్లో ధర్నాలు విజయవంతమయ్యాయని తెలిపారు. ఈ జీవో అమలైతే నాలుగు వేల పోస్టులు రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. మానవ వనరుల హేతబద్దీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్యారోగ్య సేవలు అందించేందుకు చేయాలని సూచించారు. ఇప్పటికైనా బేషజాలకు పోకుండా 142ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాల్లో కె.యాదానాయక్ (వరంగల్ జిల్లా), బి.వెంకటేశ్వర్ రెడ్డి, రాబర్ట్ బ్రూస్, జి.రాజశేఖర్, రామలక్ష్మిలతో పాటు ఆయా జిల్లాల్లో నాయకులు, అన్ని క్యాడర్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫార్మసిస్టులకు కెమిస్టకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలి



నవతెలంగాణ-చైతన్యపురి

ఫార్మసిస్టులకు, కెమిస్టకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, రంగారెడ్డి జిల్లా కెమిస్ట్ , డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డా. పెండెం కృష్ణకుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా సొంతంగా షాపు నడిపిస్తున్న ఫార్మసిస్ట్ లకు, మహిళా ఫార్మసిస్ట్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లా డుతూ కరోనా కష్టకాలంలో , ప్రతి రోజు ఎలాంటి సెలవు తీసుకోకుండా విధులు నిర్వహిస్తున్న ఫార్మసిస్ట్లకు, కెమిస్ట్లకు అభినందనలు తెలిపారు. ఎటువంటి విపత్కర సమయములో కూడా ప్రాణాలకు తెగించి సెలవు దినాలు లేకుండా విధులు నిర్వహిస్తున్న వారి సేవలు చాలా గొప్పవి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఫార్మాసిస్ట్ లను ఘనముగా సత్కరించారు.

అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న



నవతెలంగాణ-సంతోష్ నగర్

జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ చైర్మెన్ బబ్లు సింగ్, డి. ఆల్టో, ఆర్గనైజేషన్ దర్శన్, వినోద్, సాగర్, బాబ్జి, ఆసీస్ పండిత్, ఆకాష్, విశాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతలు చైర్మెన్ బబ్లు సింగ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన అన్నదానంలో 500 భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు సభ్యులు మాట్లాడుతూ ఆది దేవుని వద్ద మహా అన్నదానాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంద న్నారు. దాతలకు ఆ గణనాధుని ఆశీస్సులు ఉండాలని ఆలయకమిటీ సభ్యులు కోరుకున్నట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భక్తులు, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ. 52 కోట్లతో ఫతుల్లగూడ-పీర్జాదిగూడ వంతెన

- రాష్ట్ర మునిసిపల్ శాఖ, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్
- ఫతుల్లగూడా- పీర్జాదీగూడ బ్రిడ్జికి మంత్రి శంకుస్థాపన



నవతెలంగాణ- నాగోల్

హైదరాబాద్ నగరానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చిన నది మూసీ నది అని..అత్యధికంగా ఆదాయ వనరులున్న హైదరాబాద్ మహా నగరాన్ని అభివృద్ధి పరుచు కుంటే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర మునిసిపల్ శాఖ, ఐటీ శాఖల మంత్రి కె .తారక రామారావు అన్నారు. నాగోల్ డివిజన్లోని ఫతుల్లగూడ నుంచి పీర్జాదిగూడ వరకు మూసీ నదిపై చేపట్టిన నూతన వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో సోమవారం మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూసి నదిపై రూ. 545 కోట్ల వ్యయంతో 15 బ్రిడ్జిల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఫతుల్ల గూడ నుండి పీర్జాదిగూడ వరకు రూ. 52 కోట్లతో నూతన వంతెన నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తున్నామని పేర్కొన్నారు. 100 శాతం మురుగునీటి నీటి శుద్ధి చేసుకునేలా ఎస్టీపీ లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక్కొక్క సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసి మూసీలోకి పూర్తిస్థాయి శుద్ధి చేసిన నీటిని వదిలేసి సుందరీకరణ పనులలో వేగవంతం పెంచుతామని తెలిపారు. ప్రతిరోజు 2 వేల మిలియన్స్ లీటర్ల కెపాసిటీల గల ఎస్టీపీలను నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. మూసీ నదిపై ఒక్కొక్క ఎస్టీపీలను పూర్తిచేసి వంతెనలను కడుతు న్నామని.. వంతెనలు కట్టడంలో ఎక్కడలేని విధంగా అధనా ధనమైన డిజైన్లతో, శాశ్వతంగా, దీర్ఘకాలికంగా ఉండేలా రూ. 545 కోట్లతో శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. 160 కిలోమీటర్ల ఓఆర్ఆర్ చుట్టూ తిరగకుండా మూసినది మీదుగా వెళ్లే విధంగా వంతెనలను నిర్మిస్తున్నామని దీంతో సమయ భారం, దూరం తగ్గుతుందని అన్నారు.

నాగోల్ నుంచి ఎల్బీనగర్కు, ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్ పేట వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పిస్తామని, 118 జీవోలో లోసుగులను, ఓపెన్ ప్లాట్ల సమస్యలను పరిష్కరిస్తామని, హస్తినా పురం డివిజన్లోని జడ్పీ రోడ్డు విస్తరణలో ఎవరూ నష్టపోకుండా మరోసారి సమీక్షిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ ఎన్డీపీ రెండో విడతలో మరో రూ. ఐదు వేల కోట్లతో పనులను చేపడతామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో మౌలిక వసతు లను, శాంతి భద్రతలను కల్పిస్తే నగరంలోని ప్రజలు సుభిక్షంగా ఉంటార న్నారు. పనిచేసే నాయకులకు, పాలకులకు సహకరించి రాష్ట్ర మరింత అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి కోరారు. నిరంతరం అభివద్ధి, నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కషి చేసే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉండడం ఎల్బీనగర్ ప్రజల అదష్టమని ఆయన పేర్కొన్నారు.

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్ల సమస్యను 118 జీవో ద్వారా 18 వేల కుటుంబాలకు ఊరట కలిగించారని ఇంకా 118 జీవోలు కొన్ని లోసుగులు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని మంత్రి దృష్టికి తెచ్చారు. ఫతుల్లాగూడలోని అటవీశాఖ భూమిలో కేసీఆర్ నామకరణంతో పార్కును ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ , యోగా షెడ్లతో పాటు దేశమంతా ఆకర్షించే విధంగా పర్యాటక కేంద్రంగా రూపొందిం చేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్ గుప్తా, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్, సంబంధిత ఉన్నతాధికారులు, రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా, మాజీ కార్పొరేటర్లు ,డివిజన్ల అధ్యక్షులు ,వలు విభాగాల కమిటీ చైర్మెన్లు ,ధర్మకర్తలు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవో 142ను రద్దు చేయాలి : జేఏసీ



- హైదరాబాద్ డీఎంఅండ్హెచ్ఓ ఆఫీసు ఎదుట ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ ఏడాది ఆగస్టు 22వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 142ను రద్దు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ జాయింట్ యాక్షన్ ఈ నెల 20న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్లోని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. అనంతరం డీఎంఅండ్హెచ్ఓ డాక్టర్ వెంకటికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ చీకట్లో తయారు చేసిన జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్వైజర్ సిబ్బందిని అన్ని కార్యాలయాల్లో సమాన నిష్పత్తిలో నియమించకుండా కేవలం కొన్ని జిల్లాలకే పరిమితం చేసి మిగతా జిల్లాలను మర్చిపోయారన్నారు. హైదరాబాద్లో ఉన్న 56 పీహెచ్ఎన్ పోస్టులు, ఆరు సబ్ యూనిట్ ఆఫీసర్స్ను తీసుకెళ్లి వేరే జిల్లాలకు మార్చారని తెలిపారు. మలేరియా నివారణ కోసం ఆరుగురు ఎంటమాలజిస్టులు ఉంటే అందులో ఒక్క జోన్ను నలుగురిని కేటాయించి, మిగతా ఇద్దరిని ఇతర జిల్లాలకు పంపించేస్తున్నారని చెప్పారు. పీహెచ్సీల్లో ఉన్న సీనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్లను తొలగించి దాదాపు 4వేల పోస్టులను తీసేశారని తెలిపారు. దాదాపు 1700 మందిని సూపర్ న్యూమరీ కింద ఉంచినట్టు తెలిపారు. 142జీవోను శాస్త్రీయ బద్ధంగా తయారు చేయలేదన్నారు. వైద్యుల డ్రాయింగ్ పవర్స్ను తీసేసినట్టు తెలిపారు. పీఎంహెచ్ విద్యార్హత ఉన్న వారికి డీఎంఅండ్హెచ్ఓగా అవకాశం ఇవ్వాలని 10 పోస్టులను క్రియేట్ చేసినట్టు తెలిపారు. వీటన్నింటినీ సరి చేయాలని, లేదంటే రానున్న వారం రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వెంకటేశ్వర్రెడ్డి, పీహెచ్ఎన్, నర్సింగ్ అసోసియేషన్ నాయకురాలు రామలక్ష్మి, వేణు గోపాల్, బ్రూస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు అభినందనీయం



- డీసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-తుర్కయాంజల్

కాలనీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని మహేశ్వరం డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ చింతమనేని శ్రీనివాస్ అన్నారు. గణేష్ నగర్ ఫేస్ 2లో కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏడు కొండల్ యాదవ్, తగరం సత్యనారాయణల ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీసీపీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పెరుగతున్న జనాభకు అనుగుణంగా పోలీస్ ల తో పాటు మీరు కూడ పని చేసినప్పుడే క్రైమ్ జరుగకుండా అరికట్టవచ్చునన్నారు. గడిచిన మూడేండ్ల నుంచి దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు బాగా తగ్గిపోయాయని, దానికి భిన్నంగా ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటికి గహిణి లు ఎక్కువగా మోసపోతున్నారని అన్నారు. ఆన్ లైన్ మోసల పట్ల గృహిణులతో పాటు అందరూ అప్రమత్తం కావాలని సూచించారు. అంతర్ రాష్ట్ర దొంగలు కొత్త పంథాను ఎంచుకొని దొంగతనలకు పాల్పడుతున్నారని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసుకోవడం ద్వారా వాటిని అరికట్టవచ్చున్నారు. కాలనీ అసోసియేషన్లు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మీకు రక్షణ కల్పిచడంలో నిరంతరం పోలీసులు అందుబాటులో ఉంటరాన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సీఐ శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్ నాయకులు రొక్కం చంద్రశేఖర్ రెడ్డి, సెక్టార్ ఎస్ ఐ కష్ణయ్య, కాలనీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, నాయకులు రమణా రెడ్డి, శివకుమార్ నాయక్, శ్రావణ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, సాయి రెడ్డి రాంరెడ్డి, మోహన్, రాజిరెడ్డి, సంతోష్ రెడ్డి, శరత్ యాదవ్, లచ్చిరామ్ నాయక్, కాలనీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి



- తెలంగాణ బీసీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణ మోహన్ రావు

నవతెలంగాణ-సంతోష్ నగర్

ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకుళ భరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. కుర్మాగూడ డివిజన్ మాదన్నపేట్, సైదాబాద్ ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదంను భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, దశరథ్ లక్ష్మి, వీరేందర్ యాదవ్, నిరంజన్ యాదవ్, జన పాల మధు మోహన్ కృష్ణ, చైర్మెన్ ముఖ్య అతిథిగా విచ్చేసి అనువంశిక ఆయుర్వేదం వైద్యులు పోదలి చిన్నరాజు నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు చైర్మెన్కు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల ఆయుర్వేదం వైద్యం ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చేందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

గణనాథున్ని దర్శించుకున్న లచ్చిరెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన నగర్, టీచర్స్ కాలనీ ఫేస్ 3,బాలాజీ నగర్, ఎస్ కే డి నగర్, విజయపురి కాలనీ ఫేస్ 2, స్నేహమై నగర్, భవాని ఎంక్లేవ్, గాయత్రీ నగర్ ఫేస్ 3, వివేకానంద స్టాచ్యూ, కాప్రాయి చెరువు, బృందావన్ మెడోస్, జెక్కిడి నగర్ కాలనీ, వైదేహి నగర్ కాలనీ లో నెలకొల్పిన వివిధ గణనాథులను మొద్దు లచ్చి రెడ్డి దర్శించుకున్నారు. అలాగే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాతవాహన కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, విజయపురి కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు శర్మ, ఎస్ కే డీ నగర్ కాలనీ గౌరవాధ్యక్షులు రఘురాం నేత, బాలాజీ నగర్ అధ్యక్షులు లచ్చిరెడ్డి, భవాని ఎంక్లేవ్ అధ్యక్షులు నర్సిరెడ్డి, బృందావన్ విడోస్ కాలనీ అధ్యక్షులు శివశం కర్, శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్, సౌభాగ్య నగర్ కాలనీ నందకిషోర్, గాయత్రి నగర్ ఫేస్ 3 అధ్యక్షులు రాజు గౌడ్ ,జక్కిడి నగర్ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణకు ఆహ్వానం

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని వారి కార్యాలయంలో కలిశారు. కాలనీలో నెలకొల్పిన గణనాథుని వద్ద నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి తప్పనిసరిగా రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు శ్రీశైలం, సోమయాజులు గౌడ్, వెంకటేష్, పెద్దయ్య రమేష్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



టికెట్ ఎవరికిచ్చినా కాంగ్రెస్ గెలుపునకు పని చేస్తాం



- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ - మీర్పేట్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మహేశ్వరం అసెంబ్లీ టికెట్ ఎవరికి ఇచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి వివిధ పత్రికలలో, టీవీలలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినట్టు వార్తలు వస్తున్నాయి... అది అవాస్తవం అన్నారు. ఏఐసీసీ, అసెంబ్లీ అభ్యర్థులు స్క్రీనింగ్ కమిటీ సభ్యులు ఇంకా ఫైనల్ చేయలేదని, రాష్ట్రంలో ఏ ఒక్క అసెంబ్లీలో అభ్యర్థిని ప్రకటించలేదని తెలిపారు. కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు, ప్రజలు అయోమయానికి ఎట్టి పరిస్థితుల్లో గురికాకూడదని మన పార్టీ కార్యకర్తలు అందరూ ఏకతాటిపై ఉండి అధిష్టానం టికెట్ ఎవరికి కేటాయించిన పార్టీ గెలుపు కోసం అందరం కృషి చేయాలని సూచించారు. టికెట్ అధిష్టానం పరిధిలోనిదని.. ప్రియతమా నాయకుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పార్టీ పెద్దలు నిర్ణయిస్తారని తెలిపారు. రాబోయేది కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరం నిరంతరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆశావాహులు చాలా మంది ఉన్నారని.. ఎవరికి వచ్చిన అందరం కలిసి కట్టుగా పనిచేయాలి కోరారు. అసత్య ప్రచారం చేసుకోవడం వలన పార్టీకి, పార్టీని నమ్ముకున్నా కార్యకర్తలకు, నాయకులకు ఇబ్బంది జరుగుతుందని పేర్కొన్నారు. అధిష్టాన నిర్ణయాన్ని తప్పకుండా శిరసావహిస్తూ అందరూ కలిసికట్టుగా పనిచేసి మహేశ్వరం గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవే సేందుకు మనందరం కషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి, దీప భాస్కర్ రెడ్డి, కొత్త మనోహర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కందుకూరు, మహేశ్వరం, మండలాల అధ్యక్షులు, తుక్కుగూడ జలపల్లి మున్సిపల్ అధ్యక్షులు, మీర్ పేట్, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఆర్.కె.పురం సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి



- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి

నవతెలంగాణ-బడంగ్పేట్

అంగన్వాడీల సమస్యలని పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడి టీచర్ల సమస్యల పరిష్కారం చేయటంలో అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా కీసర నర్సిరెడ్డి,జిల్లా నాయకులు ఎరుపూల నర్సిహ్మలు ఆధ్వర్యంలో బాలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మానవహారంతో పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నేటికీ సమ్మె ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వము తన మొండి వైఖరి విడనాడటం లేదన్నారు. బాలాపూర్ చౌరస్తాలో కనీస వేతనం రూ.26 వేల వేతనం ఇవ్వాలని పెండింగ్ టీఏ, డీఏ లను వెంటనే విడుదల చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి ఎల్లయ్య, సుకన్య కుమారి, రేణుక, నీలమణి, గౌరీ, సత్తెమ్మ, జానకమ్మ, సరిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో వైశ్యులకు అవకాశం కల్పించాలి

- వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలి
- కాచం సత్యనారాయణ గుప్త

నవతెలంగాణ-చైతన్యపురి



'స్వాతంత్ర్యం వచ్చిన నాటి రోజుల్లో పల్లెల్లో ఏదైనా సమస్య వచ్చిందంటే సబ్బండ వర్గాల వారందరికీ మొదటగా గుర్తుకు వచ్చేది వైశ్యుల ఇల్లులే. ఎందుకంటే ఆపదలో ఉన్నవారికి కావాల్సిన ఆర్థిక సహాయంతో పాటు అండగా ఉండేది వైశ్యులే అని చాలా మంది పెద్దలు చెప్పిన సందర్భాలు మన కండ్లముందు ఉన్న వాస్తవం. ఆనాడు వైశ్యులు రాజకీయ,ఆర్థిక,వ్యాపార, విద్యాపరంగా ఉన్నతమైన స్థానంలోనే ఉన్నారు. కానీ ఈనాడు వైశ్యుల పరిస్థితి పూర్తిగా విభిన్నంగా మారింది. ఒక్కమాటలో చెప్పాలంటే శాసించే స్థాయి నుంచి యాచించే స్థాయికి దిగజారిపోయారు అని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి పరిస్థితి ఏర్పడటానికిగల కారణాలను వైశ్య జాతి సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మా గాంధీ, విప్లవవాదిగా ప్రసిద్ధి పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు దర్శి చెంచయ్య, సోషలిస్టు ఉద్యమ నాయకుడు రామ్ మనోహర్ లోహియా, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం ప్రాణత్యాగం చేసిన పోరాయోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీతో కలిసి పాల్గొన్న పోరాటయోధుడు,తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమ ఫలితాలను కళ్లారా చూసిన మహానియుడు తెలంగాణ గాంధీ భూపతి క్రిష్ణమూర్తి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జైని మల్లయ్య గుప్త లాంటి పోరాటయోధులను అందించిన చరిత్ర వైశ్య జాతిది. అంతేకాదు మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఇద్దరు వైశ్య విద్యార్థులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. ఇంతటి రాజకీయ ఘనకీర్తి కలిగిన వైశ్యులు.. నేడు రాజకీయ రంగంలో అధమ స్థానంలో ఉన్నారు.

ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చట్టసభల్లో వైశ్యుల ప్రాతినిధ్యం రెండంకెల సంఖ్యలో ఉండేది. అందులోనూ తెలంగాణ ప్రాంతానికి చెందిన వైశ్యులకు చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో, స్థానిక సంస్థల్లో అత్తెసరు అవకాశాలు మాత్రమే కల్పించారు. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైశ్యులకు అవకాశం కల్పించలేదు. బీజేపీ మాత్రం 2018 ఎన్నికల్లో రెండు పార్లమెంట్, మూడు శాసన సభ స్థానాలను కేటాయించింది. ఇక్కడ ఒక విషయం మాత్రం స్పష్టంగా చెప్పాలి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఒక్కొక్కరి చొప్పున అవకాశం కల్పించారు. నామినేటెడ్, స్థానిక సంస్థల్లో వైశ్యులకు గత ప్రభుత్వాలకంటే అధిక ప్రాధాన్యతను ఇచ్చారు. శాసనాలు చేసే చట్టసభల్లో మాత్రమే వైశ్య జానాభా దామాషా ప్రకారం కల్పించాల్సిన వాటా కల్పించడంలేదు అనేది స్పష్టంగా కనిపిస్తోంది. ఏ కులానికైన చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించినప్పుడు మాత్రమే ఆ కులానికి రాజకీయంగా న్యాయం జరిగిందని చెప్పవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా సబ్బండ వర్గాల ప్రజల ఆర్థిక పరిపుష్టి పెంచెందుకు అనేక రకాల సంక్షేమ పథకాలను అందజేస్తోంది. ఇది చాలా మంచి పరిణామం. కానీ వైశ్యుల విషయంలో బీఆర్ఎస్ సర్కారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఎందుకుంటే ఈ రోజు తెలంగాణలో అన్ని వర్గాల కులవత్తుల కంటే వైశ్యుల కుల వత్తైన వ్యాపార రంగం చాలా ప్రమాదకర స్థితిలో ఉంది. గత 25 సంవత్సరాల క్రితం గంజి రాజమౌళి గుప్త ఆధ్వర్యంలో ఆర్యవైశ్య శంఖారావం నిర్వహించారు. ఆ తర్వాత నుంచి నేటి వరకు 100 సంవత్సరాలపై చరిత్ర కలిగిన పెద్ద పెద్ద సంఘాలు కూడా ఎలాంటి రాజకీయ కార్యక్రమం చేపట్టిన సందర్భాలు లేవు అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. మరోసారి వైశ్యులలో రాజకీయ చైతన్యం తీసుకవచ్చెందుకు వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదిన హైదరాబాద్ లో వైశ్య గర్జన నిర్వహించబోతోంది.

ఇప్పటికైన రాష్ట్ర సర్కారు వైశ్యుల సంక్షేమ కోసం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని వైశ్యులకు వర్తింపచేయాలి. అలాగే వైశ్యకమిషన్ ఏర్పాటుతోపాటు ప్రభుత్వ పాలనలో వైశ్యులకు తగిన అవకాశాలు కల్పించాలి. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వైశ్య జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం కల్పించాలని వైశ్య వికాస వేదిక డిమాండ్ చేస్తోంది.'

-కాచం సత్యనారాయణ గుప్త

ఆర్యవైశ్య కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి



- మంత్రికి ఉప్పల శ్రీనివాస్ గుప్త వినతి

నవతెలంగాణ-నాగోల్

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి హరీశ్ రావుకు హైదరాబాద్లో సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని వారికి ఆర్యవైశ్య కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్తో చర్చించి త్వరలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆర్యవైశ్యులకు ఉప్పల్ భగాయత్ లో ఐదు ఎకరాల భూమిని ఇచ్చి అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ ఆర్యవైశ్య కార్పొరేషన్ కచ్చితంగా ఇస్తారని శ్రీనివాస గుప్తా, రాజమౌళిలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్ర శేఖర్, కోశాధికారి కొడిప్యాక నారాయణ,కటకం శ్రీనివాస్,ఐ వీ ఎఫ్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కట్టా రవి,ఐవీఎఫ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి శ్రీనివాస్, ఐవీఎఫ్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు అయిత నాగరాజు, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్,సిద్ది బిక్షపతి పాల్గొన్నారు

చట్టాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్మెట్

రాష్ట్ర న్యాయ అధికార సంస్థ ఆదేశాలను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు అబ్దుల్లాపూర్ మెట్, హయత్ నగర్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అబ్దుల్లాపూర్మెట్ రైతు వేదిక ప్రాంగణంలో రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి డి. ఇందిర ముఖ్యఅతిథిగా హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ విడుదల చేసిన రైతులకు ఇవ్వబడిన భూమి, వ్యవసాయ సంబంధిత చట్టాలు, పథకాల గురించి సవివరంగా వివరించారు. ప్రతీ ఒక్కరు ఈ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రంగారెడ్డి , రంగారెడ్డి జిల్లా రైతు అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ కిరణ్ కుమార్, మండల రైతు కన్వీనర్ బల్ దేవ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే పురం డివిజన్ మార్గదర్శి కాలనీ రోడ్ నెంబర్ 6 శివ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహిద్. ఈ కార్యక్రమంలో నవీన్ ,ప్రధాన కార్యదర్శి సిద్ధగోని వెంకటేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు ముచ్చింతల జగన్, పబ్బు శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చైతన్యపురి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | సెప్టెంబర్ 26 . 2023 | www.navatelangana.com

ఫుడ్‌కోర్టు, టీ స్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి



నవతెలంగాణ-కాప్రా
చర్లపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో శ్రీ బంగారు రేణుకా ఎల్లమ్మ తల్లి ఫుడ్ కోర్టు, టీ స్టాల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, నిర్వాహకులు అరవింద్, ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు నాగేందర్, రాధాకృష్ణ, నవీన్ రెడ్డి, శ్యామ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



మన్సూరాబాద్‌లోని మధురానగర్‌లో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే.భూపాల్‌రెడ్డి, వెంకటేశ్, కుమారస్వామి, సంతోష్, రఘు, రామలింగం పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశా వర్కర్లకు రూ.18వేలు చెల్లించాలి



నవతెలంగాణ-కాప్రా
రాష్ట్రంలోని ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ఆశావర్కర్లు సీఐటీయూ కమలానగర్ ఆఫీసు నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ ధర్నాకు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శ ఎం. రేవతి, కల్యాణి, హేమలత హాజరై మాట్లాడుతూ.. ఆశా కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జ. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక విధానాలు మానుకోవాలన్నారు. ఇప్పటికే అంగన్వాడీ, గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించకపోతే అన్ని సంఘాలతో కలిపి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆశా కార్మికులకు ప్రమాద బీమా, ఉద్యోగంలో మరణిస్తే మట్టి ఖర్చు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఫిక్స్‌డ్ వేతనం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 ఏండ్లు దాటినా ఇవ్వడం లేదన్నారు. ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు, అంగన్వాడీ వర్కర్లకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నీకృష్ణ, సహాయ కార్యదర్శి రాజశేఖర్, ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు జయప్రద, సుమలత, ఉపాధ్యక్షురాలు వాసంతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'తాగునీటిని ఏర్పాటు చేయాలని ధర్నా'



నవతెలంగాణ-కాప్రా
కాప్రా చెరువు, చర్లపల్లి చెరువుల్లో వినాయకుడి నిమజ్జనలకు వచ్చే భక్తులకు తాగునీటిని ఏర్పాటు చేయడం లేదని రాధిక జల మండలి కార్యాలయం దగ్గర భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ధర్నా నిర్వహించారు. వెంటనే డీజీఎం సతీష్, ఏఈ స్రవంతి భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగునీరు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్, చల్ల ప్రభాకర్, డివిజన్ కన్వీనర్లు శివరామకృష్ణ, కిషోర్, నవీన్, సందీప్ యాదవ్, అప్పినాయ్, దశరథ, సురేష్, దివ్య, చిన్న, విజయ్, కిరణ, ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలు పరిసరాల శుభ్రతను పాటించాలి



- దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీతాశ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర
ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ 18వ వార్డులో "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల పరిసరాలలోని ప్రజలకు తడి,పొడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందించే విషయాలు, పలు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిసరాలలోని ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ శ్రీహరిగౌడ్, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సబిత
- ఉద్యోగభద్రత కోసం సంతకాల సేకరణ

నవతెలంగాణ-ఘట్‌కేసర్
ప్రభుత్వం అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సబిత అన్నారు. సోమవారం ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, లింగాపూర్ గ్రామాల్లో అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెపై ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీ ఉద్యోగులకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని వేతనాలు తెలంగాణలో ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఐసీడీఎస్ కేంద్ర ప్రభుత్వ స్కీం అయితే బీఆర్ఎస్ నేతలు ఎందుకు సమ్మెలో పాల్గొనడం లేదని విమర్శించారు. తమిళనాడు, పాండిచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లోని అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్స్ సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలు అర్ధాకలితో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు అనసూయ, నాగమణి, సునీత, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ధనలక్ష్మి, హెల్పర్ సుమలత, ఎస్. సౌజన్య రమ, నర్సమ్మ, శోభ, రజిత పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణే..ఆరోగ్యానికి సంరక్షణ : మేయర్ కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్
ప్లాస్టిక్‌ను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని, స్టీల్ వస్తువులనే వినియోగించుకోవాలని మేయర్ మేకల కావ్య అన్నారు. "స్వచ్ఛతాహి సేవా" కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్‌లోని డ్వాక్రా భవనంలో స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ రామలింగంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పాడు చేస్తున్న ప్లాస్టిక్‌ను వాడొద్దన్నారు. స్వచ్ఛ జవహర్‌నగర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలం దరూ సహకరించాలని కోరారు. శుభకార్యాలయాలకు స్టీల్ బ్యాంకును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, మెప్మా సీవో భార్గవి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాలికల చదువుతోనే సాధికారత

- డీహెచ్‌ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు వాసవి
- మహిళలకు హక్కులు, చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో
బాలికలను చదివిస్తేనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని డీహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు వాసవి అన్నారు. సోమవారం ఉప్పల్ మండలంలోని ఎర్రగుంటలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమంపై విద్యార్థినులు, మహిళలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు , వారి బంధువులు ప్రోత్సహించాలన్నారు. బాలికల ను చదివిస్తే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా బాలికలకు బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, గృహ హింస చట్టం, పోక్సో చట్టం, చైల్డ్ లైన్, సఖి సెంటర్, హెల్ప్‌లైన్ నెంబర్ 100, 181, 1098, 14567పై అవగాహన కల్పించారు. అలాగే పోషక మాసోత్సవాల్లో భాగంగా సామూహిక శ్రీమంతాల్లో పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత బృందం సభ్యులు సవిత, శ్రావణి, సీడీపీఓ స్వాతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతి, హెల్త్ ఆఫీసర్ కరుణశ్రీ, బస్తీ దవాఖాన డాక్టర్ అనురాధ, లోకల్ లీడర్స్ నాగేశ్వరరావు, నర్సింగ్‌రావు, పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ అశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-కీసర
మండల కేంద్రంలోని లుర్దుమాత అనాథ అశ్రమానికి గోధుమకుంట ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్ కల్చరల్ అసోసియే షన్ సభ్యులు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 75కిలోల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందజేశారు. అనాథ అశ్రమానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఆశ్రమానికి సహకరిస్తున్న కర్రె గణేష్, ఆర్.సీ.ఎం ప్రకాష్, గోధుమకుంట ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.రమేష్, ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.శివ, కోశాధికారి అజయ్ వర్మ, కమిటీ సభ్యులు కె.సునీల్ రెడ్డి, ఎన్ కోటేశ్వరరావు, కిషన్ శెట్టి, శివ ప్రసాద్‌లకు ఆశ్రమ నిర్వహకురాలు కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుల ఇండ్ల పట్టాలకు కృషి చేస్తా : కేటీఆర్



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్, నాచారం, మేడిపల్లి ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2008 సంవత్సరంలో ఇచ్చిన ఇండ్ల పట్టాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు పేర్కొన్నారు. సోమవారం ఉప్పల్ మినీ శిల్పారామం వద్ద మూసీ నదిపై నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణ పనులకు బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను ఉప్పల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలిసి ఇండ్ల పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వచ్చేది తెలంగాణ ప్రభుత్వమేనని, జర్నలిస్టులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల వెంకట్రాం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తంరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయూ ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, ఏవీ శ్రీధర్ రావు, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, సంయుక్త కార్యదర్శులు శేఖర్, దాసరాజు, సలహా దారులు కంచు శ్రీనివాస్, శ్రీహరి, కోడికంటి శ్రీనివాస్, జర్నలిస్టులు నరసింహా రెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ నదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మూసీ నదిపై నార్సింగి నుంచి గౌరెల్లి వరకు ఐదు కొత్త వంతెనలను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ మూసీ నదిపై నాలుగు లైన్‌లతో 5 వంతెనలను నిర్మించాలని యోచిస్తోంది. అందులో భాగంగా సోమవారం మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఉప్పల్ భగాయత్ వద్ద నగర మేయర్ విజయలక్ష్మి హెచ్‌ఎండీఏ అధికారులు, బండారి లక్ష్మారెడ్డిలతో కలిసి మూసీ నదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, శాంతిసాయి జన్ శేఖర్, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గంధం జోష్ణ నాగేశ్వరరావు, డివిజన్ ప్రెసిడెంట్స్ తదితరులున్నారు.



స్థానిక ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి గైర్హాజరు

మూసీ నదిపై ఉప్పల్ భగాయత్ వద్ద నిర్మిస్తున్న వంతెన శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి గైర్హాజరైయ్యారు. దీంతో అక్కడున్న గులాబీ నాయకులు ఎమ్మెల్యే హాజరు కాకపోవడంపై స్థానిక నాయకులు ఆశ్చర్యాన్ని గురయ్యారు. ఉప్పల్ ప్రధాన కూడళ్ల వద్ద ఉప్పల్ బండారు లక్ష్మారెడ్డి ఫ్లెక్సీ కనిపించాయి.

హైదరాబాద్‌లోని నోవాటేల్‌లో మిసెస్ ఇండియా తెలంగాణ-2023 గ్రాండ్ ఫినాలే ఫ్యాషన్ షో



నవతెలంగాణ-సిటీబ్యూరో
వివాహిత మహిళల కోసం అతిపెద్ద వేదిక అయిన మిసెస్ ఇండియా తెలంగాణ, మమతా త్రివేది ఆధ్వర్యంలో 2023 గ్రాండ్ ఫినాలే ఫ్యాషన్ షో హైదరాబాద్ నోవాటేల్‌లో నిర్వహించారు. ఈ మిసెస్ ఇండియా తెలంగాణ-2023 ఫ్యాషన్ షోలో రాంప్‌పై మగువలు క్యాట్ వాక్‌తో అబ్బురపరిచారు. మూడు కేటగిరీల్లో 70 మంది మగువలు పోటీ పడ్డారు. మిసెస్ ఇండియా తెలంగాణ-2023 రేణుశర్మ విజేతగా నిలిచారు. మిసెస్ ఇండియా తెలంగాణ-2023 క్లాసిక్ కేటగిరీలో డాక్టర్ శ్రావంతి గదిరాజు గెలుచారు. మిసెస్ ఇండియా తెలంగాణ-2023 సూపర్ క్లాసిక్ కేటగిరీలో డాక్టర్ విజయ్ శారద రెడ్డి గెలిచారు. ఈ ఫ్యాషన్ థీమ్ చేనేతలను ప్రోత్సహించడం, పోచంపల్లి ఇక్కత్‌లో సజనాత్మకంగా అలంకరించబడిన గ్రాండ్ ఫినాలే మోడల్స్ ర్యాంప్ వాక్ చేశారు. నేత కార్మికులకు మద్దతు ఇవ్వడం కోసమే చేనేత వస్త్రాలతో ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వహకులు మమతా త్రివేది తెలిపారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కేటీఆర్‌కు వినతి



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి కేటీఆర్‌కు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సర్వే ఆఫ్ ఇండియా సిగ్నల్ వద్ద చిల్కానగర్ డివిజన్ నుండి అనేకమంది విద్యార్థులు, ఉద్యోగులు బస్సు మార్గం అదేవిధంగా మెట్రోరైల్ కోసం సిగ్నల్ దాటుతుంటారని తెలిపారు. వాహనాలు రద్దీగా ఉండే ఈ సిగ్నల్‌లో పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కేటీఆర్‌కి విన్నవించారు. మంత్రి కేటీఆర్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

'వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా'



నవతెలంగాణ-మేడ్చల్
వార్డు అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని కౌన్సిలర్ ఉమా నాగరాజు అన్నారు. సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఎన్జీవోఎస్ కాలనీలో5, 16వ వార్డుల్లో రూ.7లక్షలతో చేపట్టే అండర్ డ్రయినేజీ పనులకు కౌన్సిలర్లు స్వామి యాదవ్, ఉమా నాగరాజు ముదిరాజ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ విగ్నేష్, వార్డు అధికారి శ్రీనివాస్, నాయకులు కమురుద్దీన్, బారి, మురళీ, బాలమల్లేష్ యాదవ్, బాలరాజ్ ముదిరాజ్, సత్తయ్య, రమణ, ఇమ్రాన్, లక్ష్మీ, వసంత, బాలమణి, లలిత, శిరీష్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట జీపీ వర్కర్స్ యూనియన్ ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయితీ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 34వ రోజు సమ్మె తర్వాత వచ్చిన ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవడం వల్ల మరోసారి సమ్మెకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 25, 26, 27, తేదీల్లో కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, ఒకటో తారీకు చలో హైదరాబాద్, అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగస్వామి, కిష్టప్ప, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు శివ బాబు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పోలీసులతో అంగన్వాడీల ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర

- ఉద్యోగ భద్రత, ఇతర బెనిఫిట్స్ కల్పించాలి
- సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్



నవతెలంగాణ- మేడ్చల్
అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర చేస్తోందని సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేసి పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీతంలో సగం పెన్షన్‌గా నిర్ణయించి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలని కోరారు. గత 15 రోజులుగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరవధిక సమ్మె చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రభుత్వం అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేసి సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర చేస్తుందని మండిపడ్డారు. అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళాలు పగలగొట్టి సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ఐకేపీ, వీవోఏ, ఆశా వర్కర్లు, ఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులను ఉపయోగించి అంగన్వాడీ సెంటర్లను బలవంతంగా నడిపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చేసే కుట్రలను తిప్పి కొట్టాలని సీఐటీయూ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇతర కార్మికవర్గాలు సైతం అంగన్వాడీల పోరాటానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీల పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్స్ నాయకురాలు టి శ్రీలత, విజయలక్ష్మి, సుధా, అతియ సుల్తానా, రమాదేవి, శోభ, పద్మ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు : రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్
తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ డివిజన్ కేసీఆర్ నగర్‌లోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన రాగిడి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి ఉప్పల్ నియోజకవర్గం పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మొహమ్మద్ రఫీక్, కాలేరు నవీన్, వినోద్ సంజయ్ జైన్, వంజరి సంతోష్, గణేష్ నాయక్, సందీప్, సాల్మన్ బాబు, సాయి బాబా, షేక్ జాంగిర్ బాబా, అమ్జద్, కరిపే మల్లికా ర్జున్, శ్రవణ్ కుమార్, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మన్ గజ్జల రాజు, మల్లేష్ యాదవ్, గౌస్, యశ్వంత్, పవన్ యాదవ్, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పూడూరు కాంగ్రెస్ వార్డు సభ్యులు



నవతెలంగాణ-మేడ్చల్
మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ వార్డు సభ్యులు ధ్యానల జనార్ధన్ యాదవ్, ఇటబోయిన శశికుమార్ యాదవ్, స్వతంత్ర వార్డు సభ్యుడు తాపాల మాణిక్యంలు సోమవారం మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి మల్లారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్, ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులు కృష్ణ, నాయకులు దుండిగాళ్ళ శంకర్, రేగు నాగేష్, రేగు సుధాకర్ పాల్గొన్నారు.

గణనాథుడి మండపం వద్ద కార్పొరేటర్ పూజలు



నవతెలంగాణ-జవహర్‌నగర్
భక్తితోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 27వ డివిజన్ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణీశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కార్పొరేషన్ 27వలో గణనాథుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో హనుమంతవురావు, నైనేష్, అరవింద్, మహేష్, తరుణ్, అజిత్, విష్ణుయాదవ్, సంతోష్, అఖిల్, నిఖిల్, కిరణ్ కుమార్, మహేష్ యాదవ్, మనోజ్ కుమార్, నరేష్ చారి, అఖిల్ చారి, రవీందర్, శివకుమార్ చారి, ఏం విష్ణు. పి రాజు తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మల్కాజిగిరి

గుండెపోటుతో మృతి చెందిన టీఆర్ఎస్ కార్యకర్తకి మేకల రాము యాదవ్ చేయు తనందిచారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ నివాసముండే టీఆర్ఎస్ కార్యకర్త హరి సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ హరి పార్థివ దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హరి దహన సంస్కారాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

గోల్డ్ మెడల్ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఆదివారం నాడు కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన 21వ నేషనల్ ఓపెన్ కరేటే , కుంగ్ ఛాంపియన్స్-2023 లో పాల్గొన కృష్ణవేణి స్కూల్ గాయత్రినగర్, బోరబండ విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో వి.మనసా కె.లికిత్ గోల్డ్ మెడల్. వి.ఒమెక్స్ సాయి, టి.నందిత, పి.నిహల్ కుమార్ సిల్వర్ మెడల్, దుహ ఫరియ, అర్.సాయి నిమ్మశ్రీ బ్రింజ్ మెడల్ గెలుచుకున్నారు. వీరిని పాఠశాల చైర్మెన్ రాజుసంగాని, జోనల్ మేనేజర్ ఎండి. జావెద్ అలీ, ప్రిన్సిపాల్ టి. వేణుగోపాల్ మరియు అధ్యాపక బృందం అభినందిచారు. చైర్మెన్ రాజు సంగాని గారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆటల పట్ల అవగాహన కలిగి వుండాలని చెప్పారు. దీనికి కృష్ణవేణి విద్యార్థులు ఆదర్శంగా వుండాలని సూచించారు.

గణేష్ శోభాయాత్రకు విద్యుత్ శాఖ సిద్ధం

- అన్ని ఏర్పాట్లు పూర్తి
- టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమా రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించే గణేష్ విగ్రహాల శోభాయాత్ర, నిమ్మజన కార్యక్రమం సజావుగా జరిగేందుకు గాను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తగు ఏర్పాట్లు చేసింది. హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్ బండ్ కంట్రోల్ రూంలను సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమా రెడ్డి సోమవారం ప్రారంభించారు.

ఏర్పాట్లు ఇలా..

నిమ్మజన కార్యక్రమంలో ఏర్పడే అదనపు లోడ్‌లకు సరిపడా 30 ఎన్‌ఓఎస్, 500 కేవీఏ, 32 ఎన్‌ఓఎస్, 315 కేవీఏ, 27 ఎన్‌ఓఎస్, 160 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్లను, దాదాపు 100 కిలో మీటర్ల 11 కేవీ/ఎల్ టి కేబుల్ ను, పోల్స్, కండక్టర్స్ వంటివి ఏర్పాటు చేశారు. సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ జె.శ్రీనివాసరెడ్డి గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నిర్వహించే నిమ్మజన కార్యక్రమంలో విద్యుత్ సరఫరా తీరుతెన్నులను పర్యవేక్షిస్తారు. దీనికి తోడు ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.శ్రీనివాస్, ట్యాంక్‌బండ్ ప్రాంతానికి ఆపరేషన్స్ డైరెక్టర్ జె.శ్రీనివాసరెడ్డి, బంజారాహిల్స్, సికింద్రాబాద్ సర్కిల్స్‌కు ఆపరేషన్ డైరెక్టర్ సీహెచ్.మదన్ మోహన్ రావు, ఐడీఎల్ చెరువు, రంగారెడ్డి జోన్ ప్రాంతానికి పీఅండ్‌ఎంఎం డైరెక్టర్ కె.రాములు, సరూర్ నగర్ చెరువు ప్రాంతానికి డైరెక్టర్/కమర్షియల్ జి.పర్వతం, చార్మినార్ ప్రాంతానికి హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జి.గోపాల్, డీపీఈ డైరెక్టర్, ఎనర్జీ ఆడిట్, ఐపీసీ డైరెక్టర్ ఎస్.స్వామిరెడ్డి పర్యవేక్షించనున్నారు.

జోన్, సర్కిల్స్ వారిగా పర్యవేక్షణ

చీఫ్ జనరల్ మేనేజర్లు, సూపరిటెండింగ్ ఇంజినీర్లు తమ తమ జోనల్, సర్కిల్ పరిధుల్లో నిర్వహించే నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూంలతో పాటు, పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన జాయింట్ కంట్రోల్ రూంలలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారు. సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు తమ పరిధిలోని పెద్ద విగ్రహాలు, ప్రతిష్టించిన మండపాలను, ఆ విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే వీధులను, రహదారులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. రోడ్డు క్రాసింగ్, వదులుగా ఉన్న తీగలు సరి చేయటం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎర్తింగ్, అవసరమైన చోట ఇన్సులేషన్ ఏర్పాటు, ఇనుప స్తంభాలు, ఫ్యూజ్ బాక్సులు ఉన్న చోట పీవీసీ పైపులు, ప్లాస్టిక్ షీట్ల ఏర్పాటు చేయడం వంటి పనులు చూస్తారు. ప్రధానంగా విద్యుత్ భద్రతపై దష్టి సారిస్తారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు చేపట్టినట్టు సీఎండీ ఆదేశించారు.

హెల్ప్ లైన్ నెంబర్స్ ఏర్పాటు

మండప నిర్వాహకులు, ప్రజలు విద్యుత్ భద్రత సూచనలు పాటిస్తూ ఎక్కడైనా అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడినప్పుడు సమీపంలో ఉన్న విద్యుత్‌శాఖ కంట్రోల్ రూమ్ వారికి గానీ, 100 / 1912, ట్యాంక్ బండ్ విద్యుత్ కంట్రోల్ నెంబర్ 7901530966, ఎన్టీఆర్ మార్గ్ 7901530866 నెంబర్ ద్వారా గాని, దీనికి తోడు సంస్థ మొబైల్ యాప్, ట్విట్టర్, పేస్ బుక్ వంటి ద్వారా కూడా విద్యుత్ శాఖ వారికి తెలియజేయడానికి అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్‌లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్ రెడ్డి, సీహెచ్. మదన్ మోహన్ రావు, జి.పర్వతం, ఎస్.స్వామి రెడ్డి, జి.గోపాల్, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎల్.పాండ్య, కె.నరసింహ స్వామి, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు పి.బ్రహ్మం, నర్సింహులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని.. సమ్మె నోటీసు - సీఐటీయు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాల చెల్లింపుకు బడ్జెట్ కేటాయించాలి. కొత్త మెనూ సవరించాలని కోరుతూ సోమవారం మల్కాజిగిరి మండల విద్యాధికారి కార్యాలయం నందు సంబంధిత అధికారి రమేష్‌కి సమ్మె నోటీసును సీఐటీయు మల్కా జిగిరి మండల ప్రధాన కార్యదర్శి బంగారు నర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి, వంట చేసి పెడుతున్నారని తీసుకొచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోయాయన్నారు. ఇప్పుడున్న మెనుకే కేటాయించిన బడ్జెట్ సరిపోడం లేదు. కొత్త మెనూ వెజిటేబుల్స్, వెజిటేబుల్ క్రిస్ వెజిటేబుల్ బిర్యాని వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయి ంచింది. అదనంగా బడ్జెట్ కేటాయించకుండా పెట్టడం ఎలా సాధ్యపడుతుంది అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్తగా కేటాయించిన మెనూకు బడ్జెట్ అదనంగా కేటాయించాలి. లేదా పాత మెనూను సవరిం చాలన్నారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా రూ.2000లు పెంచుతున్నట్టు ప్రకటించారు. మన యూనియన్ చేసిన సుదీర్ఘ పోరాటాలు ఫలితంగా జీవో ఎంఎస్ నంబరు 8ని విడుదల చేసింది. కానీ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇంతవరకు పెరిగిన డబ్బులు రాలేదు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు. కార్మికు లందరికీ ప్రభుత్వమే గుర్తింపు కార్డు ఇవ్వాలని అనేక డిమాండ్ల పరిష్కారం కోసం ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సువర్ణ , శైలజ , నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 114వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానం ద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్ - 2 లో రూ. 30.5 లక్షలతో చేపట్టనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, శ్రీ రామ్ నగర్ కాలనీలో రూ. 10 లక్షలతో కమ్యూనిటీ హాలు భవన నిర్మాణ పనులకు, బాపు నగర్ కాలనీలో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాలు భవన నిర్మాణ పనులకు, మాణిక్య నగర్ కాలనీలో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాలు భవన నిర్మాణ పనులకు, సూర్య నగర్ కాలనీలో రూ. 60 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజి నిర్మాణ పనులకు, రామ్ రెడ్డి నగర్ కాలనీలో రూ.19.40 లక్షలతో చేపట్టనున్న సి.సి. రోడ్డు నిర్మాణ పనులు 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీలో రూ 40 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులు, బ్యాంకు కాలనీలో రూ.33.70 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజి నిర్మాణ పనులు, హెచ్. ఏ.ఎల్. రాఘవేంద్ర కాలనీలో రూ.15.30 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులు, ఏరోనాటికల్ ఎన్‌క్లేవ్ కాలనీలో రూ. 15.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులు, గాంధీ విగ్రహం వద్ద రూ. 18.30 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేనిర్మాణ పనులకు పాదయాత్ర చేస్తూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ల పరిధిలోని పలు కానీలలో 2 కోట్ల 61 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అనంతరం వినాయ క చవితి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా కానీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపా లను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే ఎం గౌరీష్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, యూత్ అధ్యక్షులు సోమేశ్, యాదవ్, దేవరకొండ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సత్తి రెడ్డి, మాజీ కౌన్సెలర్ సూర్య ప్రభ పాల్గొన్నారు.

121 కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళ్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొట్టిముక్కల వెంగల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం. ఈ కార్యక్రమంలో దేవేందర్, బాలేష్ యాదవ్, నర్సిగ్ గౌడ్, గణేష్, బండారి ప్రవీణ్ గౌడ్, సంధ్య శ్రీ రామాలయం యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాజకీయాలకతీతంగా ప్రజల సహాయ సహకారాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగుబస్తీలో రూ.10 లక్షల వ్యయంతో నూతన కమ్యూనిటీ హాలు భవన నిర్మాణ పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. కమ్యూనిటీ హాల్, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు నిధుల కొరత లేదన్నారు. రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి కాలనీని, బస్తీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిదుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఆలయ చైర్మన్ వేణు యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, సీనియర్ నాయకుల మఖ్బూద్ అలీ, దూడల పాపయ్య గౌడ్, కానుగంటి మల్లారెడ్డి , మెట్ల శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్‌లో కోటి 37 లక్షల 50తో డివిజన్‌లోని అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మధువరం కృష్ణరావు సోమవారం శంకుస్థాపన చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఓల్డ్ బోయినపల్లి హ్యాట్రిక్ కార్పొరేషన్ ముద్దం నరసింహ యాదవ్ హరిజన్ బస్తీ కమ్యూనిటీ హాల్ రూ. 30 లక్షలతో, భవానీ నగర్ సీసీ రోడ్డు రూ.19.50 లక్షలతో, కోయటిబస్తీలో రూ. 28.60 లక్షలతో, డక్కల బస్తీ రూ.15.20 లక్షలతో సీసీ రోడ్డు, అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్ దగ్గర రూ. 8.40 లక్షలతో సీసీ రోడ్డు అంజయ్య నగర్ నియర్ మజీద్ 4.80 లక్షలతో సీసీ రోడ్డు అబ్రార్ నగర్ 31 లక్షలతో అభివృద్ధి పనులకు ముఖ్య అతిథిగా హజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్ బలవంత్ రెడ్డి, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్, హరినాథ్, లలిత సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవో 142పై అనవసర ఆందోళనలు వద్దు

- టీఎన్జీవోస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
- అధ్యక్షులు బి.రవి ప్రకాష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్యశాఖలో రేషనలైజేషన్ కోసం తీసుకొచ్చిన జీవో 142 పై అనవసరమైన ఆందోళనలు వద్దు అని టీఎన్జీవోస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి.రవి ప్రకాష్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గం, వివిధ యూనిట్ల, ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రాథమిక సభ్యులతో జీవో 142 పై నెల్కొన్న ఆందోళనకరమైన పరిస్థితులపై రవి ప్రకాశ్ ఉద్యోగులకు స్పష్టత ఇచ్చారు. ఇటీవలే జరిగిన కేంద్ర సంఘం ఈసీ సమావేశంలో ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా ఆరోగ్యశాఖ ఉద్యోగుల తరపున కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్‌తో మాట్లాడి వినతిపత్రం సమర్పించి నట్టు తెలిపారు. టీఎన్జీవోస్ అన్నివేళలా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల పక్షాన నిలుస్తుందన్నారు. ఉద్యోగులకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోదని, ప్రజల శ్రేయస్సు దశ్య పాలనా పరమైన చర్యల వల్ల కొంత ఇబ్బంది కలిగి, అది రానున్న భావితరాలకు మేలుచేసే నిర్ణయం ంటుందని, దానికి ఉద్యోగులుగా మన వంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు. దేశం హర్షించే విధంగా తెలంగాణలోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లాలో వైద్య కళాశాల స్థాపించడం గర్వకారణం అన్నారు. తదుపరి వివిధ యూనిట్ల ఫోరంల జిల్లా అధ్యక్షుడు బి.రవి ప్రకాష్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు పాలుబాయి ఈశ్వర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పద్మ, ఈసీ సభ్యుడు శ్రీచంద్, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు నజీమా అండ్, సత్యజ్యోతి, మల్కాజిగిరి యూనిట్ కోశాధికారి అరుణ, మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, మెడికల్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యం, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారించాలని.. అంగన్వాడీ ఉద్యోగుల మానవహారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మల్కాజిగిరి ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం నుండి జేజే నగర్ చౌరస్తా, అంబేద్కర్, బాబు జగ్జీ వన్ రామ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సీఐటీయు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ...అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ అధికార అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న సీఐటీయు యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించి, సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మానవహారం కార్యక్రమంలో సీఐటీయు మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శి బంగారు నర్సింగరావు, అంగన్ వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి శోభారాణి, నాయకులు పి. రేణుక, రాజ్యలక్ష్మి , భాగ్యలక్ష్మి , సరిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజాలు చేసిన ఎమ్మెల్యే



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజలకు ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత పొందుతారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో గల ఆర్యవైశ్య సంఘం భవనంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనతోపాటు మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తాతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం" అక్షయ (శ్రీజి) మెడికల్ అండ్ సర్జికల్ ఏజెన్సీస్ "రంగారెడ్డి నగర్ అధినేత బాదం శంకర్ గుప్తా, బాదం లక్ష్మి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతు లతో, ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో, ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు ,నిమజ్జనోత్సవాలు జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి జొన్నల రాంచందర్ గుప్త, అదనపు ప్రధాన కార్యదర్శి షెర్విరాల కృష్ణమూర్తి గుప్త, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మెతుకు సత్తయ్య గుప్తా, ఎర్రం గౌరయ్య గుప్తా, కాచం కైలాసం గుప్తా, ఉపాధ్యక్షులు గోలి శంకర్ లింగం గుప్తా, కార్యదర్శి గోలి రాజయ్య గుప్త , మహిళా విభాగ్, యూత్ విభాగ్, సంఘ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్‌తోనే సామాజిక తెలంగాణ



- ఫ్రంట్ చైర్మెన్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్‌తోనే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని మాలిక్ ఛాంబర్‌లో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్‌గా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ నూతన కమిటీని ప్రకటించారు. వైస్ చైర్మెన్లుగా గాలి అంసోల్ లక్ష్మణ్, దాసురాం నాయక్. రమణాల లక్ష్మయ్య, కన్వీనర్‌గా గాలి బొంగు ప్రసాద్ గౌడ్, కో-కన్వీనర్లు గాలి వలిగి ప్రభాకర్, చామకూర రాజు, మంగిలిపల్లి శంకర్, వట్టెం ఉపేందర్, కోశాధికారిగా ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, స్పోక్ పర్సన్స్‌గా గాలి నాగేష్ భూషణ్, డాక్టర్ నరేందర్ పవర్, కే.వి గౌడ్, ఆపరేషన్ కో-ఆర్డినేటర్‌గా ఆకాష్, సలహాదారులుగా గాలి, ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొఫెసర్ తిరుమలిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ ప్రజలు మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రజలందరినీ కలుపుకుని, కలిసి పనిచేసే పార్టీలతో ముందుకు వెళ్తామన్నారు.

ఐఏఆర్ఈ కళాశాలలో సెమినార్



- మాజీ జాయింట్ డైరెక్టర్ జె డి. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-దుండిగల్

విలువలతో కూడిన విద్యను అందించడంలో ఐఏఆర్ఈ కళాశాల ముం దుందని సి.బి.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె డి. లక్ష్మీనారాయణ తెలిపారు. దుండిగల్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఎ సెన్స్ ఆఫ్ ఎథికల్ వాల్యూస్ అనే అంశంపై కళాశాల ప్రాంగణంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ప్రతిభావంతులు అవుతారని, రాబోయే బావి తరాలకు కాబోయే ఇంజనీర్లు మీరేనని ఒకరితో ఒకరు అన్యోన్యంగా మెలగాలని, సమాజం పట్ల, తల్లిదండ్రులపట్ల గౌరవంగా నడుచుకోవాలన్నారు. మానవ జీవితంలో ప్రతి ఒక్కరు చెడుని విసర్జించి మంచి వైపు అడుగులు వేయాలన్నారు. అనంతరం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఇంజనీర్లకు తాము చేస్తున్న వృత్తిలో చిత్తశుద్ధితో పాటు నిజాయితీ చాలా అవసరమన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం గణనాథుని ప్రతిమను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిహెచ్. సత్తిరెడ్డి ,కళాశాల ట్రెజరర్ బి .రాజేశ్వరరావు, ఎంఎల్ఆర్ఐటీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వి. నరసింహ ప్రసాద్, కళాశాల ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం



- సురభి రవీందర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మార్పు కోసం బీజేపీ అనే నినాదంతో నిర్వహిస్తున్న పాదయాత్ర, వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు మాట్లాడుతూ, కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శేర్లింగంపల్లి ఎమ్మెల్యే విఫలమయ్యారని అన్నారు యువతకు ఇచ్చిన వాగ్దానం నిరుద్యోగ భృతి ఇవ్వకపో వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, అలాగే టిఎస్పిఎస్సి ద్వారా ఉద్యోగ కల్పన కల్పించాల్సిన ప్రభుత్వం టీఎస్పీఎస్సీ పూర్తిగా అక్రమాల గడ్డగా మారిందని అన్నారు. అలాగే మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి మరియు బిజే వైఎమ్ నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ లు మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ దేశ స్వాతంత్ర ఫలాలు చిట్టచివరి వ్యక్తికి కూడా అందాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని అన్నారు. ఎలాంటి అవినీతికి తావివ్వకుండా కేవలం ప్రజాభివృద్ధి ధ్యేయంగా పని చేస్తూ ప్రపంచ దేశాలను సైతం భారత్ వైపు చూసే విధంగా భారతదేశాన్ని తయారుచేస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. డివిజన్ అధ్యక్షు లు నర్సింగరావు, భూపాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, నాయకులు తిమ్మయ్య భాస్కర్ రెడ్డి,జయశ్రీ పాల్గొన్నారు.

26న చాలకి ఐలమ్మ, 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వి.కేశురాం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 26న వీరనారి చాకలి ఐలమ్మ 27వ తేదీన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించను న్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వి.కేశురాం తెలిపారు. మేడ్చల్‌లోని దోభీఘాట్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద ఐలమ్మ జయంతి వేడుకలు, కలెక్టరేట్‌లోని బీసీ కార్యాలయంలో వేర్వేరుగా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, వివిధ కులాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈ రెండు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కేశురాం కోరారు.

లంబోదరుని లడ్డు ప్రసాదాన్ని అందజేసిన జిల్లా గణేష్ నేత. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని విఘ్న వినాయకుని దర్శించుకుని, తదనంతరం పంచమి కాలనీలోని శ్రీ మారెమ్మ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న బసప్పకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కాలనీవాసులు భక్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం సెప్టెంబర్ 26, 2023 www.navatelangana.com

అర్హులకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-కంటోన్మెంట్



తెలంగాణ సర్కార్ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు డీపీ దేవేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ కోసం పేద ప్రజలను కాళ్ల అరిగేలా ఆఫీస్ చుట్టూ తిప్పుతూ అధికారులు పట్టిం చుకోవటం లేదన్నారు. సోమవారం 1,3 వార్డు ప్రజలు తమకు డబుల్ బెడ్ రూమ్ విషయంపై కలిశారు. ఇంకెన్నాళ్లు డబుల్ బెడ్ రూమ్ నాటకాలు ఆడతారని, వెంటనే దాఖలు చేసుకున్న అర్హులైన వారందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



అంబర్ పేట డివిజన్ చెందిన పేదింటి నాగమ్మకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు రావడంతో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్‌కి చెన్నారెడ్డి నగర్‌లో తన కార్యాలయంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలో కులవృత్తులకు పూర్వ వైభవం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే కులవృత్తులకు పూర్వ వైభవం వచ్చిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద నియో జకవర్గ పరిధిలోని 100 మంది బీసీ కులవృత్తిదారులకు లక్ష రూపా యలు చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తు లకు చేయూతను అందించాలనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ప్రభుత్వం అనేక కార్యక్ర మాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ అధికారి ఆశన్న, కార్పొరే టర్‌లు కొలన్‌లక్ష్మీ, మహేశ్వరి, హేమలత, మాజీ కార్పొ రేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, ఆకుల రూప తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

ఆరోగ్య సంరక్షణకి ఫార్మాసిస్ట్ కృషి ఎంతో అభినంద నీయమని వారు చేస్తున్న కృషికి గౌరవార్థంగా ప్రతి సంవ త్సరం సెప్టెంబర్ 25న, ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని జరపుకుంటున్నామని టీపీపీఏ నేతలు అన్నారు. సోమ వారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట తెలంగాణ ఫార్మ సి ప్రొపెషనల్ అసోసియేషన్(టీపీపీఏ), ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య రంగానికి అందించే సేవలపై, ఫార్మాసిస్ట్‌ల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల కు అవగాహన కార్యక్రమలను నిర్వహించారు. "ఫార్మసీ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తుంది" అనే నినాదాలతో 2023 ఫార్మాసిస్ట్ దినోత్స వాన్ని తెలంగాణ ఫార్మసీ ప్రొఫెషన్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. వైద్య రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా ఫార్మసిస్టులు అందిస్తున్న సేవా లు,వారి కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీపీఏ అధ్యక్షులు పార్వతి భాస్కర్,ప్రధాన కార్యదర్శి సా యి యాదవ్, ఉపాధ్యక్షులు షైనీ, చిలుకూరు బాలాజీ కాలే జ్ ఆఫ్ ఫార్మసీ మేనేజ్మెంట్ పుల్లా రమేష్ బాబు, ఎం. నరసింహారెడ్డి, మధుసుధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర రావుబారు, యచ్‌ఓడి ఇంద్ర ప్రియదర్శిని, ఫార్మసీ విద్యార్థులు సాగర్,నాగార్జున్ రెడ్డి, కొటేశ్వర్, రాజు, రవీందర్ రెడ్డి, రవి కుమార్, పాల్గొన్నారు.

ప్రతీ ఉపాధ్యాయునికి వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉండాలి

- తరగతి గదిలో విద్య గొప్పది : డాక్టర్. విజయ

నవతెలంగాణ-ఓయూ



ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేష న్‌లో సోమవారం పూర్వ ప్రాథమిక విద్యా అనే అంశంపైన ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా లెక్చ రర్ ఇన్ ఫెడరేషన్ యూనివర్సిటీ ఆస్ట్రేలియా డాక్టర్ విజ య తాటినేని హాజరై మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య బోధనలో వారి ప్రాముఖ్యతను, ప్రతి ఉపాధ్యా యు నికి వృత్తిపట్ల నిబద్ధత, అభిరుచి కలిగి ఉండాలన్నారు. తర గతి గదిలో ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒక ప్రత్యేకతను కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్పర్సన్ ప్రొ.వి. సుధాకర్, కళాశాల కార్యదర్శి వాణి, డాక్టర్ లక్ష్మీ, చైర్ పర్సన్ ఎస్ఆర్‌సిఈసిఈ కమలా, కరస్పాండెంట్ ఎస్ ఆర్‌సిఈసిఈ, కళాశాలప్రిన్సిపల్ డాక్టర్. జి ఇందిరా అధ్యా పకబృందం, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశభద్రత ప్రతీ యువకుడి బాధ్యత



- భజరంగ్ దళ్ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశభద్రత ప్రతి యువకుడి బాధ్యతని, అరాచక వా దుల నుంచి ధర్మాన్ని పరిరక్షిస్తామని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమ వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కార్యదర్శి పండరీనాథ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు విలేకరులతో మాట్లాడారు. దేశంలోని యావత్ యువతను మేల్కొల్పేం దుకు విశ్వహిందూ పరిషత్ - బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర చేపడుతున్నామన్నారు. దేశవ్యా ప్తంగా నిర్వహిం చే ఈ యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి జిల్లాలో యాత్ర కొనసాగుతుం దన్నారు. ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల (అక్టోబర్)14 వరకు శౌర్య జాగరణ యాత్ర నిర్వహిస్తామని వివరిం చారు. భారతీయ యువతను మేల్కొల్పి దేశ చరిత్ర, భద్రత విషయంపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు సద స్సులు, సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.

కక్ష సాధింపు రాజకీయాలు చేయొద్దు : షేక్ ఆరీఫ్

నవతెలంగాణ-బంజారాహిల్స్



కక్ష సాధింపు రాజకీయాల ధోరణిని మానుకోవాలని అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతు వేయడం సరైన పద్ధతి కాదని తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ ఘాట్ వరకు మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్,రాష్ట్ర బీసీ సెల్ బాలాజీ గోస్వామి,ఖైరతాబాద్ నియోజకవర్గం నాయకులు జూబ్లీహిల్స్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం నర్సింలు, ఆటో సలీం, బి మల్లేష్, నాగ రాజు, రవి, వెంకటేష్, రాములు, లక్ష్మి పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రుల సందర్భంగా కూచిపూడి నాట్య ప్రదర్శన

నవతెలంగాణ-ఓయూ



గణేష్ నవరాత్రుల సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ గోకుల్ నగర్ లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ బండ కార్తీక్ రెడ్డి, బండ చంద్ర రెడ్డి పాల్గొన్నారు. కూచిపూడి నాట్య ప్రదర్శన చేసిన కళాకారులకు బండ కార్తీకరెడ్డి, బండచంద్రారెడ్డి బహుమతులను అందజేశారు.

ఎంఎంటీఎస్ రైల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



ఎంఎంటీఎస్ రైల్ ఢీకొని గుర్తు తెలి యని వ్యక్తి మృతి చెందిన సంఘటన నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైటెక్ సిటీ- బోరబండ మధ్య చిత్తు కాగితాలు ఏరుకునే ఓ వ్యక్తి రోడ్డు దాటే క్రమంలో ఎంఎంటిఎస్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృ తుని వయసు 55-60. అత నికుడి చేతి పై గౌరీ అనే పచ్చ బొట్టు ఉన్నట్లు తెలిపారు. అతని ఒంటిపై ఎస్ కలర్ టీ షర్ట్ . పా యింట్ నలుపు రంగు ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీ నం చేసుకొని ఉస్మాని మార్చు రీకి తరలించినట్లు తెలిపారు.

కార్మికులను బానిసలుగా మార్చే

లేబర్ కోడ్‌లకు వ్యతరేకంగా పోరాడాలి

- సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి. టీ.మహేందర్

నవతెలంగాణ-ఓయూ



వారసిగూడ లేబర్ కాలనీలో సీఐటీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టీ.మహే oదర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్పొరేట్ అనుకూల, ప్రజా ,కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తుందని, జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చదువుకుగా స్వదేశీ విదేశీ కార్పొ రేట్లకు తాకట్టుపెడ్తుందన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇతర నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచే విధంగా తన విధానాలను అమలు చేస్తుందని, బీజేపీ కేంద్ర సర్కార్ ప్రభుత్వ రంగ మౌలిక వసతులు సహజ వనరులను కార్పొరేట్లకు అప్పజెప్పి విధంగా నిర్ణయాలను అమలు చేస్తుంద న్నారు. ప్రభుత్వ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముతు oదని, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో చేస్తుందని, జాతీయ రహదారులు రైలు విద్యుత్ స్టేషన్‌లో ట్రాన్స్మిషన్, చమురు, సహజవాయు, పైపు లై న్లు, బొగ్గు గనులు, టెలికం టవర్లు, విమానాశ్రయాలు, ఓడరే వులు, క్రీడామైదనాలతో సహా ప్రజా ఆస్తులను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కష్టార్జితమైన పీఎఫ్, పెన్షన్ నిధులను ప్రయివేటు ఇన్సూరెన్స్ న్యాచురల్ ఫండ్ సంస్థలకు అప్పచెప్పుతున్నదన్నారు వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగ ళం పాడిందని, పారిశ్రామిక సంబంధాల బిల్లు చట్టంతో సమ్మెను కాలరాస్తుందన్నారు. నిత్యావసర ధరలు రోజురోజుకు పెరుగుతు న్న కనీస వేతనం 26,000 నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం దుర్మార్గమని అన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలని వ్యతిరేకించి పోరాడాలని, దేశంలో అతిపెద్ద సంఘమైన సీఐటీయూలో సభ్యులుగా చేరి కార్మిక వ్యతిరేక విధా నాలకు వ్యతరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ సికింద్రాబాద్ నాయకులు మధు, నరేందర్ మల్లేష్ , పరుశు రాములు, ఎల్లయ్య , రమేష్ ,అశోక్ రవీందర్, పాల్గొన్నారు.



బండిమేట్‌లో కే.మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండపంలో శ్రీగణనాథుడిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, తదితరులు దర్శించుకుని పూజలు చేశారు.

నవతెలంగాణ-బేగంపేట్

ఎంఎస్ వార్షిక జనరల్ బాడీ సమావేశం



నవతెలంగాణ-ఓయూ

దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సభ వార్షిక జనరల్ బాడీ సమావేశం డీడీఏఎంఎస్ అకాడమిక్ ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ ఎన్. ఉషారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ జీఎల్ కె దుర్గా, జనరల్ సెక్రెటరీ డాక్టర్ లలితా కామేశ్వరి, అడిషనల్ సెక్రటరీ శ్రీ రంగనాథ్, ఏఎంఎస్ లైఫ్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్షిక నివేదికను, వార్షిక పద్దుల గురించి చర్చించారు.

గణపతి పూజలో కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్‌లో కామాక్షిపురం వీధి నంబర్ నాలుగులో మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ బీజేపీ ఫ్లోర్ సెక్రెటరీ కక్కరేణి చేతన హరీష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాస్ చారి, అనిత, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, మండప నిర్వాహకులు వంశీ,తిరుపతి,కిరణ్, దర్శనాల సుదాకర్, తుమ్మల రవి, అంజయ్యపటేల్,శంకర్,నర్సింహ్మా, సొడం మహేష్, స్థానికులు, పాల్గొన్నారు.

మహాగణపతిని దర్శించుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ మహా గణపతిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతను గుర్తు చేసేవి పండగలే నని అన్ని పం డగలకు సమ తుల్యమైన ప్రాధాన్యతనిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని తెలిపారు.

మండపంలో సరిత పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఏడో వార్డు లోని హరిజన బస్తీ లో యువకులు ఏర్పాటు చేసిన గణ పతి మండపంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అండ్ సరిత ప్రత్యేక పూజ లు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్ర మాన్ని ఆమె ప్రారం భించారు కార్యక్ర మంలో పాటు మం డప నిర్వాహకులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాకులు సరితను ఘనంగా సన్మానించారు.

ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ , ఉద్యోగ భద్రత కల్పించాలి

- రూ.18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలి
- సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జె. కుమార స్వామి, ఎం. వెంకటేష్

నవతెలంగాణ-ముషీరాబాద్



ఆశాలకు పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించి ఫిక్స్ వేతనం రూ.18 వేలకు నిర్ణయి ంచాలని సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జె. కుమార స్వామి, ఎం. వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల తెలంగాణ రాష్ట్ర వ్యాపిత సమ్మెలో భాగంగా సోమవారం ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తాలోని సీఐటీయూ నగర కార్యాలయం లో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జె. కుమార స్వామి, ఎం. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 32 సంవత్సరాల నుండి సుమారు 28 వేల మంది ఆశావర్కర్లు పని చేస్తున్నారు. వీరంతా మహి ళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు అని తెలి పారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్‌ని చేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లయి చేస్తున్న మం దులను ప్రజలకు అందజేస్తున్నారు. కరోనాను సమ యంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు అన్ని పను లు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారు అని ఆవేదన వ్య క్తం చేశారు. ఈ సభలో ఆశావర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు టి.యాదమ్మ, ఉపాధ్యక్షురాలు. భాగ్యలక్ష్మి, కోశా ధికారి ఎం.రాణి, సాధన, బాలమణి పాల్గొన్నారు.

చేతి వృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుంది

కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట



రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలలోని చేతివృత్తుల వారికి అందించిన లక్ష రూపాయల ఆర్థిక సాయం తో నూతనంగా ఇస్త్రీ షాప్ ఏర్పాటు చేసుకున్న బొంతపల్లి వెంకటేశ్ సుధారాణి దంపతులు డివిజన్ పరిధిలో ఏర్పా టు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్ ఇస్త్రీ షాప్‌ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ బీసీ కులా లలోని చేతివృత్తుల వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నారని ఈ కార్యక్రమాన్ని ఉపయోగిం చుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు,రాజశేఖర్ రెడ్డి, రామచందర్ గుప్తా,మల్లేష్ యాదవ్, మహేష్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, రామారావు, శేఖర్, నమ్‌దేవ్, రాజ్‌కుమార్, మధు, విక్రమ్, సంతోష్ చారి, పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలో రాణించేందుకు కృషి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలో రాణించేందుకు తమ సంస్థ ఎంతో కృషి చేస్తుందని వీ వైశ్య తెలంగాణ బిజినెస్ కాన్ క్లేవ్, ఫాస్ట్ గ్లోబల్ సంస్థ ప్రెసిడెంట్ పడకంటి అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వారు ముఖ్యంగా యువత ఈ ప్లాట్ ఫామ్ ను వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ బిజినెస్ కోచ్ వేణు కళ్యాణ్ ద్వారా పలు వ్యాపార శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆర్యవైశ్యులు ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోర్ టీమ్ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కల్యాణి, సుధన్వ మరిపల్లి, వెంకటేష్ తాడిశెట్టి, రమేష్ గుప్తా, ప్రాజెక్ట్ చైర్మన్ చంద్రమోహన్, కో-చైర్మన్లు రమాకాంత్, వెంకట రవి, ప్రియాంక, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలను సందర్శించిన విజయారెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను నియో జకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి సందర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆమె ఆధ్వర్యంలో ప్రతిరోజు సుమారు 9 నుంచి 10 వినాయక మండపాలను ఓబస్తీ,కాలనీ చొప్పున సందర్శించడం జరుగుతుందన్నారు.



జాంబాగ్‌లో ఏర్పాటు చేసిన వినాయకునికి గోషా మహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఉద్యమకారుడు ఆర్‌వి మహేందర్ కుమార్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఎం నరేందర్, శ్యాంసుందర్ , సంతోష్ నాయి తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ సుల్తాన్‌బజార్



అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని జూబ్లీ హిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలను పర్య టించిన ఆయన ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టును ఖండిస్తూ, త్వరలో కడిగిన ముత్యంలా బయటకు రావాలని నగర టీడీపీ నాయకులు కోరారు. చంద్రబాబు మంచి ఆరోగ్యంతో తిరిగి ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని కోరుతూ ట్యాంక్ బండ్ సమీపంలోని కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా, ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ– సిటీబ్యూరో

డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడిగా సంతోష్



నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్టీఆర్ నగర్ కు చెందిన చవతి సంతోష్ నియామకమయ్యారు. ఈ మేరకు సోమవారం జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు జి.చెన్నయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. జాతి ఐక్యత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



జడ్జెస్ కాలనీలోని గ్రీన్ ట్రీ రెసిడెన్స్ అపార్ట్మెంట్‌లో వినాయక చవితి సందర్భంగా లడ్డు వేలం పాటలో మౌనిక కార్తీక్ రూ.36000కు దక్కించుకుంది. ఆమె మాట్లాడుతూ వేలంపాటలో లడ్డును దక్కించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.

నవతెలంగాణ– చైతన్యపురి

ఆశా వర్కర్లకు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

- సీఐటీయూ సౌత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మీన, ఎం. శ్రావణ్ కుమార్
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్ క్రాస్ రోడ్డులో నిరసన



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆశా వర్కర్లకు పారితోషికాలను రూ.18వేలకు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మీన, ఎం. శ్రావణ్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ సౌత్ జిల్లా కమిటీ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో కలిసి ఐఎస్ సదన్ క్రాస్ రోడ్డులో నిరసన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు పారితోషికాలను పెంచి, ఫిక్సిడ్ వేతనం వెంటనే నిర్ణయించాలన్నారు. పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారికి హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపజేయా లన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించి, వెయిటేజీ మార్కులు నిర్ణయం చేయాల న్నారు. మట్టి ఖర్చులు రూ.50వేలు చెల్లించాలన్నారు. టీబీ స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని, పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించ కూడదన్నారు. టి.బి. లేప్రెస్, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి, వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆశాలకు పని భారం తగ్గించి, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పీఆర్సి, ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. 32 రకాల రిజిస్టర్‌ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలన్నారు. క్వాలిటీతో కూడిన ఐదేండ్లుగా పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ ను ఇవ్వాలన్నారు. ఆశలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ ని వెంటనే జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు జి.విఠల్, ఎం.కిషన్, ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) నాయకులు సంధ్య, భూదేవి, సోఫియా, నిఖత్, కవిత పాల్గొన్నారు.

వారసత్వ సంపదను కాపాడుకోవాలి

- రూ.46లక్షలతో పునర్వినియోగంలోకి మెట్ల బావి
- కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వారసత్వ సంపదను కాపాడుకోవాలని, వారసత్వ సంపద పరిరక్షణలో భాగంగా గుడిమల్కాపూర్ లోని మెట్ల బావి పునర్వినియోగం లోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుం టున్నామని కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. సోమవారం కార్వాన్ నియోజకవర్గంలోని నక్కర్ ఖానా, కళ్యాణ మండపం, స్టెప్ వెల్ (మెట్లబావి), ఫ్లవర్ మార్కెట్ లోని జామ్ సింగ్ దేవాలయంలోని ఇన్ మరియు ఔట్ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కులి కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ ద్వారా గుడిమల్కాపూర్ మెట్ల బావి పునరుద్ధరణకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ (ఎన్.ఐ.యు.ఎం) కన్సల్టెంట్ మార్గదర్శకత్వంలో రూ. 46 లక్షలతో మెట్ల బావిని పునరుద్ధరించడం జరుగుతుదని తెలిపారు. పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఎన్.ఐ.యు.ఎం ద్వారా జామ్ సింగ్ ఆలయ పరిరక్షణ, వారసత్వ పునరుద్ధరణ పనుల ను చేపట్టడానికి దేవదాయ శాఖ నుండి అనుమతి పొందాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రె, ఎస్.ఇ. రత్నాకర్, ఇ.ఇ లాల్ సింగ్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, డిప్యూటీ ఇఇ జమీల్, ఏ.ఎం.ఓ.హెచ్ డా. విజయ్ రామ్మోహన్ రావు, యూ.బీ.డీ. డీ.డీ. శ్రీనివాస్, ఎన్.ఐ.యు.ఎం కన్సల్టెంట్ రజిని పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ మధుసూదన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలన్నారు. వివిధ మండలాల తహసీల్దారులతో మాట్లాడుతూ తమ పరిధిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రజావాణిలో 389 అర్జీలు రాగా.. అందులో గృహనిర్మాణశాఖకు 371, ఇతర శాఖలకు సంబంధించి 18 వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటాచారి, ఆర్డీఓలు సూర్య ప్రకాష్, రవి కుమార్, జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఒక్క సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్‌తో ఎంతో మేలు

- తొమ్మిదేండ్లలో జలమండలి ఎన్నో కార్యక్రమాలు
- త్వరలో అందుబాటులోకి మరిన్ని ఎస్టీపీలు
- దుర్గం చెరువు ఎస్టీపీని ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుర్గం చెరువు దగ్గర జలమండలి నిర్మించిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి తో కలిసి పురపాలక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దుర్గం చెరువు ఎస్టీపీ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఒక్క సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్‌తో దాని చుట్టూ పక్కల ప్రాంతాలు బాగుపడతాయని, అలాంటిది సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ముందు చూపుతో హైదరాబాదులో 31 కొత్త ఎస్టీపీలు నిర్మించడం గొప్ప విషయమని కొనియాడారు. త్వరలో మరిన్ని ఎస్టీపీలు ప్రారంభించుకోవడం శుభ పరిణామన్నారు. గత తొమ్మిదేండ్లలో జలమండలి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చిన విషయం గుర్తుచేశారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికీ సక్రమంగా మంచినీరు అందుతుందంటే అందుకు మంత్రి కేటీఆర్, ఎండీ దాన కిశోర్ నాయకత్వమే కారణమన్నారు. ప్రస్తుతం నగరంలో తాగునీటి సమస్యలు లేకుండా చేశారని వివరించారు. ఇప్పటిదాకా తమ నియోజకర్గానికి 4 రిజర్వాయర్లు కేటాయించారని, దీనివల్ల తాగునీటి కష్టాలు తొలగిపోయాయని పేర్కొన్నారు.

ఎండీ దాన కిశోర్ మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో మన హైదరాబాద్ నూరు శాతం మురుగు నీటిని శుద్ధి చేసే నగరంగా ఆవిర్భవిస్తుందన్నారు. నేటికీ మన దేశంలో మురుగును 28 శాతం మాత్రమే శుద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో ఇప్పుడి ప్పుడే 100 శాతం మురుగు శుద్ధి దిశగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కొత్త 31 ఎస్టీపీలు అందుబాటులోకి వస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందీ ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, జలమండలి ఈడీ డా. ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, సీజీ ఎంలు, జీఎంలు, అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

'మంచుకొండ' దత్తత కొనసాగించేలా చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల పేరెంట్స్ వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేకలమండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి, విద్యార్థుల అవసరాలను తీర్చుటకు పదేండ్ల పాటు విద్యాశాఖతో చేసుకున్న త్రైపాక్షిక ఒప్పందం(ఎంవోయూ) రద్దు చేయకుండా.. దత్తతను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన తాము తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలల్లో చదివించే స్తోమత లేనందున జీపీఎస్ మేకలమండిలో చదివిస్తున్నామని, మూడేండ్లుగా మంచుకొండ ఫౌండేషన్ అందిస్తున్న సేవలతో తమ పిల్లలు చదువుల్లో బాగా రాణిస్తున్నారని గుర్తుచేశారు. అలాంటిది ఇప్పుడు సదరు పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ కావడం, విద్యార్థుల సంఖ్య పెరిగిందన్న కారణంతో అర్ధంతారంగా తమ దత్తతను రద్దుచేసు కున్నట్టు విద్యాశాఖ ఉన్నతాధికారులు లేఖ ద్వారా తెలియజే యడం వల్ల అటు తమ పిల్లలకు, స్కూల్ అభివృద్ధికి తీవ్ర నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంచుకొండ ఫౌండేషన్ ముందుకురావడంతోనే ఇతర దాతలు, ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలను వదులుకోవడం వల్ల తమ పిల్లలకు అన్యాయానికి గురవుతారని, అనాథలను చేసినవారవుతారని తెలిపారు. కాబట్టి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మంచుకొండ ఫౌండేషన్ దత్తతను రద్దు చేయకుండా, కనీసం రెండేండ్ల పాటు దత్తత కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారులను, మంచుకొండ చైర్మెన్‌ను కోరుతున్నామని వారు తెలిపారు.

గణేశ్ నిమజ్జనానికి భారీ బందోబస్తు

- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు
- రాచకొండ పోలీస్ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్
- సమన్వయ సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పరిధిలో గణేశ్ నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తెలిపారు. శనివారం నిమజ్జన ఏర్పాట్లపై నాచారం ఐఐసీటీలో పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలతోపాటు తదితర జిల్లాల నుంచి వచ్చిన అధికారులు హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం విషయంలో నిర్వాహకులతో, ఇన్‌స్పెక్టర్లు సమన్వయం చేసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వొద్దని, అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. నిమజ్జనం చేసే చెరువులు, కుంటల మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నిమజ్జనం శాంతియుతంగా సజావుగా సాగేలా చూడాలన్నారు. సీసీటీవీల ద్వారా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రతిక్షణం పర్యవేక్షించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత బందోబస్తును పెంచాలని ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు వదంతులు వ్యాప్తి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, ట్రాఫిక్ డీసీపీ 1 అభిషేక్ మహంతి, ఎస్ఓటి మల్కాజ్‌గిరి డీసీపీ గిరిధర్, ఎస్బి డీసీపీ బాలస్వామి, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఎల్బి నగర్ డీసీపీ సాయి శ్రీ, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, సైబర్ క్రైమ్ డీసీపీ అనురాధ, క్రైమ్ డీసీపీ అరవింద్, రోడ్ సేఫ్టీ డీసీపీ శ్రీబాల, ఎస్ఓటి డిసిపి 2 మురళీధర్, అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



మూడోసారి లడ్డు దక్కించుకున్న కందూరు రాధిక మహేష్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ డిపోచంపల్లి పరిధిలోని రాజ రాజేశ్వర కాలనీలోని శ్రీ గణనాథుడి లడ్డు వేలం పాటలో గత 2 సంవత్సరాలుగా వరుసగా లడ్డు దక్కించుకుంటున్న కందూరు రాధిక మహేష్ రెడ్డి ముచ్చటగా మూడవసారి లక్ష రూపాయల కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రాధిక మహేష్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి కృపతోనే లడ్డు సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. రాజిరెడ్డి జి. మోహన్ రెడ్డి , ఎస్.రాజిరెడ్డి , ఎం. నరసింహ రెడ్డి, వి. బాల్ రెడ్డి వి. భూపాల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, సారంగం, ఇస్మాయిల్, సంతోషరావు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 3252 OF 2023

BETWEEN:
Kacham Leela & others ... Plaintiffs
AND
1. The Tahsildar, Bahadurpura Mandal, Hyderabad,
2. All concerned. ... Defendants

To,
All Concerned. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed a suit for Declaration to declare the Plaintiffs are the legal heirs of Late Kacham Vijay Kumar and the same is stand posted to 16-10-2023, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//By order of the Hon'ble Court//
M. REKHA RANI
Advocate
Office at 4-1-509, 2nd Floor, Troop Bazar, Hyderabad, T.S.
Cell No.79817 52256

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT HYDERABAD
O.S.No. 2671 OF 2020

Between:-
STATE BANK OF INDIA RACPC-III, A.O. Himayathnagar, Hyderabad Rep. by its Manager, Sri D.Sravan Kumar .....Plaintiff
And
Smt.Latha Rani Kancharla .....Defendant

To, Defendant,
Smt.Latha Rani Kancharla W/o Sri B.Veera Prasad, aged Major, Occ: Govt. Employee as Jr.Accounts Officer, R/o H.No.5-70, Secretariate Colony, Manikonda, Rajendra Nagar Mandal, R.R.District-TS.

Take notice that the plaintiff above named has filed the suit for recovery of Rs.2,08,702/- against you for the recovery of the arrears of car loan amount on the file of the said Court. The summons sent to you through court and RP were returned unserved. The suit is posted to 13-10-2023 for your appearance. You are therefore summoned to appear before to the said Hon'ble Court on **13-10-2023** at 10.30 am to answer you claim. In default, the matter will be heard and decided exparte in your absence.

(By Order of the Court)
N.AMARNATH
Advocate
#1-8-307, Chikkadpally, Hyderabad-500020
Cont:9849020247
Counsel for plaintiff

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT : HAYATHNAGAR. O.S.NO. 724 OF 2023.

Between:
Kairununnisa & others ..... Plaintiffs
A N D
Tahsildar Hayathnagar & another ..... Defendants

To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against the Defendants herein to declare them as owners and possessors of the suit schedule property being the legal heirs of Late Syed Basheer and also to declare them as legal heirs of decased Syed Basheer. The above suit is posted to 06-10-2023. You are hereby summoned to appear before the Hon'ble Court on 06-10-2023, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of joint half undivided share of in House bearing Municipal No.4-10-52/15, on Plot No.13, in Block No.12, in Survey No.96/1/A, admeasuring 159.09 sq. yards (out of 318.18 sq. yards), situated at Auto Nagar of Bagh Hayathnagar village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:
NORTH : 40' wide cross road No.12
SOUTH : Plot No.6
EAST : Plot No.14
WEST : Plot No.12

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM- FAMILY COURT MEDCHAL MALKAJGIR DIST AT: MALKAJGIRI
G. W.O. P. No. 67 OF 2023

Between:-
1. Sangani Shreyasi, minor rep by her father & Natural Guardian Sangani Rajeev Kumar,
2. Sangani Rajeev Kumar,
3. Dr. Sangani Karthik, ...Petitioners
And
Whosoever Concerned .....Respondent

To,
Whomsoever concerned

Please take notice that the above Petition has filed against All Concerned for a relief to appoint the Petitioner No. 2 Sangani Rajeev Kumar as guardian of the Minor i.e., Petitioner No. 1 Sangani Shreyasi, D/o Sangani Rajeev Kumar and permit to enter into Agreement of sale with the prospective purchasers and to alienate the Minors share in respect of Second Floor of house bearing Municipal No. 3-18-48 (PTI - 1020309916) with Plinth Area of 580 Sft., (including common areas such as car parking in front of main door at 2nd gate, Scooter parking in front of Common Stair Case) together with an undivided share of land admeasuring 100 Sq.yds or 83.6 Sq. Mts out of total land admeasuring 300 Sq. yds or 250.8 Sq. Mts constructed on Plot No. 48 in S. No. 47, 49 to 53 & 55 to 67 parts situated at Pragathinagar, Ramanthapur, under GHMC Uppal Circle, Uppal Mandal, the then Ranga Reddy Dist now comes under Medchal-Malkajgiri Dist by way of registered sale deed in favour of the prospective purchasers. That the Hon'ble court was pleased posted the above Petition on **19.10.2023 at 10.30 A.M** for objection if any. If any objections are not filed on that day the above petition will be heard and decided exparty.

// BY ORDER OF THE COURT //
M. Mohan Reddy
Advocate
3-18-212, Pragathinagar, Ramanthapur, Hyd-13,
9848062100

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: HAYATHNAGAR O.S. No. 654 of 2021

Between:-
B. Govardhan Reddy & another ... Plaintiffs
AND
Pisati Sathi Reddy & others ... Defendants

To,
1. A. Jagan Reddy, S/o:A. Sudarshan Reddy, Aged 48 years, Occ: Business, R/o.H.No.5-7-1/189, Near DPS School, Hariharapuram, Hyderabad.
2. Piseti Prabhakar Reddy, S/o.P. Buchi Reddy, Aged 47 years, Occ: Business, R/o. H.No.4-1-22/A, Hayathnagar,Ranga Reddy District.
3. Chithakunta Chandrasekhar Reddy, S/o. late BasiReddy, Aged 58 years, Occ: Business, R/o. Flat NO.4-52, II Floor, City Home Residency, Chaitanyapuri, Hyderabad.
4. T.Kishore, S/o: T.Jangaiah, Aged: Major, Occ:Business, R/o: H.No.8-44, Ibrahimpatan Village and Mandal, Ranga Reddy District.
5. Kunta Yadi Reddy, S/o.K. JangaReddy, Aged: Major, Occ: Business, R/o. Ragannaguda Village, KuthbullapurMandal, Ranga Reddy District.
6. Y. Mahipal Reddy, S/o. Y. LingaReddy, Aged 47 years, Occ: Business, R/o.Plot No.21& 22, Tirumala Hills, New Malakpet, Hyderabad.

...Defendant Nos. 2 to 7

NOTICE

Please take Notice that, the Plaintiffs filed a Suit for Declaration and Recovery of Possession and Declaration to Declare the alleged Registered Sale Deed Bearing Document Nos. 2544/2010 dated: 11-10-2010, 2545/2010 dated: 11-10-2010, 4474/2008 dated: 21-10-2008, 4475/2008 dated: 21-10-2008, 21995/2006 dated: 27-11-2006, 5872/2006 dated: 28-03-2006, 20721/2005 dated: 26-12-2005 null and void and not binding on the Plaintiffs and for Perpetual Injunction against the Defendants, wherein the Hon'ble Court was pleased to Order to serve the notice to You and the same is posted on **13/10/2023 at 10-30 a.m.,** for your appearance and if you fail to appear before the Hon'ble Court the matter will be decided on merits. Hence the Notice.

// By Order of the Court //
G.MADHUSUDAN REDDY
Advocate,
4239/1999
Flat No.107, IInd Floor, City Central Apartments, Beside South India Shopping Mall, Margadarshi Colony, Kothapet, Hyderabad-35

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT AT: HAYATH NAGAR O.S.NO. 214 OF 2023

BETWEEN :-
P. Lakshmaiah .....PLAINTIFFS
AND
1.M.Sriramulu and another .....DEFENDANT No.2

2.M/s.Lakshmi Housing Estates, Rep By its Managing Partner B.P.C. Sekhara Babu, S/o.Tirumala Rao, R/o.D.No.5-9-189, 2 Floor, Lenaine Estate, Opp:Chermas, Abids, Hyd.

NOTICE

Please take notice that the above case is filed by the Plaintiff for not to interference with the peaceful possession and enjoyment of the Plaintiff in and over the suit Schedule Property, against you and others defendants and the same stands posted to 06.10.2023 for your appearance either in person or through your counsel on the above said date before Hon'ble Junior civil Judge R.R.Dist, At: Hayathnagar otherwise the case will be decided as per law Hence this notice.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the Land bearing Plot No.26, and 27, admeasuring 357 sq Yads in Sy. No, 68, Situated at Abdullapurmet Village & Grampanchayat, Abdulla purmet Previously Hayath nagar) Revenue mandal R.R. District. Which is more fully described in the suit schedule of property And entire plot bounded by:-
NORTH : Plot Nos. 24 & 25,
SOUTH : 30 wide road,
EAST : 20 wide road
WEST : Neighbors Land.

//BY ORDER OF THE COURT//
G.MAHATMA
ADVOCATE

IN THE COURT OF THE III SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : SECUNDERABAD.
I.A.NO. 407 OF 2019
IN
03.N0. 116 of 2012

BETWEEN:-
M/s.SHRIRAM RAGHAVENDRA CHITS (P) LTD., ...DECREE HOLDER
AND
G. CHANDRAVATHI AND OTHERS .....JUDGEMENT DEBTORS

TO,
1 .G.Chandravathi W/o G.Govindu, aged 31 years, Occ: Proprietor, O/o Pradad Digital studio, Shop no.10, KSR Complex, MIG Bus Stop, Vithphase, K.P.H.B Hyderabad. R/o LIG-B101/F2, Phase-3, K.P.H.B., Kukatpally, Hyderabad.
2.M.Seshadri, 5/o M. Narasimha Chary, aged 53years , Occ: Gazetted head master,0/o Z.P.H.S Maddirala,M.P.Maddirala, Nalgonda Dist.R/o H.No:182/B, 24-84, Sneha Apartments, Ashok nagar, R.K.Puram, Hyderabad.
4.Ch.Ram Murthy, S/o Narasimha, aged 46 years, Occ:Superintendent,O/o M.N.J. Institute of Oncology & R.C.C., Red hills,Hyderabad-500004 . R/o Flat No.104, Shriharigoudnilayam, Gowthamnagar ,vanasthalipuram,Hyderabad.
5. GurramGovindu, S/o Appanna, Aged 37 years,Occ:Business, C/o Prasad Digital Studio Shop No.IV, KSR Complex, MIG Bus Stop,VIth Phase, K.P.H.B.Hyderabad.R/o LIG-B101/f2, Phase-3, K.P.H.B., Kukatpally, Hyderabad

Please take notice that the above I.A. is filed in the above suit against you and the same is posted on 29-09-2023 for your appearance. You are therefore directed to appear before this Hon'ble court on the above said date at 10-30 A.M. either in person or through an Advocate, failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
K. VIJAYENDER REDDY,
A.LAVAN KUMAR
Advocates
Hyderabad
Cell:9948664234

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | సెప్టెంబర్ 26, 2023 | www.navatelangana.com

పి.వై.ఎల్ గ్రేటర్ హైద్రాబాద్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ముషీరాబాద్



ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) గ్రేటర్ హైద్రాబాద్ నూతన కమిటీని విద్యా నగర్ మార్క్స్‌భవన్‌లో జరిగిన మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.రవికుమార్, కార్యదర్శి భూషణవేణీ కృష్ణ, ఉపాధ్యక్షులుగా కిరణ్ (అశోక్ నగర్), మల్లేష్ (గోల్కొండ), సహాయ కార్యదర్శులు బంగారి శ్రీనివాస్ (గాంధీనగర్), యల్లప్ప (షేక్ పేట్) కోశాధికారి భీమేష్ (అడిక్ మెట్)లతో పాటు మరో ఆరుగురు సభ్యులను పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. కాశీనాథ్, కె.ఎస్ ప్రదీప్‌లు ప్రకటించగా, సభసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రవికుమార్, బి.కృష్ణలు మాట్లాడుతూ బస్తీ సమస్యలపై, ఆస్పత్రిలో పలు సమస్యలు, రైల్వే పార్కింగ్, నిరుద్యోగులపై అనేక ఉద్యమాలను పి.వై.ఎల్ చేసిందని, భవిష్యత్‌లో అనేక ఉద్యమాలను నిర్మిస్తామన్నారు.



బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు పార్క్‌లో ఏర్పాటు చేసిన గణేష్ పూజ కార్య క్రమంలో అంబర్‌పేట బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్ రాష్ట్ర మహిళా నాయ కురాలు దేవిరెడ్డి విజిత రెడ్డి, జనార్దన్, ప్రకాష్ రెడ్డి, రాహుల్, పెంటం రమేష్, అశోక్ రెడ్డి, కళ్యాణ్, ఉష రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

- నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన మోండా మార్కెట్, రాంగోపాల్‌పేట డివిజన్ లలో సుమారు రూ. 1.77 కోట్ల రూపాయల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా మోండా మార్కెట్ డివిజన్ బండి మెట్‌లో రూ.66 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, రూ.9.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్ లైన్ పునరుద్దరణ పనులను ప్రారంభించారు. అనంతరం రాంగోపాల్ పేట డివిజన్ హైదర్ బస్తీలో రూ.26.70 లక్షల వ్యయంతో చేపట్టను న్న వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు, హైదర్ బస్తీలోనే రూ.15.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న జీహెచ్‌ఎంసీ గ్రౌండ్ కాంపౌండ్ వాల్, ఆవుల మందలో రూ.32 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు, కండోజి బజార్‌లో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్ లైన్ పనులను, నల్లగుట్ట జే లైన్ లో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టను న్న వాటర్ పైప్ లైన్ పనులు, చుట్టాల బస్తీలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్ లైన్ పనులను మంత్రి ప్రారంభించారు. కండోజిబజార్‌లో విద్యుత్ తీగలు అస్తవ్యస్తంగా ఉండటం వలన ఇబ్బందులు పడుతు న్నామని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా,



48 గంటలలో సమస్యను పరిష్కరిం చాలని సంబంధిత అధి . కారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా నల్లగుట్టలో సీసీ కెమెరాలను ఏర్పా టు చేయాలని కోరగా, 2,3 రోజులలో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. బస్తీలో త్రాగునీటి సమస్య కూడా పరిష్కారం కానున్నదని మంత్రి వివరించారు. తమ బస్తీవాసుల కోరిక మేరకు కోటి రూ పాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి బస్తీవా సులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కుర్మ బస్తీలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ శంకర్, ఈఈ సుదర్శన్, కార్పొరేటర్ లు దీపిక, చీర సుచిత్ర, మాజీ కార్పొరేటర్ లు ఆకుల రూప, అత్తిలి అరుణ గౌడ్, మల్లిఖార్జున్ గౌడ్, కిరణ్మయి, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఎలెక్ట్రికల్ ఏడీఈ దుర్గాప్రసాద్, హార్టికల్చర్ అధికారి గణేష్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరి కృష్ణ, నాగులు, గణేష్ టెంపుల్ చైర్మన్ సత్యనారా యణ, రాములు, జయరాజ్,తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతో మురికి కూపంగా మూసీ

- మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-అంబర్‌పేట

మూసీ నది హైదరాబాద్ మహానగరానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చిన నదిగా ఉండేదని, గత ప్రభుత్వాలు పట్టించుకోక మూసి మురికి కూపంగా మారిపోయిందని మంత్రి కేటీఆర్ అన్నారు. సోమ వారం అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలోని రూ.52 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ముస రాంబాగ్ బ్రిడ్జిను మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, బలాలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మూసీ, ఈసీ నదులపై రూ.545 కోట్లతో 4 బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసు కుంటున్నామని, మూసారాంబాగ్‌లో 2020లో వరదలు వచ్చినప్పుడు ఇక్కడ చాలా ఇబ్బందులు వచ్చాయని గుర్తు చేశారు. కరోనా కారణంగా కొన్ని పనులను చేయలేకపోయామని అన్నారు. 100 శాతం మురుగు నీటిని శుద్ధి చేయాలని ఎస్టీపీలను నిర్మిస్తున్నామని చెప్పారు. దుర్గం చెరువుపై నిర్మించిన వంతెన కంట అందమైన వంతెనలను నిర్మిస్తామని గోదావరి జలాలతో గండిపేట చెరువును నింపుతామని కేటీ ఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే 30,000 డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేసుకున్నామన్నారు. త్వరలోనే మరో 40,000ల ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ, మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి



నిర్మాణ పనులు ప్రారంభం అయినందుకు చాలా సంతోషంగా ఉందని , బ్రిడ్జి నిర్మాణంతో గత కొన్నేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్నందుకు సీఎం కేసీఆర్ కి, హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్‌కి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతశ్రీలత రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్రోస్, కార్పొరేటర్లు ఈ విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పద్మా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, ఎర్రబోల నరసింహారెడ్డి, పులిజాల గెల్వయ్య, దిలీప్, మధుసూదన్ రెడ్డి, అనిల్, డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, చంద్రమోహన్, ఎర్ర భీష్మ దేవ్. రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ కార్యకలాపాలపై సమగ్ర నివేదిక తయారు చేయండి



- కేంద్ర సహాయ మంత్రి నిరంజన్ జ్యోతి

నవతెలంగాణ-బేగంపేట్

ఎఫ్‌సీఐ కార్యకలాపాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని తెలంగాణ ఎఫ్‌సీఐ కమిటీకి కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ సహాయ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి సూచించారు. ఇటీ వల ఢిల్లీలో జరిగిన ఓ సమావేశం తెలంగాణ కమిటీ సభ్యులు సత్యమూర్తి, రిజ్వాన్, తిరుపతి, గౌతమ్, సీతారామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రికి వారు ఓ వినతిపత్రం అందజేశారు. అనం తరం ఎఫ్‌సీఐ కార్యకలాపాలు అంచనా వేయడానికి తెలంగాణను సందర్శించాలని నిరంజన్ జ్యోతిని కోరారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. ఎస్సీఐలో అనైతిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి ఆదేశాల మేరకు ఎఫ్‌సిఐ కార్యకలాపాలపై ఆమె సమగ్ర నివేదిక అందిస్తామని చెప్పారు.

అభివృద్ధిలో సీఎం కేసీఆర్‌కు తిరుగులేదు : శ్రీరాములు

వతెలంగాణ-అంబర్‌పేట



రాష్ట్ర అభివృద్ధిలో సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ అంబర్‌పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కృషి మరువలేనిదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్ అన్నారు. సోమవారం మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో శ్రీరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో గత 20 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, గణేష్, ప్రవీణ్ ముదిరాజ్, వెంకట్, శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

చివరి శ్వాస వరకు బీజేపీలోనే ఉంటా

- నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత

నవతెలంగాణ-అంబర్‌పేట



తాను చివరి శ్వాస వరకు బీజేపీలోనే ఉంటానని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు. ఈ మేరకు సోమవారం నల్లకుంట కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా బీజేపీ బలోపేతం కోసం పని చేస్తున్నానని , పార్టీ గౌరవించి గత జీహెచ్ఎంసి ఎన్నికల్లో టికెట్ ఇచ్చి కార్పొరేటర్‌గా గెలిపించాలని అమృత గుర్తు చేశారు. ఏ పదవి గాని, పార్టీలో ఉన్న లేకున్నా సహాయం పేద ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం పండిత్ దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంబర్ పేట అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్, బిజెపి నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు రమణ నాయుడు,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



కోఠి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన గణేశునికి సోమవారం పలువురు బీఆర్ఎస్ నేతలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్ దూత్, ఎండిసల్మాన్, ఎండీ జిలానీలను నిర్వాహకులు సన్మానించారు. అన్న ప్రసాదం పంపిణీ చేశారు.



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సూర్య నారాయణ శర్మ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షులు నరేష్, అరుణ్, వంశీ ,అరవింద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియో జకవర్గం ఫ్రెండ్స్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వినా యక మండపాన్ని సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, నర్సింగ్ ప్రసాద్, పూస గోరఖ్నాథ్, యాదగిరి, రమేష్, ప్రెసిడెంట్ పూస పాండు ,విగ్నేష్ ,అఖిల్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ముషీరాబాద్



గోషామహల్‌లో నిర్వ హించిన వినాయక పూజలో పాల్గొన్న గోషామహల్ నియో జకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మమ తా సం తోష్ గుప్తను సన్మా నిస్తున్న సురేష్ ముదిరాజ్, అల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



మంత్రి కేటీఆర్‌ని బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు రమేష్ నాయక్ మర్యా దపూర్వకంగా కలిసి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

గణనాథునికి బీఆర్ఎస్ నేతలు పూజలు

నవతెలంగాణ-అంబర్‌పేట



జై భవాని (ఫ్రెండ్స్) అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని పలువురు బీఆర్ఎస్ నేతలు దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్ల మెంట్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మదేవ్, సీనియర్ నాయకులు దాత్రిక్ నాగేందర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శి సదానందు, సునీల్ బిడ్లన్, బబ్లు సింగ్, అంటో, గుమ్మడి క్రాంతి కిరణ్, శేషు, ఆశిష్ కుమార్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం

- ప్రతి యేటా రూ.500 కోట్లు
- ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది
- టీఎస్ఎంఎస్ ఐడిసి చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యాన్ని తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని టీఎస్ ఎంఎస్ ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్రతి సం. వత్సరం 500 కోట్ల రూపాయలను నాణ్యమైన మందులకు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు. వైద్యులు. ఫార్మాసిస్టు, నర్సులు అందిస్తున్న సేవలు మరువలేనివని, వీరిని ప్రభుత్వం అన్ని విధా లుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. సోమవారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి లోని ఆడిటోరియంలో తెలంగాణ ప్రభుత్వ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫార్మాసిస్టడే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వంద మల్టీనేషనల్ కంపె నీలతో ప్రభుత్వం ఒపందం కుదుర్చుకోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మూడు నెలలకు సరిపడ మందులను అందుబాటులో ఉంచుతున్నామని ఆయన తెలిపారు. ఆన్లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరాడు. రాష్ట్రంలోని జిల్లాలలో మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ ఆసు పత్రుల సంఖ్యకూడా పెరుగుతుందని దీనిని ఫార్మాసిస్టులు, నర్సులుఅందిస్తున్న సేవలు మరువలేనివని వీరిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. సోమవారం నల్ల కుంట ఫీవర్ ఆసుపత్రి లోని ఆడిటోరియంలో తెలంగాణ ప్రభుత్వ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫార్మాసిస్ట్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫీవర్ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ కె. శంకర్, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ రామ కిషన్ ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడుకత్తి జనార్ధన్, తెలంగాణ ప్రభుత్వ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్ ప్రధాన కార్యదర్శి జానగామ ఆశోకు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్ట్ ఎదుర్కొంటున్న సమ స్యలపై ఎర్రోళ్ల శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు.

రైతు బాంధవుడు చౌదరి దేవిలాల్

- భారతలోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రైతు బాంధవుడు, మాజీ ఉప ప్రధాని చౌదరి దేవిలాల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని భారత లోక్ దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు.చౌదరి దేవీ లాల్ జయంతి వేడుకలు సోమవారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు.ముందుగా దేవిలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి జాతీయ స్థాయికి ఎదిగిన మహా నేత అని కొనియాడారు.రైతు సంక్షేమం కోసం కృషి చేసిన చౌదరి దేవిలాల్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

బీఆర్ఎస్‌లో ఓబీసీలకు అన్యాయం

- ఓబీసీ నేత వట్టె జానయ్య యాదవ్‌కు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు
- న్యాయవాది బి.శ్రవంత్ శంకర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మంత్రి జగదీష్‌రెడ్డి ప్రొద్బలంతో సూర్యాపేటకు చెందిన డీసీఎంఎస్ చైర్మెన్, ఓబీసీ నేత వట్టె జానయ్య యాదవ్‌పై తెలంగాణ పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు వట్టె జానయ్య యాదవ్ తరపు న్యాయవాది బి.శ్రవంత్ శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బెయిల్ మంజూరు పత్రాలను ఆయన అందుకున్నారు. ఓబీసీలకు బీఆర్ఎస్ పార్టీలో న్యాయం జరగడం లేదని ఆరోపించారు. సూర్యాపేట నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధపడ్డ వట్టె జానయ్య యాదవ్ పై అక్రమాస్తులు, నేరపూరిత బెదిరింపులు, దొంగతనం, దోపిడీ వంటి కేసులలో భాగంగా తెలంగాణ పోలీసులు ఆయనపై 5రోజుల వ్యవధిలో 11 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం అన్యాయమన్నారు. సూర్యాపేటలో గల చెరువులో వట్టె జాన య్య యాదవ్ 5 టన్నుల చేపలను దొంగలించినట్లు ఆరోపణలపై 19 సెప్టెంబర్, 2023న పెట్టిన ఎఫ్ఐఆర్‌కు వ్యతిరేకంగా జానయ్య యాదవ్ ముందస్తు బెయిల్ దరఖాస్తును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. రాష్ట్రం ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ కింద తన అధికార దుర్వినియోగం చేస్తుందని, మరో కొత్త ఎఫ్ఐ ఆర్ సృష్టించి వట్టె జానయ్యను అరెస్ట్ చేయడంలో గ్యారెంటీ లేదన్నారు.వట్టె జానయ్య అరెస్ట్ పై స్టే విధించాలని వారు కోరినట్లు పేర్కొన్నారు. ఇటీవలే ఒక పార్టీకి చెందిన ప్రివెంటివ్ డిటెన్షన్ కేసులో సుప్రీంకోర్టు అమీనా బేగం కేసులో తెలంగాణ రాష్ట్రంలో ప్రివెంటివ్ డిటెన్షన్ అధికార దుర్వినియోగం కేసులో తీవ్రమైన పరిశీలనలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

బీసీలంతా రాజకీయాలకతీతంగా ఐక్యం కావాలి

- ఆర్.కృష్ణయ్య, వకులాభరణం కృష్ణ మోహన్
- బీసీ సంఘాల సమావేశం వాయిదా

నవతెలంగాణ-ముషీరాబాద్



పార్లమెంటులో బీసీబిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని,మహిళా బిల్లులోబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని అందుకు బీసీలంతా రాజకీయాలకతీతంగా ఐక్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీసీ కమిషన్ చైర్మెన్ వకులాభరణం కృష్ణ మోహన్ తెలిపారు. విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 26న జరిగే బీసీ సంఘాల సమావేశం వినాయక నిమజ్జనాలు, మీలాద్ నబి ఉత్సవాలు కారణంగా అక్టోబర్ మొదటివారం కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశానికి ఆర్ కృష్ణయ్య వకులాభరణం కృష్ణమోహన్ హాజరై మాట్లాడుతూ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో మహిళా బిల్లు పెట్టాలని ప్రతిపాదించారు. అయితే మహిళా బిల్లులో బీసీ/ఎస్సీ/ఎస్టీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని కోరారు. మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో, లోక్ సభలో ఆమోదం పొందింది. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బీసీ మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీలకు రాజ్యాంగ ప్రకారం ఎస్సీ/ఎస్టీల మాదిరిగా జనాభా ప్రకారం నియోజకవర్గాలలో సీట్లు కేటాయించాలి. బి.సిలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలనే డిమాండ్ చేశారు. జనాభా లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో , జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రదపటేల్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగేందర్ గౌడ్, టి. రాజ్ కుమార్, బీసీ వెంకట్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై మండప నిర్వహకుల ఆందోళన

నవతెలంగాణ - ముషీరాబాద్

నిమజ్జనంపై కోర్టు ఆర్డర్‌కు నిరసనగా సోమవారం రాత్రి ట్యాంక్ బండ్ పై గణేష్ మండప నిర్వహ కుల ఆందోళన చేపట్టారు. హిందు పండుగల పై ప్రభుత్వం ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని నిర్వాహ కులు పోలీసులను ప్రశ్నించారు. 70 ఏళ్లుగా ట్యాంక్ బండ్ లో గణేష్ నిమజ్జనం చేయడం ఆనవాయితీ అని మండప నిర్వాహకులు అన్నారు. గత సంవత్సరం నుండి ప్రభుత్వం నిమజ్జనం పై ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ట్యాంక్ బండ్ లోనే ఖచ్చితంగా నిమజ్జనం చేస్తామని మండప నిర్వాహకులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో పోలీసులకు, మండపాల నిర్వాహకులకు కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. ట్యాంక్ బండ్ రోడ్డు పై కూర్చుని ఆందోళన చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఎట్టకేలకు పోలీసులు మండప నిర్వాహకులను అరెస్టు చేశారు. అరెస్ట్ చేస్తున్న క్రమంలో కొద్ది పాటి ఉద్రిక్తత నెలకొంది.

ఓయూ విద్యార్థి ఉద్యమకారులకు సీట్లు కేటాయించాలి

నవతెలంగాణ-ఓయూ

విద్యార్థి ఉద్యమ కారులకు ప్రతి పార్టీలో సీట్లు కేటాయించాలని ఓయూ విద్యార్థులు కోరారు.సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ విద్యార్థి సం ఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు యావత్ తెలంగాణ విద్యా ర్థులను, ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాన్ని ఊవ్వెత్తిన తీసుకెళ్లిందని, ఈ క్రమంలో అనేక మంది విద్యార్థి ఉద్యమకారులు అరెస్టులకు, లాటి దెబ్బలకు సైతం ఎదురు నిలబడి పోరాటం చేశారన్నారు. విద్యార్థుల త్యాగాల పునాదుల మీద రాష్ట్రం వచ్చిందని, తద్వారా తెలంగాణ రాజకీయ పార్టీల రాష్ట్ర శాఖలు ఏర్పాటు, అంతేకాకుండా ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న నాయకులకు ప్రభుత్వాల పాలనలో, పదవులలో ప్రముఖ స్థానం కల్పిస్తున్నాయని ఆవేదన చెందారు. ఈ సంఘటనలను ఉద్యమాల పోరుగడ్డ ఓయూ విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఖండిస్తుందన్నారు. తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే ,ఎంపీ , ఎమ్మెల్సీ టికెట్లు ఇచ్చే దగ్గరి నుండి నామినేటెడ్ పోస్టుల, వారి పార్టీ పదవుల అవకాశాల వరకు విద్యార్థి ఉద్యమ కారులకు ఇవ్వాలని, నూటికి నూరు శాతం త్యాగాలు చేసిన విద్యార్థి ఉద్యమకారులకు ఒక్క శాతం కూడా అవకాశాలు కల్పించాలన్నారు. 'ప్రభుత్వంలో, పార్టీలలో విద్యార్థి ఉద్యమకారు లకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం అంటే పోరా ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి ఉద్యమకారుల రాజకీయ డిక్లరేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ, టీఎస్ జేఏసీ, విద్యార్థి ఉద్యమ నాయకులు డా.రుద్రవరం లింగాస్వామి, డా.నలిగంటి శరత్, రామారావు గౌడ్, కంచర్ల బద్రి, గాదె వెంకట్, పాల్వాయి నాగేష్,నెహ్రూ నాయక్, డా.మేడి రమణ , డా. మాంధ్ల రవి, పూసల రమేష్, జంగిలి దర్శన్, ఎస్.నాగే శ్వర్‌రావు, మిడతపల్లి విజయ్,దర్శనం జాన్, వలిగొండ నర్సింహ, అరుణ్ కుమార్,సుమంత్,ఉదయ్, మెరిగా సైదా బాబు, ప్రశాంత్ చిన్నా,సురేష్,పాల్గొన్నారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ సేవలు అభినందనీయం



- డా. ఎన్. గౌతమ్‌రావు

నవతెలంగాణ-అంబర్‌పేట

గొప్ప రాజకీయ నేతగా, సిద్ధాంత కర్తగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చరిత్రలో నిలిచి పోయారని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు అభిప్రాయపడ్డారు. అనంతరం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌతమ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ జన సంఘ్ రెండవ అధ్యక్షు డిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఇలా అనేక రూపాలలో పార్టీ బలోపేతం కావడం కోసం పనిచే శారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణ గౌడ్, సందీప్ సాయి, నాయకులు సూర్య ప్రకాష్ సింగ్, వినోద్ యాదవ్, అనంత లక్ష్మీ, సుభాషిణి, తదితరులు పాల్గోన్నారు.

నగరంలో నిమ్మజనం ప్రత్యేకమైంది :

మనదేశ సంస్కృతిలో గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్య క్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద రాబాద్ మహానగరంలో వినాయకుని నిమ్మజనం కూడా ప్రత్యేకమైనదన్నారు. సందీప్ సాయి, కృష్ణ గౌడ్, వినోద్ యాదవ్, రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కథా 'చందనం'



కథలు చెప్పడం అంటే చాలా ఇష్టం. పాఠాలను కూడా కథల రూపంలో చెప్పడమంటే మరీ ఇష్టం.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లలను ఆకట్టుకునేలా పాఠాలు చెప్పడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. చెప్పడమే కాదు ఇప్పుడు ఏకంగా ఆ కథలపైనే పీహెచ్‌డీ చేశారు. ఆమే **డా.సిరిసిల్ల చందన.** తెలంగాణ నుండి హిందీ బాల సాహిత్యంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించిన ఆమె పరిచయం నేటి మానవిలో...

మా సొంత ఊరు సిద్దిపేట. మా నాన్న మల్లేశం, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో చేసేవారు. అమ్మ సుజాత. చిన్నప్పుడు కథల పుస్తకాలు బాగా చదివేదాన్ని. నాన్న చాలా పుస్తకాలు కొనిచ్చే వాడు. ప్రయాణాల్లో పుస్తకాలు చదివేలా మమ్మల్ని ప్రోత్సహిం చాడు. అలాగే నేను చదువుకుంది కంద్రీయ విద్యాలయంలో. అక్కడ కూడా లైబ్రరీ ఉండేది. స్కూల్లో ఉన్నప్పుడే హిందీపై ఆసక్తి పెరిగి బీఏ హిందీ చేశాను. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎ హిందీ చేశాను. దక్షిణ భారత హిందీ ప్రచార సభలో పీజీ డిప్లొమా అండ్ ట్రాన్స్‌లేషన్ అలాగే "ఎస్. గోపి నవే ముక్తక్ అనువాద్ మూల్యాంకన్" అనే అంశంపై ఎం.ఫిల్ చేశాను.

హిందీపై ఆసక్తితో...

2002లో గజ్వేల్ ప్రభుత్వ పాఠశాలలో హిందీ టీచర్‌గా జాబ్ వచ్చింది. టీచర్‌గా పిల్లలకు కథలు బాగా చెప్పేదాన్ని. హిందీలోనే మాట్లాడమని ప్రోత్సహించేదాన్ని. ప్రతి దాంట్లో పిల్లల్ని భాగస్వాములను చేసేదాన్ని. అలాగే హిందీకి సంబంధించి ఎక్కడ కాంపిటీషన్స్ జరుగుతున్నా వారు అందులో పాల్గొనేలా చూసేదాన్ని. మా వారు డా.పత్తిపాక మోహన్, ఎన్‌బిటీలో చేస్తారు. దాంతో కరోనా సమయంలో పిల్లల పుస్తకాలు చాలా చదివాను. ఆ ప్రభావం కూడా నాపై పడింది. ఆ ఆసక్తితోనే హిందీలో బాల సాహిత్యపై పీహెచ్‌డీ చేద్దామనుకున్నాను. మన తెలంగాణలో హిందీ బాలసాహిత్యంపై ఇప్పటి వరకు పీహెచ్‌డీ ఎవ్వరూ చేయలేదు. దాంతో పుస్తకాలు చాలా తక్కువ దొరికాయి. 'హిందీ బాల్ సాహిత్య: రాష్ట్రీయ పుస్తక న్యాస్‌కి సందర్భ్ మే' అంశం పైన ఉస్మానియా యూనివర్సిటీలోని హిందీ ఓరియంటల్ విభాగంలో డా.శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో ఆగస్ట్ 2023న పీహెచ్‌డి పూర్తి చేశాను. మా పిల్లలు అభ్యుదయ్ శంకర్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అనిరుధ్ శంకర్ తొమ్మిదవ తరగతి. ఈ వయసులో పీహెచ్‌డి పూర్తి చేసినందుకు మా పిల్లలు కూడా చాలా హ్యాపీగా ఫీలయ్యారు. ప్రస్తుతం టెక్నికల్ విభాగంలో డిప్యుటేషన్ పైన పని చేస్తున్నాను.

సంపాదకురాలిగా...

యూనివర్సిటీతో పాటు ఇతర సంస్థలు నిర్వహించిన అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పత్ర సమర్పణలు చేశాను. హిందీ నుండి తెలుగు, తెలుగు నుండి హిందీలోకి ఎన్నో కథలు, బాల సాహిత్యాన్ని అనువాదం చేశాను. 'సచిత్ర మలేరియా' పుస్తకాన్ని డా.పత్తిపాక మోహన్‌తో కలిసి తెలుగులోకి తెచ్చాను. దీనిని నేషనల్ మలేరియా మిషన్, న్యూ ఢిల్లీ ప్రచురించింది. 2001లో గ్రూప్ 1 విద్యార్థుల కోసం గంగ పబ్లికేషన్స్ తెచ్చిన 'మనకవులు' పుస్తకానికి సంపాదకురాలిగా ఉన్నాను. అంతే కాకుండా హిందీలోకి వచ్చిన తెలుగు పిల్లల కథల పుస్తకాలకు సంపాదకత్వం వహించాను.

స్టోరీ టెల్లర్‌గా...

సాటర్‌డే ఫన్‌డే పేరుతో పిల్లలకు కథా సాహిత్యాన్ని పరిచయం చేస్తున్నాను. దీనితో స్టోరీ టెల్లర్‌గా మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా కోవిడ్ లాక్ డౌన్ సమయంలో ఆకాశవాణిలో నేను చదివిన హిందీ కథలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసారం అయ్యాయి. తెలంగాణ బడి పిల్లల కోసం కొవిడ్ సమయంలో టీ శాట్ కోసం 25 డిజిటల్ హిందీ పాఠాలు తయారు చేశాను. అవి ఇప్పటికీ ప్రసారమవుతున్నాయి. NCERT నిర్వహించిన అనేక కార్యశాలలు, సదస్సుల్లో 'నేషనల్ రిసోర్స్ పర్సన్'గా పాల్గొన్నాను. రంగినేని చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన పిల్లల కార్యశాలలో రిసోర్స్ పర్సన్‌గా ఉండి కథా రచనలో పిల్లలకు మెళుకువలు నేర్పారు. పిల్లల లోకం వంటి సంస్థలు నిర్వహించిన కార్యశాలల్లోనూ పాల్గొన్నాను.

ఒక ఛాలెంజ్ లాంటిది

పిల్లల్ని చదువువైపు మళ్ళించడం, వారు ఇష్టంగా చదివేటట్టు చేయడం ఒక ఛాలెంజింగ్ లాంటిది. ఇప్పుడున్న పరిస్థితుల్లో పాత పద్ధతుల్లో పుస్తకాలు చూసి చెప్పడం, ఏదో చెప్పుకుంటూ పోతే కుదరదు. ఎప్పటికప్పుడు పిల్లల్ని మోటి వేట్ చేయాలి. పిల్లల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచాలి, వారిపై వారికి నమ్మకం పెంచాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు పదో తరగతి తర్వాత బయటకు వెళ్ళి కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుంది. అలాంటి పరిస్థితి రాకుండా పిల్లల్ని అన్ని విధాల సిద్ధం చేయాలి. అందుకే నేను మా స్కూల్లోని పదో తరగతి పిల్లలకు వీటిపై అవగాహనా తరగతులు నిర్వహిస్తుంటాను.





హర్యానా ఉత్సవంలో...

ఖాళీగా ఉండడం మొదటి నుండి నాకు నచ్చదు. ఎప్పుడూ ఏదో ఒక పని పెట్టుకుంటూనే ఉంటాను. గజ్వేల్ పాఠశాలలో ఉన్నప్పుడు 'ఎక్ భారత్, శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా హర్యానా రాష్ట్రంతో కలిసి చేసిన కార్యక్రమాలు మంచి గుర్తింపు తెచ్చాయి. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా గజ్వేల్ కార్యక్రమాన్ని ట్వీట్ చేయడంతో మంచి పేరును తెచ్చిపెట్టింది. చేయాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం అనే నమ్మకం వచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా హర్యానా సౌన్ పథ్ పాఠశాలకు వెళ్లి అక్కడి 'తెలంగాణ - హర్యానా' ఉత్సవంలో పాల్గొన్నాను. ఉపాధ్యాయుల శిక్షణలో కూడా ప్రత్యేకంగా డిజిటల్ కాంటెంట్, డిజిటల్ లెసన్స్ బోధన విషయంలో ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నాను.

పుస్తకాలు అందుబాటులో ఉంటే...

చాలా మంది ఇప్పటి పిల్లలు పుస్తకాలు చదవడం లేదు అంటున్నారు. కానీ అది నిజం కాదు. ఇక్కడ సమస్య ఏంటంటే పిల్లలకు పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయా లేదా అనేది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం కొన్ని పాఠశాలల్లో లైబ్రరీలు ఏర్పాటు చేసింది. అలా పిల్లలకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అలాగే పిల్లలు వాటిని చదివేలా టీచర్లు ప్రోత్సహించాలి. అప్పుడు పిల్లలు పుస్తకాలు ఇష్టంగా చదువుతారు. పిల్లలు సాధారణంగా వాళ్ళ పుట్టిన రోజులకు చాక్లెట్లు పంచుతుంటారు. కానీ నేను మా స్కూల్ పిల్లలతో చాక్లెట్లు కాకుండా స్కూల్ లైబ్రేరీకి వారి పేరుతో పుస్తకాలు డొనేట్ చేయిస్తున్నాను. అలా ఇప్పుడు చాలా మంది పిల్లలు పుస్తకాలు ఇస్తున్నారు. ఇలాంటివి పిల్లల్లో పఠనాసక్తిని పెంచుతాయి.

- సలీమ

అందం మీ సొంతం

అందంగా కనిపించాలని అందరికీ ఉంటుంది. అయితే దాని కోసం బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఇంట్లోని కొన్ని వస్తువులను కూడా ఉపయోగించి అందంగా తయారవ్వొచ్చు. అందుకోసం చిన్న చిన్న చిట్కాలు ఫాలో అయితే చాలు...

✧ ముందుగా ఏదైనా ఫేస్ వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత మెత్తటి టవల్‌తో తుడుచుకోవాలి. తర్వాత ముఖాన్ని స్క్రబ్ చేయాలి. అందుకోసం ఓ చెంచా తేనెలో, చెంచా చక్కెర కలిపి బాగా రాయాలి. అవసరాన్ని బట్టి నిమ్మరసం రెండు చుక్కలు కలుపుకోవచ్చు. ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకుని, కొద్దిసేపయ్యాక నీటితో కడిగేస్తే సరి.

✧ చెంచా చొప్పున శెనగపిండి, పాలపొడి, పాలు లేదా రోజ్ వాటర్ రెండు చెంచాలు తీసుకోవాలి. చిన్న గిన్నెలోకి చెంచా శెనగపిండి, చెంచా పాలపొడి తీసుకుని కలుపుకోవాలి. కొద్దికొద్దిగా రోజ్ వాటర్ వేసుకుని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేయాలి. పదిహేను నిమిషాలు అయ్యాక కొన్ని నీళ్ళు చల్లి నెమ్మదిగా




రుద్దుతూ చల్లని నీటితో కడిగేయాలి.

✧ ప్యాక్ తీసేసాక అలోవేరా జెల్‌తో రెండు నిమిషాలు మసాజ్ చేసి, శుభ్రం చేసుకుంటే సరి..

ముఖంలో వచ్చిన తేడాను మీరే గమనించొచ్చు. కేవలం శనగపిండే కాదు.. ముల్తానీ మట్టి, బియ్యంపిండి ఇలా ఏదైనా కలుపుకోవచువచ. పాలకి బదులు నచ్చిన పండు రసాన్ని కలిపితే అదనపు అందం మీ సొంతం.

ఇట్ల చేద్దాం

ఉల్లిపాయకు గుజ్జు మరింత రుచిగా కావాలంటే...
ఒక ఫోర్క్‌కు ఉల్లిపాయను గుచ్చి స్టవ్ మీద సన్న మంట మీద డైరెక్ట్‌గా కాల్చాలి. పూర్తిగా అన్నివైపులా కాలిన తర్వాత తొక్కను తీసేసి, మిక్సీలో వేసి రుబ్బుకుంటే సరి.. ఇలా చేసిన గుజ్జు గ్రేవీ కూరల్లోకి చాలా రుచిగా ఉంటుంది.



వివస్త్రను చేసి... మూత్రం పోసి...

పాట్నా : బీహార్‌లోని పాట్నా జిల్లాలో అమానవీయ ఘటన చోటు చేసుకున్నది. స్థానిక వడ్డీ వ్యాపారి, అతని సహచరులు రూ. 9,000 అప్పుపై రూ. 1,500 అదనపు వడ్డీ చెల్లించాలని డిమాండ్ చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేసినందుకు దళిత మహిళను వివస్త్రను చేసి ఆమెపై దాడికి తెగబడ్డారు. అంతటితో ఆగకుండా ఆమెపై మూత్ర విసర్జన చేశారు. ఈ దారుణ ఘటన పాట్నాలోని మోసింపూర్ గ్రామంలో చోటు చేసుకున్నది.

బాధితురాలు ఆస్పత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నది. తాను తీసుకున్న రుణం మొత్తాన్ని, నిర్ణీత వడ్డీని ప్రధాన నిందితుడు ప్రమోద్ సింగ్‌కు తిరిగి ఇచ్చానని చెప్పారు. అయితే, అతను మరింత డబ్బును డిమాండ్ చేశాడనీ, మేము డిమాండ్‌ను తిరస్కరించామని వెల్లడించారు. తనకు ఎక్కువ డబ్బు ఇవ్వకుంటే గ్రామంలో వివస్త్రను చేసి ఊరేగిస్తానని వడ్డీ వ్యాపారి ప్రమోద్ సింగ్ ఫోన్‌లో బెదిరించడంతో బాధితురాలు బెదిరిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది. "ఒక పోలీసు బృందం ఫిర్యాదు గురించి విచారించడానికి శనివారం గ్రామాన్ని సందర్శించింది. ఇది ప్రమోద్, అతని సహచరులకు కోపం తెప్పించింది" అని కుటుంబ సభ్యుడు చెప్పారు.

శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఆమె ఇంటికి వెళ్లి ఆమెను బలవంతంగా ప్రమోద్ ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెను బట్టలు విప్పి, కర్రలతో కొట్టారు. ప్రమోద్ అతని కుమారుడిని నా ముఖంపై మూత్ర విసర్జన చేయమని అడిగాడని ఫిర్యాదుదారు తెలిపారు. "అతను అలా చేశాడు. ఆ తర్వాత ఎలాగోలా తప్పించుకుని ఇంటికి తిరిగొచ్చాను. నిందితులు ఆధిపత్య కులానికి చెందిన వారు. గ్రామంలో దళితులకు చెందిన కొన్ని ఇండ్లు మాత్రమే ఉన్నాయి" అని వెల్లడించారు.

దాడి అనంతరం ప్రమోద్ సింగ్, అతని కుమారుడు అన్షు సింగ్ పరారీలో ఉన్నారని పాట్నా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజీవ్ మిశ్రా తెలిపారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టామన్నారు. "మేము ఐదు పోలీసు బృందాలను ఏర్పాటు చేశాం. సోదాలు నిర్వహిస్తున్నాము" అని మిశ్రా తెలిపారు.

నా టిక్కెట్ రద్దుచేసే ధైర్యముందా..?

(మొదటిపేజి తరువాయి)

ఎవరు రద్దుచేస్తారో.. పేరు చెప్పండి..' అని అన్నారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులు పాల్పడ్డారని బ్రిజ్‌భూషన్ సింగ్‌పై ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ, అవేమీ బ్రిజ్ భూషన్‌ను రాజకీయంగా బలహీనపర్చటం లేదు. తనపై వచ్చే ఆరోపణలను ఏమీ పట్టించుకోకుండా, వాటికి సమాధానమివ్వకుండా అటు బీజేపీ అధిష్టానం, ఇటు బ్రిజ్ భూషన్ వ్యవహరిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో తాను పోటీ చేస్తాననీ, తన టిక్కెట్‌ను ఎవరూ రద్దు చేయలేరని అన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది.

బ్రిజ్ భూషణ్‌కు 'పెద్ద మద్దతు' ఉన్నది : డీసీడబ్ల్యూ చీఫ్ స్వాతి మలివాల్

వీడియో వైరల్ కావడంతో బ్రిజ్ భూషణ్‌పై సోషల్ మీడియాలో వ్యతిరేకత వస్తున్నది. ఆయనపై కేసు విచారణలో ఉన్నప్పటికి అతను అహంకారపూరితంగా వ్యవహరించటాన్ని సోషల్ మీడియాలో చాలా మంది తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ మహిళా కమిషన్(డీసీడబ్ల్యూ) చీఫ్ స్వాతి మలివాల్ కూడా ఇదే రీతిలో స్పందించారు. బ్రిజ్ భూషణ్ మాటలకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బ్రిజ్ భూషణ్ సింగ్‌కు అంత శక్తి అహంకారాన్ని చూపించడానికి వెనుక "పెద్ద మద్దతు" ఉన్నదని ఆరోపించారు. "దేశానికి పతకాలు తెచ్చిపెట్టిన కూతుళ్లను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ తన టికెట్ రద్దు చేసే ధైర్యం ఎవరికి ఉందని బహిరంగంగా సవాల్ చేస్తున్నాడు? ఒక పెద్ద మనిషి మాత్రమే దీనికి బాధ్యత వహించాలి. అందుకే అతనికి అధికార అహంకారం ఉంది"అని ఆమె పేర్కొన్నారు. స్వాతి మలివాల్ గతంలోనూ డబ్ల్యూఎఫ్ఐ మాజీ చీఫ్‌ను నిందించారు. దేశంలోని మల్లయోధుల నుంచి లైంగిక వేధింపులు, నేరపూరిత బెదిరింపు ఆరోపణలు వచ్చిన తర్వాత.. అతను జైలులో ఉండాలి..పార్లమెంటులో కాదు అని ఆమె ఆరోపించారు.

కదం తొక్కిన కష్టజీవులు

న్యూఢిల్లీ : కేంద్రంలోని బీజేపీ మతోన్మాద, పశ్చిమ బెంగాల్ మమత బెనర్జీ కార్పొరేట్ ఆటవిక విధానాలకు వ్యతిరేకంగా వేలాది మంది కష్టజీవులు కోల్‌కతా వీధుల్లో కదం తొక్కారు. ఉపాధి, భూమి, ఇల్లు, ఆహార భద్రత తదితర డిమాండ్లతో కష్టజీవులు ఎర్రజెండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఎర్రజెండా పేదలకండా, మతోన్మాద బీజేపీ కుట్రలను అడ్డుకుందాం...' అంటూ కష్టజీవులు నినదించారు. కోల్‌కతాలో జరిగిన కష్టజీవుల మహా ప్రదర్శన, బహిరంగ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. విజయ రాఘవన్, బి. వెంకట్, సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యులు బికాష్ రంజన్ భట్టాచార్య మాట్లాడారు. మమతా బెనర్జీ ప్రభుత్వం పేదలను ప్రదర్శనలకు రానీయకుండా ఆటంకాలు కల్పించిందని, దిగ్బంధాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు గంటల తరబడి ప్రదర్శన, సభల్లో పాల్గొన్నారనీ వారు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని తృణమూల్ ప్రభుత్వాలను ఓడిస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయనీ, ప్రజాస్వామిక హక్కులు తిరిగి పునరుద్ధరించబడతాయని ఈ సందర్భంగా నేతలు చెప్పారు. ఒకప్పుడు బెంగాల్‌లో ఏది మాట్లాడితే... దేశమంతా అదే మాట్లాడే వారని, అటువంటి ఉన్నత చైతన్యం కలిగిన బెంగాల్ రాష్ట్రాన్ని అరాచక ఆటవిక పాలనతో మమతా బెనర్జీ అన్ని విధాల అధోగతి పాలు చేసిందని వారు అన్నారు. మమతా బెనర్జీ అవినీతితో గత రెండేళ్లుగా బెంగాల్‌లో ఉపాధిహామీ నిలిచిపోయిందని అన్నారు.

పేదల 'ఉపాధి' జాబ్ కార్డులన్నీ కబ్జా చేసిన టీఎంసీ, బీజేపీ నేతలు పందికొక్కుల్లా మింగుతున్నారని విమర్శించారు. ఈ కారణం చూపి రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుంది కనుక నిధులు ఇవ్వబోమంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదనీ ఆరోపించారు. వామపక్షాలు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.

బెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వం ఉన్న కాలంలో వ్యవసాయ రంగంలో పేదలకు నిత్యం ఉపాధి దొరికేదని, నేడు అదీ దూరమైందని అన్నారు. అక్టోబర్ 11న దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా బెంగాల్ గ్రామీణ ప్రాంతాన్నంత స్తంభింప చేస్తామనీ హెచ్చరించారు. వామపక్ష ప్రభుత్వాలు గ్రామీణ పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంపిణీ చేశాయనీ, పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాయని తద్వారా గ్రామీణ వ్యవసాయం సస్యశ్యామలంగా సాగిందని తెలిపారు. మమతా బెనర్జీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూస్వాములు, పెత్తందారులు పేదల నుంచి భూమిని దౌర్జన్యంగా లాక్కొని... భూమికి దూరం చేశారని విమర్శించారు. ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నేతలు అమీయా పాత్ర, తోషార్ ఘోష్, రాష్ట్ర కార్యదర్శి మీరా ఫర్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ గ్యాప్!

(మొదటిపేజి తరువాయి)

ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలో ప్రత్యేకించి, రాజధానిలో గణనీయంగా ఉన్న ముస్లిం ఓటింగ్ అంతా కాంగ్రెస్ వైపు మరలుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య 'రహస్య మైత్రి' ఏమీ లేదని నిరూపించుకోవటం అధికార పార్టీకి ఓ సమస్యగా మారింది. దీంతో తామిద్దరం ఒక్కటి కానేకాదని చెప్పుకునేందుకు ఆ రెండు పార్టీలూ తీవ్రంగా ప్రయత్నించాయని తెలుస్తోంది. అందులో భాగంగానే ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ మళ్లీ నోటీసులు జారీ చేసిందనే వార్తలు కూడా చక్కర్లుకొట్టాయి. అదే పరంపరలో ఇప్పుడు నామినేటెడ్ కోటాలో క్యాబినెట్ సిఫారసు చేసిన ఇద్దరి పేర్లను గవర్నర్ తిరస్కరించారనే చర్చ కొనసాగుతోంది. 'రాజకీయ వ్యూహం'లో భాగంగా ఇప్పుడు తిప్పి పంపిన ఈ పేర్లను గవర్నర్ ముందుందు ఆమోదిస్తారా..? లేదా..? అనేది వేచి చూడాలి.

ఇదేం పద్ధతి..?

(మొదటిపేజి తరువాయి)

సత్యనారాయణ... ఇద్దరూ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారనీ, దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. వారు తమ తమ రంగాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. తమిళిసైకి గవర్నర్‌గా కొనసాగే నైతిక అర్హత లేదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయ నేపథ్యముందంటూ తెలంగాణ ఉద్యమకారులను అవమానించిన గవర్నర్... తాను మాత్రం తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉంటూ నేరుగా తెలంగాణ గవర్నర్‌గా రావొచ్చా...? అని ప్రశ్నించారు. తమిళి సై రాష్ట్రానికి గవర్నరా..? లేక ప్రతిపక్ష నాయకురాలా..? అని రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ విమర్శించారు.

ఆధార్‌పై ఆధారపడడం అవసరమా?

(మొదటిపేజి తరువాయి)

ఆధారపడడం ఎంత వరకు సమంజసమని అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ ప్రశ్నిస్తోంది. ముఖ్యంగా తేమ, వేడి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో పనిచేసే వారి నుంచి ఆధార్ గుర్తింపు వెరిఫికేషన్ కోసం ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై సందేహాలు వ్యక్తం చేసింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ఇలాంటి సాంకేతికతను వినియోగిస్తే అది 'సేవల నిరాకరణ'కు దారి తీస్తుందని అభిప్రాయపడింది.

దేశంలో అనేక సేవలకు ఆధార్ ఆధారిత గుర్తింపు పద్ధతినే అనుసరిస్తున్నారు. ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు బ్యాంక్ ద్వారా నగదు బదిలీ చేయడానికి ఆధార్ గుర్తింపే కీలకం అవుతోంది. చివరికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు సైతం ఆధార్ తప్పనిసరి అవుతోంది. ఆధార్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద డిజిటల్ ఐడీ కార్యక్రమం అని మూడీస్ సంస్థ తెలిపింది. '

దేశంలోని కోట్లాది మందికి ప్రభుత్వం యూఐడీ నెంబర్లు కేటాయించింది. సంక్షేమ ప్రయోజనాలను అట్టడుగు వర్గాల ప్రజలకు చేర్చేందుకు ఆధారే ఆధారం అవుతోంది. అయితే ఈ వ్యవస్థ తరచూ వైఫల్యాలను చవిచూస్తోంది. లబ్దిదారులకు 'సేవలను నిరాకరిస్తోంది' అని మూడీస్ సంస్థ వేలెత్తి చూపింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం...ముఖ్యంగా తేమ, వేడి వాతావరణంలో పనిచేసే కార్మికుల హాజరు నమోదు కోసం ఈ సాంకేతికతను వాడడం ప్రశ్నార్థకం అవుతోందని తెలిపింది.

ఆధార్ వ్యవస్థలో వినియోగదారుల భద్రత, గోప్యతపై మూడీస్ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. 'ఆధార్, వరల్డ్ లైన్ (క్రిప్టో ఆధారిత డిజిటల్ గుర్తింపు టోకెన్) వ్యవస్థలు ఎంతటి గొప్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నప్పటికీ వినియోగదారుల సమాచార భద్రత, గోప్యతలకు సంబంధించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి' అని తెలిపింది. కొన్ని సంస్థలు పౌరుల ఆధార్ సమాచారాన్ని సేకరిస్తున్నాయని అంటూ అది సమాచార చౌర్యమే అవుతుందని స్పష్టం చేసింది.

ఆధార్ బదులు డిజిటల్ వ్యాలెట్ల వంటి వికేంద్రీకృత ఐడీ (డీఐడీ) పద్ధతులను ఉపయోగించవచ్చునని మూడీ సూచించింది. ఇవి వినియోగదారులకు మెరుగైన ప్రత్యామ్నాయం అవుతాయని, ప్రజల వ్యక్తిగత సమాచారంపై వీటికి నియంత్రణ ఉంటుందని తెలిపింది. 'కేంద్రీకృత వ్యవస్థలో బ్యాంక్, సామాజిక మాధ్యమ వేదిక లేదా ఓటర్ల జాబితా వంటివి వినియోగదారుల గుర్తింపునకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తాయి. అయితే వీటి ద్వారా వినియోగదారుని పేరు, చిరునామా, సామాజిక భద్రతా నెంబరు వంటి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎవరైనా పొందే అవకాశం ఉంది' అని మూడీస్ సంస్థ వివరించింది.

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రజలను కోరారు. తమను మళ్లీ ఆశీర్వదిస్తే మరింత ఉత్సాహంగా పని చేస్తామని తెలిపారు. సోమవారం రవీంద్రభారతిలో వైద్యారోగ్యశాఖ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆ శాఖ పదేండ్ల ప్రగతి నివేదికను విడుదల చేశారు. 310 మంది ఫార్మసిస్టులకు పోస్టింగ్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి నివేదికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో త్వరలో ఎయిర్ అంబులెన్సులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఇంతకాలం కోటీశ్వరులకే పరిమితమైన సేవలు త్వరలో పేదలకు కూడా అందనున్నాయని చెప్పారు. తొమ్మిదేండ్లలో 22,600 పోస్టులు భర్తీ చేయగా మరో 7291 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. ఔషధాల అందుబాటు, పంపిణీ ప్రక్రియలో తెలంగాణ మూడో స్థానం నుంచి త్వరలో రెండో స్థానంలోకి చేరబోతున్నదని తెలిపారు.

ప్రగతి ఇదే

29 అంశాల్లో సాధించిన ప్రగతిని గణాంకాలతో మంత్రి ఆరోగ్య తెలంగాణ పదేండ్ల ప్రగతి నివేదిక పేరుతో విడుదల చేశారు. ఆ నివేదిక ప్రకారం 2014లో తలసరి ఆరోగ్య బడ్జెట్ రూ.925 ఉండగా 2023కు రూ.3532 (నాలుగు రెట్లు) పెరిగింది. ఆరోగ్యసేవల అంచెలు మూడు నుంచి ఐదుకు, ఆస్పత్రి పడకలు 17 వేల నుంచి 34 వేలకు, ఆక్సిజన్ పడకలు 1,400 నుంచి 34 వేలకు పెరిగాయి. 2014లో ఒక్కటి కూడా లేని నియోనాటల్ అంబులెన్సులు 33, అమ్మఒడి వాహనాలు 300, పరమపద వాహనాలు 50 అందుబాటులో ఉన్నాయి. మాతా, శిశు మరణాలు 50 శాతం చొప్పున తగ్గాయి. నిటిఅయోగ్ ఆరోగ్య సూచిక ర్యాంకు 11 నుంచి మూడుకు పెరిగింది.

సీట్లే కాదు... పవరూ కావాలి

(మొదటిపేజి తరువాయి)

మాత్రమే ముఖ్యమంత్రులు అయ్యారు. పోనీ ముఖ్యమైన అధికారులుగా అయినా మహిళలు గణనీయమైన సంఖ్యలో పనిచేశారా అంటే అదీ లేదు. సీబీఐ, ఈడీ, ఐబీ వంటి సంస్థలకు ఒక్కరంటే ఒక్క మహిళ కూడా ఇప్పటి వరకూ నేతృత్వం వహించలేదు. ఎన్నికల కమిషన్, సాయుధ దళాలు, సుప్రీంకోర్టు, ఆర్‌బీఐ వంటి వాటిలో కూడా ఇప్పటి వరకూ మహిళా బాస్‌లు లేరు. దేశంలోని 200 ప్రభుత్వ రంగ కంపెనీలలో ఓ డజను కంపెనీలకు మాత్రమే మహిళా సీఈఓలు ఉన్నారు. క్యాబినెట్ కార్యదర్శి, రక్షణ కార్యదర్శి, హోం కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి వంటి కీలక పదవులేవీ మహిళలను వరించలేదు.

గ్రూప్-1 తీర్పును రద్దు చేయండి

(మొదటిపేజి తరువాయి)

సింగిల్ జడ్జి తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. సుమారు 11 ఏండ్ల తర్వాత టీఎస్‌పీఎస్సీ గతేడాది అక్టోబరు 16న తొలిసారి గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను నిర్వహించింది. ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా ఆ పరీక్షలను కమిషన్ రద్దు చేసింది. అదే నోటిఫికేషన్ మేరకు తిరిగి జూన్ 11న గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను తిరిగి నిర్వహించింది. 2,33,506 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారనీ, కేవలం ముగ్గురు అభ్యర్థులు మాత్రమే పరీక్షలను రద్దు చేయాలంటూ కోర్టుకు వచ్చారని కమిషన్ కౌంటర్ పిటిషన్‌లో వివరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ రెండుసార్లు రద్దవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని చెప్పింది. గ్రూప్-1 పరీక్షలు రాసేందుకు అభ్యర్థులు ఎన్నో వ్యయ ప్రయాసలు పడ్డారనీ, కష్టనష్టాలు ఓర్చి పరీక్ష రాశారనీ, తీరా పరీక్షను సింగిల్ జడ్జి రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడంతో వారంతా తీవ్ర నిరాశకు లోనయ్యారని తెలిపింది. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ 11న 900లకుపైగా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించినట్లు వివరించింది. ఈ పరీక్షలకు 2.33 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారనీ, కేవలం ముగ్గురు అభ్యర్థులు మాత్రమే పరీక్షను రద్దు చేయాలని పిటిషన్లు వేశారని వివరించింది. చిన్న చిన్న సాంకేతిక సమస్యల కారణంగా లక్షల మంది అభ్యర్థుల భవితవ్యాన్ని దెబ్బతీయకూడదని చెప్పింది. వెంటనే సింగిల్ జడ్జి తీర్పు అమలును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరింది. డివిజన్ బెంచ్ తీర్పు ఎలా వస్తుందోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థిస్తుందా? లేదా నిలిపేస్తుందా? అన్నది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.





ప్రపంచ రికార్డు బద్దలు కొట్టి.. పసిడి పట్టారు

- షూటింగ్‌లో భారత్‌కు తొలి స్వర్ణం
- రోయింగ్, షూటింగ్‌లో రెండేసి కాంస్యాలు
- మహిళల క్రికెట్ జట్టు బంగారం
- హాంగ్జౌ ఆసియా క్రీడలు 2023

ఆసియా క్రీడల్లో టీమ్ ఇండియా దుమ్మురేపుతోంది. తొలి రోజు ఐదు పతకాలు సాధించిన భారత్.. రెండో రోజు సిక్సర్ కొట్టింది. షూటింగ్‌లో ప్రపంచ రికార్డు బద్దలు కొట్టి మరీ మెన్స్ జట్టు పసిడి పతకం పట్టగా.. అమ్మాయిలు క్రికెట్‌లో చారిత్రక బంగారు పతకం అందించారు. షూటింగ్, రోయింగ్‌లో మరో నాలుగు కాంస్య పతాలు సొంతమయ్యాయి. రెండు పసిడి, మూడు రజత, ఆరు కాంస్య పతకాలు సహా 11 మెడల్స్‌తో భారత్ పతకాల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతుంది.

నవతెలంగాణ-హాంగ్జౌ

ఆసియా క్రీడల్లో భారత షూటర్లు, రోయర్ల జోరు రెండో రోజూ కొనసాగింది. ఈసారి షూటర్లు మూడు పతకాలు అందించగా, రోయర్లు రెండు మెడల్స్‌తో సత్తా చాటారు. యువ షూటర్ల త్రయం ఐశ్వరీ ప్రతాప్ సింగ్, దివ్యాన్షు సింగ్ పవార్, రుద్రాంక్ష్ పాటిల్‌లు ప్రపంచ రికార్డు బద్దలు కొట్టి మరీ పసిడి పతకం అందుకున్నారు. మెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో పసిడి ఫేవరేట్ చైనా షూటర్లను మనోళ్లు చిత్తు చేశారు. 1893.7 స్కోరుతో ప్రపంచ రికార్డు, పసిడి పతకం సొంతం చేసుకున్నారు. ఇక మహిళల క్రికెట్ జట్టు ఆసియా క్రీడల్లో చరిత్ర సృష్టించింది. తొలిసారి ఆసియా క్రీడల్లో పోటీపడిన టీమ్ ఇండియా అమ్మాయిలు బంగారు పతకం పట్టుకొచ్చారు. పసిడి పోరులో శ్రీలంకపై 19 పరుగుల తేడాతో గెలుపొందిన హర్మన్‌ప్రీత్ సేన.. క్రికెట్‌లో భారత్‌కు తొట్టతొలి బంగారు పతకం అందించింది. మెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ కాంస్య సాధించగా..మెన్స్ 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో విజయ్‌వీర్ సింగ్, అనీశ్, ఆదర్శ్ సింగ్ త్రయం సైతం కాంస్య పతకం దక్కించుకుంది. రోయింగ్‌లో కాక్స్‌లెస్ ఫోర్, మెన్స్ క్వాడ్రపుల్ స్కల్స్‌లో భారత్‌కు కాంస్య పతకాలు దక్కాయి. రోయింగ్‌లో పతక పోటీలు సోమవారంతో ముగియగా భారత్ రెండు రజతాలు, మూడు కాంస్యాలతో ఘనంగా ముగించింది.

ప్రపంచ రికార్డుతో పసిడి

మెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ జట్టు విభాగంలో భారత షూటర్లు అదరగొట్టారు. పసిడి ఫేవరేట్ చైనా త్రయాన్ని చిత్తు చేసి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఇటీవల బాకులో జరిగిన షూటింగ్ ప్రపంచ కప్‌లో చైనా షూటర్లు 1893.3 స్కోరుతో సరికొత్త రికార్డు నెలకొల్పారు. దీంతో హాంగ్జౌలోనూ ఆ త్రయమే ఫేవరేట్‌గా నిలిచింది. కానీ తొలి సిరీస్ నుంచీ ఆధిక్యం నిలుకుంటూ వచ్చిన మనోళ్లు ప్రపంచ రికార్డు బద్దలు కొట్టి పసిడి పతకం పట్టారు. దివ్యాన్షు సింగ్ పవార్, ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్, రుద్రాంక్ష్ బాలాసాహేబ్ పటేల్‌లు సమిష్టిగా మెరిశారు. రుద్రాంక్ష్ వరుసగా ఐదు సిరీస్‌ల్లో 104.8, 106.1, 103.8, 105.5, 106.7 స్కోరు చేయగా.. దివ్యాన్షు 104.8, 104.3, 104.6, 105.5, 106.3, ప్రతాప్ సింగ్ 104.1, 105.1, 105.3, 104.7, 105.7 స్కోరు సాధించారు. ఐదు సిరీస్‌ల అనంతరం భారత షూటర్లు 1893.7 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచారు. బాకులో చైనా నెలకొల్పిన ప్రపంచ రికార్డును తిరగరాశారు. 1890.1తో దక్షిణ కొరియా రజతం, 1888.2తో చైనా కాంస్య పతకం దక్కించుకున్నాయి.





మెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో ప్రతాప్ సింగ్ తోమర్ పతక రేసులో సత్తా చాటాడు. సహచర షూటర్లు నిరాశపరిచినా.. వ్యక్తిగత విభాగంలో పతకం దక్కించుకున్నాడు. 228.8 పాయింట్లు సాధించిన ప్రతాప్ సింగ్ తోమర్ మూడో స్థానంలో నిలిచి కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. చైనా షూటర్ 253.3 పాయింట్లతో పసిడి, 251.3 పాయింట్లతో దక్షిణ కొరియా షూటర్ రజత పతకం సాధించారు. ఇక 25 మీటర్ల మెన్స్ ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో భారత్‌కు మరో కాంస్యం లభించింది. విజయ్‌వీర్ సిద్దూ, అనీశ్, ఆదర్శ్ సింగ్ త్రయం 1718తో స్కోరు సాధించి కాంస్య పతకం నెగ్గారు.



రోయింగ్‌లో మరో రెండు

రోయింగ్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు దక్కాయి. తొలి రోజు రోయర్లు మూడు పతకాలు అందించగా, రెండో రోజు పోటీల్లో మరో రెండు మెడల్స్ వచ్చాయి. పురుషుల కాక్స్‌లెస్ ఫోర్ విభాగంలో భారత రోయర్లు సత్తా చాటారు. జస్విందర్ సింగ్, భీమ్ సింగ్, పునీత్ కుమార్, ఆశీష్‌లు రేసును 6.10.81 సెకండ్లలో ముగించారు. మూడో స్థానంలో నిలిచి కాంస్య దక్కించుకున్నారు. 6.04.96 సెకండ్లతో ఉజ్బెకిస్తాన్ స్వర్ణం నెగ్గగా.. 6.10.4 సెకండ్లతో చైనా రజతం సాధించింది. మరో ఈవెంట్‌లోనూ మనకు కాంస్యమే దక్కింది. మెన్స్ క్వాడ్రపుల్ స్కల్స్‌లో సత్నామ్ సింగ్, పర్మీందర్ సింగ్, జాకర్ ఖాన్, సుఖ్‌మీత్ సింగ్‌లు 6.08.61 సెకండ్లలో రేసు పూర్తి చేసి కాంస్య పతకం అందుకున్నారు. రోయింగ్‌లో భారత్ ఐదు పతకాలు సాధించగా.. భారత రోయింగ్ చీఫ్ కోచ్ హైదరాబాద్‌కు చెందిన ఇస్మాయిల్ బేగ్ కావటం విశేషం.



మన అమ్మాయిలు బంగారం

- పసిడి పోరులో శ్రీలంకపై ఘన విజయం

భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఆసియా క్రీడల క్రికెట్‌లో భారత్‌కు తొలి స్వర్ణం అందించారు అమ్మాయిలు. సోమవారం జరిగిన పసిడి పోరులో శ్రీలంక మహిళల జట్టును చిత్తు చేసిన హర్మన్‌ప్రీత్ సేన 19 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 116 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతీ మంధాన (46, 45 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), జెమీమా రొడ్రిగస్ (42, 40 బంతుల్లో 5 ఫోర్లు) రాణించారు. ఛేదనలో శ్రీలంక నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లకు 97 పరుగులే చేసింది. భారత యువ పేసర్ టిటాస్ సాధు (3/6) నిప్పులు చెరిగే ప్రదర్శనతో మూడు వికెట్లు పడగొట్టింది. భారత పసిడి విజయంలో కీలక పాత్ర పోషించింది.

ఈ ఏడాది జనవరిలో అండర్-19 ఉమెన్స్ టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన టిటాస్ సాధు.. అప్పుడు ఫైనల్లో ఇంగ్లాండ్‌ను ఓడించటంలో.. ఇప్పుడు ఫైనల్లో శ్రీలంకను చిత్తు చేయటంలో తనదైన పాత్ర పోషించింది. ఊహించని రీతిలో భారత ఆసియా క్రీడల జట్టుకు ఎంపికైన సాధు.. సోమవారం నాటి పసిడి పోరులో 4-2-6-3తో చిరస్మరణీయ స్పెల్‌తో తిరుగులేని గణాంకాలు నమోదు చేసింది. సాధు నాలుగు ఓవర్లలో రెండు ఓవర్లు మెయిడిన్ చేసి మూడు వికెట్లు పడగొట్టింది. సాధు దెబ్బకు కుదేలైన శ్రీలంక టాప్ ఆర్డర్.. మ్యాచ్‌లో లక్ష్యం దిశగా సాగలేదు. చామరి ఆటపట్టు (12), అనుష్క సంజీవని (1), విష్మి గుణరత్నె (0)లు సాధుకు దాసోహం అయ్యారు. హాసిని పెరీరా (25), నీలాక్షి డిసిల్వ (23), రణసింఘె (19) మిడిల్‌లో మెరిసినా.. ఫలితం దక్కలేదు. స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీయగా.. దీప్తి శర్మ, పూజ, దేవికలు తలా ఓ వికెట్ తీసుకున్నారు.

అంతకుముందు, టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ ఇండియా ఆశించిన స్కోరు సాధించలేదు. ఓపెనర్ మంధాన (46), జెమీమా రొడ్రిగస్ (42) మాత్రమే మెరిశారు. మంధాన నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో మెరువగా.. రొడ్రిగస్ ఐదు బౌండరీలతో కదం తొక్కింది. టాప్ ఆర్డర్‌లో ఈ ఇద్దరి మెరుపులతోనే భారత్ మెరుగైన స్కోరు చేయగల్గింది. షెఫాలీ వర్మ (9), రిచా ఘోష్ (9), హర్మన్ ప్రీత్ కౌర్ (2) నిరాశపరిచారు. నిషేధం అనంతరం తొలి మ్యాచ్ ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్ ఇన్నింగ్స్‌కు మంచి ముగింపు ఇవ్వలేకపోయింది. శ్రీలంక బౌలర్లలో ప్రబోధిని, సుగంధిక, ఐనోకలు రెండేసి వికెట్లు పడగొట్టారు.

ఏడాదికి రూ. 100 కోట్లు

- రాష్ట్ర సంఘాలకు బీసీసీఐ గ్రాంటు
- బీసీసీఐ ఏజీఎంలో కీలక నిర్ణయం



గోవా : రాష్ట్ర క్రికెట్ సంఘాలు ఇక నుంచి ప్రతి ఏడాది రూ. 100 కోట్ల నిధులు అందుకోనున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తో గణనీయంగా ఆర్జిస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. క్షేత్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో క్రికెట్ అభివృద్ధికి కీలక నిర్ణయం తీసుకుంది. బీసీసీఐ అనుబంధ సంఘాలు ఇక నుంచి ఏడాదికి రూ.100 కోట్లు దక్కించుకోనున్నాయి. ఈశాన్య రాష్ట్రాల సంఘాలు రూ.12.5 కోట్లు అందకోనుండగా.. పుదుచ్చేరి క్రికెట్ సంఘం రూ.17.5 కోట్లు ఖాతాలో వేసుకోనుంది. ఈ మేరకు గోవాలో జరిగిన బీసీసీఏ వార్షిక సర్వ సభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. బీసీసీఐ నుంచి అందుకునే నిధుల్లో కనీసం 85 శాతం సొమ్మును మౌళిక వసతుల కల్పన, క్రికెట్ నిర్వహణకు ఖర్చు చేయాలని బోర్డు సూచించింది. బోర్డు నుంచి ఉచితంగా అందుకునే డబ్బును బ్యాంక్ ఖాతాల్లో ఉంచకుండా.. అభివృద్దికి వెచ్చించాలని రాష్ట్ర సంఘాలను కోరింది. ఏజీఎంలో బ్యాలెన్స్ షీట్ ప్రవేశపెట్టిన బీసీసీఐ.. 2022-23 ఏడాదికి రూ.6558 కోట్లు ఆదాయం రూపంలో ఆర్జించినట్టు తెలిపింది.

ఎట్టకేలకు పాక్‌కు వీసాలు!




ఇస్లామాబాద్ : ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లో పోటీపడేందుకు భారత పర్యటనకు వస్తున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ఎట్టకేలకు వీసాలు లభించాయి. భారత్‌కు బయల్దేరేందుకు 48 గంటల ముందు ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ కార్యాలయం పాక్ క్రికెట్ జట్టుకు వీసాలు మంజూరు చేసింది. వరల్డ్‌కప్‌లో ఆడుతున్న ఇతర జట్లకు ఇప్పటికే వీసాలు ఖరారు కాగా.. పాకిస్థాన్‌కు మాత్రమే ఆలస్యం అయ్యాయి. ఇతర జట్లు ఆగస్టులోనే వీసాలకు దరఖాస్తు చేసుకోగా.. ఆసియా కప్‌లో ఆడుతున్న పాకిస్థాన్ సెప్టెంబర్ 19నే వీసాలకు దరఖాస్తు చేసింది. వీసా ఆలస్యంతో దుబాయ్‌లో శిక్షణ శిబిరం సైతం రద్దు చేసుకున్న సంగతి తెలిసిందే. వీసాల ఆలస్యంపై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేయగా.. సోమవారం సాయంత్రం గ్రీన్ సిగ్నల్ వచ్చింది. బుధవారం దుబాయ్‌కి రానున్న పాక్ జట్టు.. అక్కడి నుంచి అదే రోజు హైదరాబాద్‌కు చేరుకోనుంది. ఓ రోజు విరామం అనంతరం ఈ నెల 29న ఉప్పల్‌లో న్యూజిలాండ్‌తో వార్మప్ మ్యాచ్‌లో ఆడనుంది.

మోటో జీపీ విజేత మార్కో బెజ్జెకి



న్యూఢిల్లీ : భారత్ వేదికగా తొలిసారి జరిగిన మోటో జీపీ ఇండియన్ గ్రాండ్ ప్రీ టైటిల్‌ను మార్కో బెజ్జెకి సొంతం చేసుకున్నారు. గ్రేటర్ నోయిడాలోని బుద్ధ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరిగిన రేసులో మూనీ వీఆర్46 డుకాటి రేసింగ్ జట్టు తరపున పోటీపడిన మార్కో.. 13 ల్యాప్‌లను 36.59.157 సెకండ్లలో పూర్తి చేశాడు. తొలి ల్యాప్ నుంచే ప్రమాక్ డుకాటి జట్టు రైడర్ జార్జ్ మార్టిన్ నుంచి మార్కోకు గట్టి పోటీ ఎదురైంది. మార్కో టైటిల్ గెల్చుకోగా.. జార్జ్ మార్టిన్ రెండో స్థానంలో, మాన్‌స్టర్ యమహా రైడర్ ఫాబియో క్వార్టారరో మూడో స్థానంలో నిలిచాడు.



2 సినిమాలు.. రూ. 2000 కోట్లు

ఒకే ఏడాది రెండు సినిమాలు రెండు వేల కోట్ల రూపాయలకు పైగా వసూళ్ళు చేయటం మామూలు విషయం కాదు. ఈ విషయంలో బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్ చరిత్ర క్రియేట్ చేశారు. అంతేకాదు వెంట, వెంటనే రెండు సినిమాలతో రెండు వేల కోట్ల కలెక్షన్లు కొల్లకొట్టిన ఏకైక భారతీయ నటుడిగా షారూఖ్ నిలవడం ఓ విశేషమైతే, తన 'పఠాన్' సినిమా రికార్డ్‌ని తానే బ్రేక్ చేయటం మరో విశేషం. ఈ ఏడాది ప్రథమార్థంలో విడుదలైన 'పఠాన్' సంచలన విజయం సాధించింది. ఇక అట్లీ దర్శకత్వంలో రూపొంది, రిలీజైన 'జవాన్' చిత్రం కేవలం 18 రోజుల్లోనే 1005 కోట్లని సొంతం చేసుకుని, మరిన్ని రికార్డ్స్ దిశగా పయనిస్తోంది.

ప్రజల్లో మార్పు రావాలని చెప్పే సినిమా



పసుపులేటి వెంకటరమణ, సుమన్, అజయ్‌ఘోష్

విఆర్‌పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మావతి సమర్పణలో సుమన్, అజయ్ ఘోష్, కిషోర్, వెంకట రమణ, ప్రగ్య నైనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'జనం'. వెంకట రమణ పసుపులేటి స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్‌ను సోమవారం ఫిలించాంబర్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ ఘోష్, నిర్మాతలు టి. రామసత్యనారాయణ, సాయి వెంకట్, దర్శకుడు వి.సముద్ర తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ, 'నేను నటించిన 'నేటి భారతం' కోవలో వస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న కరప్షన్‌తో పాటు అన్యాయాలు, అక్రమాల గురించి చూపించే సినిమా. ఎలక్షన్స్ సమయంలో ఈ చిత్రం రావడం గొప్ప విషయం. ప్రజల్లో మార్పు రావాలని చెప్పే చిత్రం' అని తెలిపారు.

దర్శక, నిర్మాత పసుపులేటి వెంకట రమణ మాట్లాడుతూ, 'నేను ఇందులో మాజీ నక్సలైట్‌గా, సుమన్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. ఈ చిత్రాన్ని రెండు పార్ట్‌లుగా చేస్తున్నా. పార్ట్ 1 షూటింగ్ పూర్తయింది. పార్ట్ -2 త్వరలో ప్రారంభమవుతుంది. నిజాయితీకి.. ప్రజా స్వామ్యానికి మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్రం. మా బ్యానర్‌లో నిర్మిస్తున్న 3వ చిత్రమిది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అని అన్నారు.

చంద్రముఖి 2.. అందర్నీ మెప్పిస్తుంది



కంగనా రనౌత్, రాఘవ లారెన్స్, మహిమా నంబియార్

రాఘవ లారెన్స్ హీరోగా, బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'చంద్రముఖి 2'. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా ఈనెల 28న ఈ సినిమా విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం యువి మీడియా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రాఘవ లారెన్స్ మాట్లాడుతూ,'రజనీకాంత్ ఆశీస్సులతో ఈ సినిమా చేశాను. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. కంగనాతో నటించాలని అందరికీ డ్రీమ్ ఉంటుంది' అని తెలిపారు.

నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ, 'ఈ సినిమాని భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నాం. మొదటిపార్ట్ కంటే రెండవ పార్ట్ పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

'మాకు ఈ సినిమాను ఇచ్చిన లైకా వారికి థ్యాంక్స్. కంగనా, లారెన్స్ మాస్టర్ ఈ సినిమా ఒప్పుకోవడం సంతోషంగా అనిపించింది. ఎన్వీ ప్రసాద్ ఈ సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు' అని దర్శకుడు పి.వాసు చెప్పారు. కంగనా రనౌత్ మాట్లాడుతూ, 'చంద్రముఖి అనే ప్రయాణం నాకు ఎంతో స్పెషల్. దర్శకుడు వాసుకి థ్యాంక్స్. లారెన్స్ మాస్టర్‌ని మిస్ అవుతాను. కీరవాణి మా సినిమాకు అతి పెద్ద బలం' అని అన్నారు. "చంద్రముఖి 2లో దెయ్యాన్ని చూపించకుండానే అంతలా భయపెట్టారు. మొదటి పార్ట్‌లో విద్యా సాగర్ ఓ మార్క్ సెట్ చేశారు. నా శక్తి మేరకు నేను పని చేశాను' అని ఎం ఎం కీరవాణి చెప్పారు.

నవచిత్రం

ఈ తరం యువతకు రోల్ మోడల్



వి.వి.ఎస్.లక్ష్మణ్, ముత్తయ్య మురళీధరన్

టెస్ట్ క్రికెట్ చరిత్రలో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్, లెజెండరీ ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా రూపొందిన సినిమా '800'. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ సంస్థ నిర్మించింది. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ సమర్పణలో అక్టోబర్ 6న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా వీవీఎస్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా సోమవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బిగ్ టికెట్ ఆవిష్కరణ లక్ష్మణ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మైదానంలో మురళీధరన్ సాధించినది మాత్రమే కాదు, అతని జీవితం అంతా ఇన్స్పిరేషన్. ఆయన గొప్ప క్రికెటరే కాదు.. మంచి మనసు ఉన్న వ్యక్తి, నిగర్వి. ఈతరం యువతకు రోల్ మోడల్' అని తెలిపారు.

'లక్ష్మణ్ గొప్ప క్రికెటర్. నాకు క్లోజ్ ఫ్రెండ్. మేం మైదానంలో వేర్వేరు దేశాలకు ఆడినప్పటికీ... మైదానం బయట సచిన్, అనిల్ కుంబ్లే, గంగూలీ స్నేహితులుగా ఉన్నాం' అని ముత్తయ్య మురళీధరన్ చెప్పారు.

శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, 'ఒక మనిషి జర్నీలో ఇంత ఎమోషన్ ఉంటుందా? అని ఆశ్చర్యపోయా. కన్నీళ్లు పెట్టుకునే సన్నివేశాలు ఎన్నో ఈ సినిమాలో ఉన్నాయి. ఈ సినిమా నా లైఫ్‌లో ఒక మంచి మెమరీ' అని అన్నారు.

ఛాలెంజింగ్ రోల్ చేశా



ప్రగతి శ్రీ వాస్తవ

'పెదకాపు-1'లో నా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. నా పాత్రే కాదు ఇందులో ఉండే పాత్రలన్నీ కథలో చాలా కీలకం. దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల సినిమాలు చూశాను. ఆయన సినిమాల్లో హీరోయిన్ పాత్రలు చాలా బలంగా ఉంటాయి. ఇందులో కూడా నా పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది' అని నాయిక ప్రగతి శ్రీవాస్తవ అన్నారు. విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిన న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ 'పెదకాపు-1'. ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈనెల 29న ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో హీరోయిన్ ప్రగతి శ్రీవాస్తవ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

'పెదకాపు కథ శ్రీకాంత్ చెప్పినప్పుడు మొదటి నుంచి చివరి వరకూ మంచి సస్పెన్స్‌తో చాలా క్యాచీగా అనిపించింది. 'మనుచరిత్ర' తర్వాత నేను చేసిన సినిమా ఇది. ఇందులో నా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. దీనిలో సవాల్‌తో కూడిన పాత్ర చేయడం ఒక నటిగా నాకు ఆనందాన్ని ఇచ్చింది. ఈ పాత్ర చాలా సహజంగా వచ్చింది. ఈ పాత్రలో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి. విరాట్ కర్ణ చాలా సపోర్టివ్ కోస్టార్. ఈ సినిమాలో తన పాత్ర ప్రయాణం అద్భుతంగా ఉంటుంది. ప్రస్తుతం 'గంగం గణేశా' చేస్తున్నా'. అలాగే కొన్ని కథలు ఇప్పటికే విన్నా'.

ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్



విభీష, అనిల్

సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'రుద్రంకోట'. ఏఆర్ కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. అనిల్, విభీష, అలేఖ్య హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రం ఈ నెల 22న స్క్రీన్ మాక్స్ సంస్థ ద్వారా 200 థియేటర్లకు పైగా విడుదలై, పాజిటివ్ టాక్‌తో రన్ అవుతోంది.

ఈ సందర్భంగా చిత్ర బృందం ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్‌లో సమర్పకులు జయలలిత మాట్లాడుతూ, 'మా చిత్రాన్ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. విడుదలైన అన్ని ఏరియాల నుండి మంచి స్పందన వస్తోంది. కథ, కథనాలతో పాటు సంగీతం, దర్శకత్వం, నటీనటుల పర్ఫార్మెన్స్, నా పాత్ర.. ఇలా ప్రతి అంశం గురించి ఆడియన్స్ మాట్లాడుతున్నారు' అని తెలిపారు. 'జయలలిత ఎంతో సపోర్ట్ చేశారు. మా టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. ఆ కష్టానికి తగ్గ ఫలితం ఈ రోజు మాకు దక్కింది. స్క్రీన్ మాక్స్ వారు 200 థియేటర్స్‌లో భారీగా రిలీజ్ చేశారు. బి.గోపాల్, కాట్రగడ్డ మా చిత్రాన్ని మెచ్చుకుని నాకు సన్మానం చేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. ఈ సినిమాలోని కాన్సెప్ట్‌కి ప్రేక్షకులు మంచి మార్కులు వేశారు. మా చిత్రాన్ని ఆదరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు' అని దర్శకుడు రాము కోన అన్నారు.


'ఇలాంటి అరుదైన చిత్రంలో నటించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో మేం పోషించిన పాత్రలకు మంచి గుర్తింపు లభించడం మరింత సంతోషంగా ఉంది. జయలలిత పోషించిన పాత్ర హైలెట్‌గా నిలిచింది. కథ, కథనం, విజువల్స్, సంగీతం..పాత్రల తీరు..ఇలా ప్రతీదీ ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్నాయి' అని నాయకానాయికలు తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బ్యాంక్ బోర్డుల్లో ఒక్కరిద్దరిదే ఆధిపత్యం

- ఆ పద్ధతులను మానుకోవాలి
- చర్చలు స్వేచ్ఛగా జరగాలి



ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

న్యూఢిల్లీ : బ్యాంక్ బోర్డుల్లో ఒక్కరిద్దరే ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న విషయాలు తమ దృష్టికి వచ్చాయని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. సోమవారం అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌ల డైరెక్టర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శక్తికాంత దాస్ మాట్లాడుతూ.. "పెద్ద వాణిజ్య బ్యాంకులలో కూడా ఒకరు లేదా ఇద్దరు బోర్డు సభ్యుల అధిక ఆధిపత్యం మా దృష్టికి వచ్చింది. అలాంటి చర్యలు మానుకోవాలి. బోర్డు చర్చలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. బోర్డులో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు, లేదా ఛైర్మన్ లేదా వైస్ ఛైర్మన్ ఆధిపత్యం లేదా అధిక ఆధిపత్యం ఉండకూడదు. మేము పెద్ద వాణిజ్య బ్యాంకులలో కూడా దీనిని గమనించాము. ఇది మంచి మార్గం, విధానం కాదు." అని అన్నారు. డైరెక్టర్లందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని.. ఒక అంశంలో ఫలానా డైరెక్టర్ మాటే తుది నిర్ణయం కాకూడదని శక్తికాంత దాస్ బ్యాంకర్లకు సూచించారు.

గతంలో యెస్ బ్యాంక్ సంక్షోభంలోకి జారిన విషయం తెలిసిందే. ఎస్బీఐ నేతృత్వంలో ప్రభుత్వం బెయిల్ ఇప్పించింది. దీనికి ఆర్బీఐ మద్దతు ఇచ్చింది. యెస్ బ్యాంక్ కో-ఫౌండర్ రాణా కపూర్ ఆ బ్యాంక్‌కు అప్పట్లో ఎండీ, సీఈఓగా ఉన్నారు. బ్యాంక్ నిధులను దారి మళ్లించి.. దివాలా తీసేలా చేశారు. ఆ తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ చీఫ్ చందా కొచ్చర్ క్విడ్‌ప్రోకో కేసు తెలిసిందే. వీడియోకాన్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇవ్వడం ద్వారా ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు మేలు జరిగేలా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే శక్తికాంత దాస్ బ్యాంకర్లను హెచ్చరించినట్లు తెలుస్తోంది.

అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్‌లకు డైరెక్టర్లుగా ఎన్నుకోబడిన వారు రిస్క్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇతర బ్యాంకింగ్ అంశాల్లో నైపుణ్యం కలిగి ఉండాలని దాస్ సూచించారు. సమావేశాల్లో ముందుగానే సిద్ధం చేసుకున్న ఎజెండా నోట్స్‌ను పరిశీలించి సంబంధిత ప్రశ్నలు అడగాలని తెలిపారు. డైరెక్టర్లు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడం, స్పష్టం చేయడం చాలా ముఖ్యమన్నారు.

ముగియనున్న ఎల్ఐసీ 'ధన వృద్ధి' గడువు

LIC's DHAN Vriddhi

హైదరాబాద్ : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) సింగిల్ ప్రీమియం పాలసీ ధన వృద్ధి గడువు సెప్టెంబర్ 30తో ముగియనుంది. ఆసక్తి కలిగిన పాలసీదారులు గడువు లోపే దీన్ని కొనుగోలు చేసుకోవచ్చని ఆ సంస్థ తెలిపింది. గత జూన్‌లో ప్రారంభించిన ఈ పాలసీ పరిమిత ఆఫర్ గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుందని వెల్లడించింది. పొదుపుతో పాటు బీమా కవరేజీ కావాలనుకునే వారు ఎల్ఐసీ ఏజంట్లు, ఎల్ఐసీ శాఖలను సంప్రదించాలని సూచించింది. ధన వృద్ధి పాలసీ ఆన్‌లైన్‌లోనూ లభ్యం అవుతుందని తెలిపింది. ఈ పాలసీలో బీమా కవరేజీతో పాటు మీరు పెట్టే పెట్టుబడి సొమ్ముపై రిటర్న్ హామీ లభిస్తుంది. ఈ పాలసీ టెన్యూర్‌లో పాలసీదారుడు మరణిస్తే కుటుంబ సభ్యులకు ఆర్థికంగా సాయం అందిస్తుంది మెచ్యూరిటీ సమయం ముగిసిన తర్వాత గ్యారంటీ రిటర్న్ మొత్తం అందజేస్తుంది. 32 ఏండ్ల నుంచి 60 ఏండ్ల లోపు వారు ఈ పాలసీ తీసుకోవడానికి వీలుంది.

హయర్ నుంచి కె800 జిటి గూగుల్ టీవీ సీరిస్

న్యూఢిల్లీ : ప్రముఖ గృహోపకరణాల తయారీ సంస్థ హయర్ కె800జిటి టీవీ సీరిస్‌ను విడుదల చేసినట్టు తెలిపింది. వేగవంతమైన, ఎలాంటి ఇబ్బందులేని గూగుల్ యుఐ, యుఎక్స్, గూగుల్ అసిస్టెంట్, ఇంటర్నల్ క్రోమ్ కాస్ట్, గూగుల్ ప్లే స్టోర్ ఫీచర్‌లు కలిగి ఉందని పేర్కొంది. 65, 55, 50, 43యుహెచ్‌డ్ అంగుళాల పరిమాణంలో లభించనుందని తెలిపింది. ప్రారంభ ధరను రూ.16,990గా నిర్ణయించినట్టు తెలిపింది.

ఐదేండ్ల గరిష్టానికి ఉక్కు దిగుమతులు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో చైనా నుండి భారత్ దిగుమతి చేసుకున్న ఉక్కు ఎగుమతులు ఐదేండ్ల గరిష్ట స్థాయికి చేరాయి. గడిచిన ఏప్రిల్-ఆగస్టు సమయంలో చైనా భారతదేశానికి రెండవ అతి పెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉంది. 0.8 మిలియన్ మెట్రిక్ టన్నులను విక్రయించింది.ఇది అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 69 శాతం పెరిగింది.ప్రపంచంలోని అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారు చైనా ఎక్కువగా కోల్డ్ రోల్డ్ కాయిల్ లేదా షీట్‌లను భారత్‌కు ఎగుమతి చేసింది. ఏప్రిల్-ఆగస్టు కాలంలో భారత్ 2.5 మిలియన్ టన్నుల ఫినిష్డ్ స్టీల్‌ను దిగుమతి చేసుకుంది.

టాటా సన్స్ ఐపీఓ రావొచ్చు..!

న్యూఢిల్లీ: కార్పొరేట్ దిగ్గజం టాటా సన్స్ త్వరలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానుందని సమాచారం. ఒకవేళ అదే జరిగితే భారత్‌లోనే అతిపెద్ద ఇష్యూగా నిలువనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల టాటా సన్స్‌ను 'అప్పర్ లేయర్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ'గా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ కేటగిరీలోకి వచ్చిన సంస్థ మూడేండ్లలో స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ కావాల్సి ఉంటుంది. టాటా సన్స్ ప్రస్తుత విలువ రూ.11 లక్షల కోట్లని అంచనా!. ఒక వేళ ఐపీఓకు రావద్దనుకుంటే కంపెనీని పునర్‌వ్యవస్థీకరించడం వల్ల ఆర్బీఐ నిబంధనల నుంచి మినహాయింపు పొందవచ్చు.

మహిళలపై వాతావరణ మార్పుల ప్రభావం

- పేదరికం, అనారోగ్యంతో సతమతం
- పంటపని, ఇంటిపనికే పరిమితం



న్యూఢిల్లీ : లింగ సమానత్వానికి సంబంధించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో పురోగతిపై ఐక్యరాజ్యసమితికి చెందిన మహిళా సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ సంస్థ ఇటీవల ఓ నివేదికను విడుదల చేసింది. 2030 నాటికి ప్రపంచ మహిళా జనాభాలో సుమారు 8% మంది పేదరికంలో మగ్గుతుంటారని, నాలుగో వంతు మంది ఆహార అభద్రతను చవిచూస్తారని ఆ నివేదిక హెచ్చరించింది. 'నాయకత్వ స్థానాలలో లింగ అసమానతలు అధికంగా ఉన్నాయి. పురుషులు, మహిళల మధ్య ఇంటిపని పంపకంలో చాలా వ్యత్యాసముంది. భద్రత విషయంలో కూడా అసమానతలు ఉన్నాయి' అని వివరించింది.

నివేదిక ప్రకారం...వాతావరణ మార్పుల కారణంగా శతాబ్దం మధ్య నాటికి 1.6 కోట్ల మందికి పైగా మహిళలు, బాలికలు పేదరికంలోకి జారుకుంటారు. మరో 23.6 కోట్ల మంది ఆహార అభద్రతకు లోనవుతారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం తన వాతావరణ మార్పుల ప్రణాళికలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. మహిళల కుటుంబ బాధ్యతలు వాతావరణంతోనే ముడిపడి ఉంటాయి. ఇంటికి అవసరమైన నీరు తేవడం, పశువుల కోసం గ్రాసాన్ని సేకరించడం, తన కుటుంబానికి ఆహార భద్రత కల్పించడం వంటి పనులన్నీ మహిళల పైనే పడుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ వంట చెరకు తెచ్చే బాధ్యత మహిళలదే. ఈ విధుల నిర్వహణకు మహిళలు అనేక గంటల పాటు శ్రమించాల్సి వస్తోంది. ఉద్యోగావకాశాలు తగినంతగా లేకపోవడం, ఒకవేళ ఉద్యోగం దొరికినా వేతనాలు తక్కువగా ఉండడం వంటి కారణాలతో మహిళలు సామాజికంగా, ఆర్థికంగా బలహీనుల వుతున్నారు.

పశ్చిమ మహారాష్ట్రలో మహిళలు తాగునీటి కోసం చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో ఇతర ఇంటిపనులు చేసేందుకు వారికి చాలా తక్కువ సమయం దొరుకుతోంది. దారుణమైన పరిస్థితి ఏమంటే కొన్ని గ్రామాలలో పురుషులు ఎక్కువ మంది మహిళలను వివాహం చేసుకుంటున్నారు. ఎందుకో తెలుసా? ఇంటికి అవసరమైన తాగునీరు తెస్తుందని. ప్రభుత్వం మాత్రం దేశ ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందజేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటోంది. అయితే దేశంలో ఎంతమందికి రక్షిత మంచినీరు లభిస్తోందో చెప్పే వివరాలేవీ ప్రభుత్వం వద్ద లేవు. ఇక వంట కోసం కట్టెలు తేవడం కూడా మహిళల పనే. పోనీ ఆ కట్టెలు ఏమైనా దుమ్మూ ధూళి లేకుండా ఉంటాయా అంటే అదీ లేదు.

అలాంటి వంట చెరకు వాడకంతో మహిళల ఆరోగ్యం దెబ్బతింటోంది. భారతీయ కుటుంబాలలో మూడో వంతు ఇప్పటికీ వంట చెరకు పైనే ఆధారపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో 47%, పట్టణ ప్రాంతాలలో 6.5% కుటుంబాలకు ఇప్పటికే కట్టెల పొయ్యిలే దిక్కు. గ్యాస్ ధరలు అధికంగా ఉండడంతో పేదలు దాని వినియోగంపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇక వ్యవసాయ పనులలో మహిళల భాగస్వామ్యం గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. వ్యవసాయ పనులలో ఎండనక, వాననక శ్రమిస్తున్న మహిళలు అనేక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.

ఉత్తమ పర్యాటక గ్రామాలుగా

పెంబర్తి, చంద్లాపూర్

అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని 27న అవార్డులందజేత

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ కు చెందిన పెంబర్తి, చంద్లాపూర్ గ్రామాలు 2023 ఏడాదికి గాను ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిలిచాయి. ఇప్పటికే తెలంగాణ కళలకు, సాంస్కృతిక, పర్యాటక కేంద్రాలకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. తాజాగా ఈ రెండు గ్రామాలను ఉత్తమ పర్యాటక గ్రామాలుగా ఎంపిక చేసినట్టు కేంద్ర పర్యాటక శాఖ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. 27న అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగే కార్యాలయం లో ఈ అవార్డులను అందజేయనున్నట్టు వెల్లడించింది.

హస్తకళలతో ఆకర్షిస్తోన్న పెంబర్తి

కాకతీయుల కాలం నుంచీ హస్తకళలకు పెంబర్తి ప్రసిద్ధి చెందింది. ఇత్తడి, కంచు లోహాలతో ఈ గ్రామంలో తయారు చేసే కళాకృతులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉంది. అమెరికా, జర్మనీ, బెల్జియం, జపాన్, తదితర దేశాలు ఈ హస్తకళలను దిగుమతి చేసుకుంటున్నాయి. ముఖ్యంగా సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే కళాకృతులు, దేవతల విగ్రహాలు, కళాఖండాలు, గృహ అలంకరణ వస్తువులెన్నో ఇక్కడి కళాకారుల నైపుణ్యంతో చేతివృత్తులు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తాయి. అలాగే ప్రతి ఏటా దాదాపు 25 వేల మంది పర్యాటకులు ఈ గ్రామాన్ని సందర్శిస్తున్నట్టు రికార్డులు చెబుతున్నాయి. అయితే తెలంగాణకే సొంతమైన ఈ సంస్కృతి, కార్మికుల కృషితో జరుగుతోన్న వ్యాపారాన్ని దృష్టిలో ఉంచుకుని.. పెంబర్తిని కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపిక చేసింది. అలాగే పెంబర్తి ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ గుర్తింపు విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకుంది.





చంద్లాపూర్ 'గొల్లభామ' చీరలు

రంగనాయక స్వామి దేవాలయం, పరిసర ప్రాంతాలు గ్రామీణ పర్యాటకానికి ప్రసిద్ధి చెందడంతో పాటు ఇక్కడి గొల్లభామల చీరలకున్న ప్రత్యేకత కారణంగా ఈ ప్రాంతాన్ని ఉత్తమ పర్యాటక గ్రామంగా కేంద్రం గుర్తించింది. తెలంగాణ నుంచి పెంబర్తి, చంద్లాపూర్ లు ఉత్తమ పర్యాటక గ్రామాలుగా ఎంపికవడం పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికలతో పాటు, ఇటీవల నిర్వహించిన జీ 20 సదస్సులోనూ భూదాన్ పోచంపల్లి ఇక్కత్ చీరలను, నేతన్నలు నేసిన కండువాలను వివిధ దేశాల అధినేతలకు, విదేశీ ప్రముఖులకు అందజేసినట్లు గుర్తు చేశారు. అలాగే 2021లో భూదాన్ పోచంపల్లి గ్రామానికి డబ్ల్యూఎస్ డబ్ల్యూటీఓ ఉత్తమ పర్యాటక గ్రామంగా గుర్తింపు కల్పించే విషయంలో కేంద్రం ప్రత్యేక చొరవతీసుకుందని గుర్తు చేశారు.

చెరువులో పడిన బాలుడ్ని కాపాడబోయి..

ముగ్గురు మహిళలు మృతి

- నలుగురి మృతితో గ్రామంలో తీవ్ర విషాదం
- ముగ్గురిని బయటకు తీసిన గ్రామస్తులు
- బాలుడి కోసం కొనసాగుతున్న గాలింపు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఆనందంగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన ఆ కుటుంబంలో ఒకేసారి నలుగురు మృతి చెందడంతో విషాదం నెలకొంది. పండగకు వచ్చిన ఆ కుటుంబంలో బాలుడు నీట మునగడంతో .. అతన్ని కాపాడబోయి.. ముగ్గురు మహిళలు ఒక్కసారిగా చెరువులో పడి నీట మునిగి మృతి చెందారు. కాగా, మహిళల మృతదేహాలను గ్రామస్తులు బయటకు తీసినప్పటికీ బాలుడి శవం ఇంకా దొరకలేదు. దాంతో గాలింపు కొనసాగుతూనే ఉంది. ఈ సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగాయిపల్లి గ్రామంలో ఆదివారం దళితులు.. గ్రామదేవతలకు బోనాల పండుగను నిర్వహించుకున్నారు. కాగా గ్రామానికి చెందిన ఫిరంగి చంద్రయ్య ఇంటికి బోనాల పండగ సందర్భంగా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం అంబర్‌పేట గ్రామానికి చెందిన అతని బావమరుదుల భార్యలు దొడ్డ బాలమణి(30) ఆమె కుమారుడు చరణ్(6), దొడ్డ లక్ష్మి(25) చుట్టపు చూపుగా వచ్చారు. కాగా, సోమవారం మధ్యాహ్నం సమయంలో దొడ్డ బాలమణి ఆమె కుమారుడు చరణ్, తోటికోడలు దొడ్డ లక్ష్మితోపాటు ఫిరంగి చంద్రయ్య కూతురు లావణ్య(20) కలిసి గ్రామ పెద్ద చెరువు బతుకమ్మ మెట్ల వద్ద బట్టలు ఉతకడానికి వెళ్లారు. అదే సమయంలో చరణ్ నీటిలో ఆడుతూ కాలుజారి మునిగిపోయాడు. అక్కడే ఉన్న అతని తల్లి బాలమణి కొడుకును కాపాడేందుకు నీటిలోకి వెళ్లగా ప్రమాదవశాత్తు ఆమె కూడా మునిగి పోయింది. దాంతో గట్టుపై ఉన్న ఇద్దరు మహిళలు కాపాడటానికి నీటిలోకి వెళ్ళగా వారు కూడా మునిగి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు వద్దకు వచ్చి నీటిలో మునిగి మృతి చెందిన ముగ్గురు మహిళల మృతదేహాలను బయటకు తీయగా బాలుడి కోసం వెతికారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాలుని శవం కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ శ్రీధర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు.

ఇదేం పద్ధతి ?

ఎంఈఎంఈపై

పార్లమెంటరీ కమిటీ అసంతృప్తి

- సంప్రదింపుల తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచన

న్యూఢిల్లీ: నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం ప్రకారం విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన ఉన్నత విద్యా సంస్థలో ఎప్పుడైనా చేరవచ్చు. అలాగే విద్యా సంవత్సరం మధ్యలోనే సంస్థను వదిలేసి వెళ్లవచ్చు. అంటే ప్రవేశం, నిష్క్రమణలపై (మల్టిపుల్ ఎంట్రీ అండ్ మల్టిపుల్ ఎగ్జిట్-ఎంఈఎంఈ) విద్యార్థులే నిర్ణయం తీసుకోవచ్చు. అయితే దీనిపై విద్యార్థులు, అధ్యాపకుల నుండి విమర్శలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సైతం ఈ విధానంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎంఈఎంఈ పద్ధతిని అమలు చేసే ముందు సంబంధిత వ్యక్తులందరితోనూ చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ కమిటీకి బీజేపీ ఎంపీ వివేక్ ఠాకూర్ నేతృత్వం వహించారు. ఎంఈఎంఈ విధానాన్ని అనుసరిస్తే ఉన్నత విద్యా సంస్థలు అనేక సమస్యలు ఎదుర్కొంటాయని కమిటీ అభిప్రాయపడింది. ఇటీవల జరిగిన ప్రత్యేక సమావేశాలలో కమిటీ తన నివేదికను పార్లమెంట్ ముందు ఉంచింది. ఎంఈఎంఈ పద్ధతి పశ్చిమ దేశాలలో విజయవంతం అయినప్పటికీ మన దేశంలో దీనిని అమలు చేయడం కష్టమని కమిటీ అభిప్రాయపడింది. 'ఈ పద్ధతిని అమలు చేస్తే విద్యా సంవత్సరం మధ్యలో ఎంతమంది విద్యార్థులు చేరతారో, ఎంతమంది వెళ్లిపోతారో అంచనా వేయడం సంస్థలకు కష్టమవుతుంది. వచ్చే వారు, పోయే వారిపై స్పష్టత లేనప్పుడు విద్యార్థులు-అధ్యాపకుల నిష్పత్తిపై ప్రభావం పడుతుంది' అని తెలిపింది. ఈ సమస్యపై విద్యా సంస్థలు సరిగా ఆలోచించడం లేదని, సమస్య ఎదురైనప్పుడు దానిని ఎలా పరిష్కరించాలో వాటికి తెలియదని వ్యాఖ్యానించింది.

ఎంఈఎంఈ విధానంతో విద్యార్థులకు తమకు నచ్చిన సంస్థలో చేరే అవకాశం లభిస్తుందని పార్లమెంటరీ కమిటీ తెలిపింది. అయితే దీనిపై సమగ్ర మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వానికి సూచించింది. జాతీయ విద్యా విధానం అమలులో ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకొని, ఆ సవాళ్లను అధిగమించేందుకు ఏం చేయాలో తెలుసుకోవడానికి విద్యా సంస్థలు, వాటి యాజమాన్యాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర విద్యా శాఖను కోరింది. కాగా ఎంఈఎంఈ విధానం విద్యార్థి డిగ్రీ విలువను తగ్గిస్తుందని, ఉద్యోగ మార్కెట్‌కు చౌకగా సిబ్బందిని అందించేందుకు ఇది ఓ మార్గమని విద్యార్థులు, అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పద్ధతి కంటితుడుపు చర్య అని, పాత పద్ధతినే తామంతా కోరుకుంటున్నామని ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్ చెప్పారు.

సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్

- మెన్షన్ చేసిన సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి ఎన్. చంద్రబాబునాయుడు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ ను దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్ ను చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా... సీజేఐ జస్టిస్ డీవై చంద్ర చూడ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంలోని పలు అంశాలను లూథ్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసు ఏపీకి చెందినదని, అధికార పార్టీ పూర్తిగా ప్రతిపక్షాలను అణచివేస్తోందని వివరించారు. చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని లూథ్రా కోరారు. దీనిపై స్పందించిన సీజేఐ... ఎన్ని రోజుల నుంచి చంద్రబాబు కస్టడీలో ఉన్నారని ప్రశ్నించగా.. ఈనెల 8 నుంచి ఏపీ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్టు లూథ్రా తెలిపారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న సీజేఐ... నేడు(మంగళవారం) మెన్షన్ లిస్ట్ ద్వారా రావాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదించిన ముకుల్ రోహత్గీ, సీఐడీ తరపున వాదించిన రంజిత్ కుమార్‌లు కూడా సుప్రీంకోర్టుకు హాజరయ్యారు.

కరీంనగర్ కాంగ్రెస్ 'ఫైటర్' ఎవరో..?

ఏఐసీసీ లెవల్లో

బొమ్మకల్ సర్పంచ్ ప్రయత్నాలు

- టికెట్ ధీమాతోనే హస్తం గూటికి జయపాల్‌రెడ్డి
- సైలెంట్ మోడ్‌లో ఎమ్మెల్యే మనువడు రోహిత్‌రావు
- కాంగ్రెస్ గ్యారంటీకార్డు ప్రచారంలో నరేందర్‌రెడ్డి
- రహస్య సర్వే.. కేడర్‌పై అధిష్టానం నజర్
- టీపీసీసీ ఫస్ట్ లిస్టులో 'గంగుల'ను ఢీకొట్టే నాయకుడు తేలేనా?





నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ కాంగ్రెస్‌లో టికెట్లపై ఎవరికి వారే ధీమాగా ఉన్నారు. కొందరు ప్రచారంలోకి దిగేశారు. అధికార పార్టీ నేత మంత్రి గంగుల కమలాకర్‌ను ఢీకొట్టే ఫైటర్ ఎవరా? అన్న చర్చ సాగుతున్న క్రమంలో హస్తం టికెట్ కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు పడ్డారు. అందులోనూ ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన బొమ్మకల్ సర్పంచ్ పురుమళ్ల శ్రీనివాస్ ఢిల్లీలో మకాంవేసి ఏఐసీసీ లెవల్లో ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరోవైపు ఆర్థికంగా బలంగా ఉన్న మైత్రిసంస్థల చైర్మెన్ జయపాల్‌రెడ్డి టిక్కెట్ ధీమాతోనే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇంకోవైపు మొదట్నుంచీ కాంగ్రెస్ వాయిస్ వినిపిస్తున్న పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రచారంలో దిగారు. మరోవైపు సీఎం అన్న కూతురు రమ్యారావు సైతం కాంగ్రెస్ గ్యారంటీ కార్డుతో జనంలో తిరుగుతున్నారు.

2004 నుంచి 2009 వరకు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ప్రాబల్యాన్ని బలంగా చాటుకుంది. తెలంగాణ ఆవిర్భావం తరువాత కీలకమైన నాయకులు టీఆర్ఎస్, ఇతర పార్టీల్లోకి వెళ్లిపోవడంతో క్షేత్రస్థాయిలో బాగా బలహీనపడింది. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన తరువాతి పరిణామాలు, ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోవడం.. కర్నాటక గెలుపు, ఇటీవల పార్టీ అధినేత్రి సోనియా రాకతో పుంజుకుంది. ప్రస్తుతం ఆ పార్టీలో నియోజకవర్గాల వారీగా టిక్కెట్ ఆశించే వారు పదుల సంఖ్యలో ఉన్నారు. అందులో కరీంనగర్ సెగ్మెంట్‌లో 15 అప్లికేషన్లు రావడం గమనార్హం. కానీ టిక్కెట్ తమకే వస్తుని ఐదారుగురు మాత్రమే తమ వాణి వినిపిస్తున్నారు. అయితే ఇక్కడ మొదట్నుంచీ అధికార పార్టీపై ఫైట్ చేస్తున్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పిలుపునందుకుని కార్యక్రమాలు చేయడం, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి పనులపై ప్రశ్నిస్తూ యాక్టీవ్‌రోల్‌లో కనిపించేవారు. పార్టీ విధేయుడిగా పని చేసిన తనకే టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల సమయంలోనే కనిపించే సీఎం అన్న కూతురు రమ్యారావు కూడా పార్టీ గ్యారంటీ స్కీం పత్రాలను పట్టుకుని రెండ్రోజులుగా ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు మొన్నటివరకూ యాక్టీవ్‌గా కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత, దివంగత ఎమ్మెల్యే మనువడు రోహిత్‌రావు పక్షం రోజులుగా సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయినట్టు కనిపిస్తోంది. దీంతో ప్రధానంగా మైత్రీచానెల్ చైర్మెన్ జయపాల్‌రెడ్డి, బొమ్మకల్ సర్పంచ్ శ్రీనివాస్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయినప్పటికీ పార్టీ హైకమాండ్ రహస్య సర్వే చేయిస్తోంది. పార్టీ కేడర్ అడుగులపైనా నజర్ పెట్టింది.

మూడ్రోజులుగా ఢిల్లీలోనే 'పురుమళ్ల'

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఈనెల 23న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పురుమళ్ల శ్రీనివాస్ మూడ్రోజులుగా ఢిల్లీలోనే ఉండి ఏఐసీసీ లెవల్లో టిక్కెట్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకరిద్దరు ఆశావహులు తమ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ గురించి వివరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మిగతా నాయకులు టీపీసీసీ పెద్దల ఆశీర్వాదాన్నే నమ్ముకున్నారు. కానీ పురుమళ్ల మాత్రం ఏకంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. మిగతా ఢిల్లీ స్థాయి నేతల అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తూ కలుస్తుండటం ఇప్పుడు కరీంనగర్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి పార్టీ కేడర్‌ను, టీపీసీసీని కాదని ఏఐసీసీ లెవల్లో నెరుపుతున్న ప్రయత్నం హాట్‌టాపిక్‌గా మారింది.

టికెట్ ధీమాతోనే జైపాల్‌రెడ్డి చేరిక..

మైత్రి గ్రూప్స్ చైర్మెన్ కొత్త జైపాల్ రెడ్డి తొలుత బీజేపీ నుంచి పోటీ చేస్తారని భావించారు. కానీ తన అనుచరగణంతో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. టిక్కెట్ ధీమాతోనే హస్తం గూటికి చేరిన ఆయన అదే రోజు భారీ కాన్వాయ్‌తో కరీంనగర్‌కు వచ్చారు. అయితే ఆయన మొదట్నుంచీ అధికారపార్టీపై ఆందోళనలుగానీ, ధర్నాలుగానీ చేసింది లేదు.

ఏనాడూ ప్రజాక్షేత్రంలో తిరిగింది లేదు. కేవలం పలు సేవాకార్యక్రమాలతో దర్శనమిచ్చే ఆయన టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజు నుంచీ పెద్దగా జనంలోకి వచ్చింది లేదు. ఆర్థిక బలమున్న నేతగా పేరుండటంతో 'గంగుల'పై పోటీ చేసేందుకు తనకే అవకాశం ఇస్తారన్న ధీమాతో ఉన్నారు.



రాజ్యాంగానికి విరుద్ధంగా గవర్నర్ వ్యవహారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్ తమిళి సై చట్టాన్ని చేతిలోకి తీసుకుని రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ విమర్శించారు. గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలపై మంత్రివర్గం చేసిన సిఫారసులను ఆమె తిరస్కరించటం సరికాదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే గవర్నర్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని గవర్నర్లు ఇలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారా..? అని రాజీవ్‌సాగర్ ప్రశ్నించారు.

బీజేపీ డైరెక్షన్‌లో గవర్నర్ : గెల్లు

గవర్నర్ తమిళి సై బీజేపీ డైరెక్షన్‌లో పని చేస్తున్నారని టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాసయాదవ్ విమర్శించారు. దేశంలో ఏ గవర్నర్ ఇలా వ్యవహరించలేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మాదిగల విశ్వరూపం' పేరుతో పాదయాత్ర

- అక్టోబర్ 4 నుంచి ప్రారంభం.ఎంఆర్‌పీఎస్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎస్సీ వర్గీకరణ కోసం 'మాదిగల విశ్వరూప పాదయాత్ర' పేరుతో పాదయాత్ర చేయనున్నట్టు ఎంఆర్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. అక్టోబర్ 4న అలంపూర్ నుంచి ఈ యాత్ర ప్రారంభమై...హైదరాబాద్ శివారులో ముగుస్తుందని వివరించారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. సోమవారం నాడిక్కడ తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసమే తాను పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చారన్నారు. ప్రధాని హామీ ఇచ్చినపుడు కిషన్ రెడ్డి సాక్ష్యంగా ఉన్నారని చెప్పారు. అయితే వర్గీకరణ కోసం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టడం లేదని విమర్శించారు. రాజకీయ పార్టీలు తీర్మానాలు చేస్తాయని, కానీ అమలు చెయ్యడం లేదని విమర్శించారు. ఈ అంశంలో డిక్లరేషన్ చేసినట్టు చెబుతోన్న కాంగ్రెస్... ప్రధానికి ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు.